09-05Pg1exHMNWJQE.qxd:09-05Pg1exHMNWJQE.qxd 09/05/25 1:54 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 97 పేజీలు: 12 వెల: 6.50


ఆపరేషన్ 'సిందూర్'కు గంగాహారతి

ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాం: రాజ్‌నాథ్ 9లో

# పాక్‌కు చావుదెబ్బ

## సమర 'సిందూర'ం





బిఎస్‌ఎఫ్ అదుపులో పాక్ పైలట్ 2లో

- దాడులు, ప్రతిదాడులతో దద్దరిల్లిన సరిహద్దులు
- దాయాది కుట్రలను సమర్థంగా తిప్పికొట్టిన భారత్
- 5 పాక్ యుద్ధ విమానాలు, 8 మిస్సైళ్ల కూల్చివేత
- సూసైడ్ డ్రోన్లను విఫలం చేసిన ఎస్- 400
- లాహోర్, సియాల్‌కోట్ ముష్కర స్థావరాలపైనా దాడులు
- ధర్మశాల ఐపిఎల్ మ్యాచ్‌ల నిలిపివేత
- జమ్ముపైకి పాక్ ప్రయోగించిన రాకెట్లు ధ్వంసం

**న్యూఢిల్లీ, మే 8:** కయ్యానికి కాలు దువ్వుతున్న పాకిస్తాన్‌కు భారత్ గట్టిగా బుద్ధిచెపుతోంది. దాయాదిరాజధాని ఇస్లామాబాద్, పంజాబ్‌ప్రావిన్స్‌లోని సియాల్‌కోట్, రావల్పిండి, లాహోర్ నగరాలపై డ్రోన్లు, క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. పాక్‌కు ఊపిరాడని విధంగా భారత్ దాడులు నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మరింతగా పాకిస్తాన్ భారత్‌పై దాడులకు ఉపక్రమించడంతో మన రక్షణరంగం కదనరంలోకి దిగింది. తాజాగా జమ్ము ఎయిర్‌పోర్టుపై రాకెట్ దాడికి దిగడంతో రష్యా తయారీ ఎస్ 400 సుదర్శనతో నిర్వీర్యంచేసింది. సరిహద్దురాష్ట్రాలను లక్ష్యంగాచేసుకుని పాకిస్థాన్ దాడులకు దిగుతోంది. దీనితో భారత్ మొత్తం సరిహద్దు రాష్ట్రాలయిన జమ్ముకాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్‌ల్లోని తీరప్రాంతాలు, సరిహద్దుల్లో విద్యుత్‌సరఫరాను పూర్తిగా నిలిపివేసింది. జమ్ముయూనివర్సిటీ, జమ్ము ఎయిర్‌పోర్టుపై జరిపిన పాక్ రాకెట్‌దాడులను ఎస్ 400 క్షిపణులతోనే తిప్పికొట్టింది. >>2



ఐసి-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి 2లో

పాక్ ఒటిటిలు, సినిమాలు, వెబ్‌సిరీస్‌లపై నిషేధం





గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# అమరావతే రాజధాని

## ఎపి పునర్విభజన చట్టంలో సవరణకు కేంద్రాన్ని కోరిన కేబినెట్

### 'ఆపరేషన్ సిందూర్'ను సక్సెస్ చేసిన ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీకి అభినందనలు తెలిపిన మంత్రిమండలి

### కేబినెట్ భేటీలో పలు తీర్మానాలకు ఆమోదం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజిత రాష్ట్ర రాజధాని పేరును 'అమరావతి'గా నిర్ణయిస్తూ గతంలోని ఎపి పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 యొక్క సెక్షన్ 5 అనుబంధ సబ్ సెక్షన్ (2) మరియు సెక్షన్ 5కు వివరణలో చట్ట సవరణ కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేరుస్తూ చట్ట సవరణ చేసేందుకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు.2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని.. ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు ఇటీవల సిఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయ సభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్ట సవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోక్‌సభ చేయాల్సి ఉండటంతో ఎపి రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు.ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌కు ఎపి కేబినెట్ అభినందలు తెలియజేసింది. ప్రధాని, భారత >>2

# ఇద్దరు మావోయిస్టుల మృతి



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆయుధాలు

## దూమకొండ అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్

### భారీగా ఆయుధాలు స్వాధీనం

**పాడేరు, మే 8, ప్రభాతవార్త:** విశ్వసనీయమైన సమాచారం మేరకు అల్లూరిసీతారా మరాజు జిల్లా ఎస్పీ సూచనలతో అడిషినల్ ఎస్పి (అడ్మిన్) పర్యవేక్షణనలో, వై. రామవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న యార్లగడ్డ పంచాయతీ శేషరాయి గ్రామానికి ఉత్తర దిక్కుగా 2 కిలో మీటర్లు లో గల దూమకొండ మరియు గంగకొండ మద్య అటవీ ప్రాంతంలో పోలీసు పార్టీలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ నెల 7 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం సుమారు 02.30 గంటల సమయంలో అకస్మాత్తుగా మావోయిస్టులు, పోలీసు పార్టీల మీదకి కాల్పులు జరిపగా వెంటనే పోలీసు బలగాలు తమ ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరిపగా ఈ ఘటనలో సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు పురుషులు మృతి చెందారు. ఈ కాల్పుల్లో చనిపోయిన కాకూరి పండన్న అలియాస్ జగన్,ఆంద్రూ,పొసన్న, బిరుసు, భీమన్న, మటియ (ఎస్‌జెడ్‌సిఎం) వాగపొడియామి అలియాస్ రమేష్ నాగన్న (డిసిఎం) గా గుర్తించడం జరిగిందనీ ఎస్పీ అమిత్ బార్డర్ తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా లో ఇప్పటి వరకు మావోయిస్ట్ >>2

# ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ ఎపి

## పెట్టుబడుల గమ్యస్థానంగా రాష్ట్రాన్ని మార్చుతున్నాం

### ఎల్జీ యూనిట్ భూమి పూజలో మంత్రి లోకేష్



గురువారం శ్రీసిటిలో ఎల్‌జి ఎలక్రానిక్స్ యూనిట్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

**శ్రీసిటీ(తిరుపతి),మే 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ఐదువేల కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులతో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ప్రపంచస్థాయి తీసుకు రావడమేగాక ఏపిని పెట్టుబడులకు గమ్యస్థానంగా తయారుచేస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్‌గా మార్చేందుకు బాటలువేస్తున్నామని స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కొత్తపునాదులు వేస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీలో అంతర్జాతీయ స్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శ్రీసిటీలో గురువారం ఉదయం మంత్రి నారాలోకేశ్ భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ యూనిట్ ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దదన్నారు. ఇది మన రాష్ట్రంతోడాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒకమైలురాయిగా అభివర్ణించారు. మేడ్‌ఇన్ ఆంధ్రనుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు కూటమి ప్రభుత్వం జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. పారిశ్రామిక రంగంలో వేగం,బలమైన మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడతుందన్నారు. శ్రీసిటీలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ఇక్కడకు రావడం గౌరవంగా భావిస్తున్నాన్నారు. ఎల్‌జిసంస్థ దాని భాగస్వాములు కలసి భారత దేశంలో ఎఐ ఆధారిత తయారీ, స్మార్ట్ ఉత్పత్తి ప్రక్రియలు, ఎనర్జీ ఎఫిషియంట్ విధానాలు, అత్యాధునిక సాంకేతికతలను తీసుకువస్తున్నాయన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలనే ఆశయాన్ని ఎల్‌జి సంస్థ ముందుకు తీసుకెళుతోందని మంత్రి లోకేష్ >>2

# నేడు ఉరవకొండకు సిఎం చంద్రబాబు

## హంద్రీనీవా విస్తరణ పనుల పరిశీలన

**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం, వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ విస్తరణపనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిశీలించేందుకు శుక్రవారం వస్తున్నారు. కాలువ పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో పనులను సమీక్షించి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఛాయాపురం గ్రామం వద్ద నిర్వహించనున్నారు. సాయంత్రం బెంగుళూరులో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం కానున్నారు.

సిఎం చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు హంద్రీనీవా ఆయకట్టు రైతుల్లో గంపెడుఆశలు నెలకొన్నాయి. హంద్రీనీవా ప్రధాన కాలువను మాల్యాల వద్ద నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరణ పనులు కాలువ కింది భాగంలో లైనింగ్ పనులను చేపడుతున్నారు. 3850 క్యూసెక్కులకు బదులు 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులను చేపట్టాలని, ఆ దిశలో రాష్ట్ర >>2

# ముగ్గురు లిక్కర్ కేసు నిందితులకు ఎదురు దెబ్బ

## బెయిలుకు సుప్రీం నిరాకరణ

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కృష్ణ మోహనరెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవింద ప్పకు ముందస్తు బెయిలు ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వాదనల సందర్భంగా, హైకోర్టులో విచారణ జరుగుతున్నప్పుడే నిందితులు సుప్రీం కోర్టులో మధ్యంతర బెయిలు పిటీషన్ దాఖలు చేశారని ఎపి ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఆ పిటీషన్ ఇప్పుడు విచారణార్హం కాదని పేర్కొన్నారు. హైకోర్టు తాజాగా ముందస్థు బెయిలు నిరాకరించినందున నిందితులు గతంలో దాఖలు చేసిన పిటీషన్‌ను సవరించాలని,లేదా కొత్త పిటీషన్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను ధర్మాసనం పనిగణనలోకి తీసుకుంది.

ఈ క్రమంలో కొత్తగా మరోసారి పిటీషన్ దాఖలు చేయడానికి అనుమతివ్వాలని ధర్మాసనాన్ని నిందితులు కోరగా,జస్టిస్ పార్దీవాలా ధర్మాసనం అనుమతించింది. మరోవైపు ఈ నెల 13వ తేదీ వరకైనా మధ్యంతర రక్షణ కల్పించాలని నిందితుల తరపు న్యాయవాదులు అభ్యర్థించారు. మధ్యంతర రక్షణ ఇవ్వడం కుదరదని ధర్మాసనం తేల్చి చెప్పింది. మిమ్మల్ని మీరే రక్షించుకోవాలని వ్యాఖ్యానించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. >>2

# 'నకిలీ' మందులపై గట్టి నిఘా



## ఆయుర్వేదంపై అసత్య ప్రచారం చేసే వారిపై చర్యలకు 13 మంది ఆయుష్ వైద్యులకు అధికారం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయుర్వేద వంటి భారతీయ సంప్రదాయ మందుల వినియోగానికి సంబంధించి తప్పుడు ప్రకటనలపై చట్ట ప్రకారం తగు చర్యల్ని తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 13 మంది ప్రభుత్వ ఆయుష్ వైద్యులకు అధికారాల్ని కట్టబెట్టింది. డ్రగ్స్ అండ్ మేజికల్ రెమెడీస్ (అబ్జెక్షనబుల్ అడ్వర్టయిజ్‌మెంట్స్) చట్టం, 1954 కింద ఉమ్మడి 13 జిల్లాల్లో తగు చర్యలు తీసుకునేందుకు వీరికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తగు అధికారాల్ని కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసారు.

ఎపి రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ ఈ అంశంపై ఒక ప్రకటన విడుదల చేసింది.అల్లోపతిక్ మందులతో పాటు భారతీయ సంప్రదాయ మందుల ప్రయోజనాలపై అసత్యపు ప్రచారంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయుష్‌కు సంబంధించి నిఘా విభాగాన్ని పటిష్టం చేయడానికి మంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఆయుష్ మందులకు సంబంధించిన అసత్యపు ప్రచారంపై చర్యలు తీసుకునేందుకు కేవలం ఒక్క అధికారి మాత్రమే విధులు నిర్వహించేవారు.

ఈ యంత్రాంగాన్ని అవసరాల మేరకు మరింత విస్తృతం చేయాలని సుప్రీం కోర్టు ఇటీవల అన్ని రాష్ట్రాలకు సూచించింది. అల్లోపతిక్ మందులకు సంబంధించి అటువంటి ప్రకటనలపై చర్యలు తీసుకునేందుకు గతంలోనే డ్రగ్ ఇన్స్‌పెక్టర్లందరికీ అధికారాలు సంక్రమించబడ్డాయి. ఆయా మందులకు సంబంధించి తప్పుడు ప్రకటనలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశమున్నందున వాటిని నిషేధించాలని 1954నాటి చట్టం స్పష్టం చేసింది. అయినా...అప్పట్నించీ భారతీయ సంప్రదాయ మందులపై అసత్యపు ప్రకటనల పట్ల తగు స్థాయిలో చర్యలు తీసుకోబడలేదని సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. 1954 చట్టం ప్రకారం.. మందుల వాస్తవ గుణాలకు విరుద్ధంగా తప్పుడు సమాచారం చేసి, వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం, కొన్ని వ్యాధులకు అద్భుత పరిష్కారాలు( మేజికల్ రెమెడీస్) లభిస్తాయని ప్రచారం చేయడం నేరంగా పరిగణించబడుతుంది. అటువంటి ప్రచారాన్ని ఏ రీతిలోనైనా చేయడాన్ని చట్టం నిషేధించింది.

గర్భధారణ, గర్భస్రావ నివారణ, రుతు చక్ర లోపాల నివారణ, లైంగిక శక్తి ఇనుమడింపు వంటి వాటికి కొన్ని మందులు పనిచేస్తాయంటూ చేసే ప్రచారాన్ని చట్టం నిషేధించింది. మరికొన్ని ఇతర వ్యాధులకు ఇతర వైద్య విధానాల ద్వారా వీలు కాని అద్భుత పరిష్కారాలు (మేజికల్ రెమెడీస్) దొరుకుతాయంటూ చేసే ప్రకటనలపై కూడా చర్యలు చేపట్టేందుకు చట్టం వీలు కల్పించింది. 1954చట్టం కింద శిక్ష.. 1954 చట్టం ప్రకారం అసత్యపు ప్రకటనలతో నేరం చేసిన వారికి 6 నెలల >>2

## దేశవ్యాప్తంగా పెండింగ్‌లో 7 లక్షల క్రిమినల్ ఫైళ్లు 5లో

# జంట హత్యల కేసు 11 మందికి యావజ్జీవం

## ఐదుగురు నిర్దోషులుగా తీర్పు

### వైఎస్సార్సీ నేత నారాయణ రెడ్డి హత్యకేసు

### తీర్పు నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత



హత్యకు గురైన నారాయణ రెడ్డి (ఫైల్)

**కర్నూలు, మే 8, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో జరిగిన జంట హత్యల కేసులో11 మందికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా న్యాయస్థానం గురువారం తీర్పునిచ్చింది. ఫ్యాక్షన్ నేపథ్యంలో జరిగిన ఈ జంట హత్యల కేసులో మొత్తం 19 మంది నిధులు కాగా.. 11 మందికి జీవిత ఖైదు విదిస్తూ... ఐదు మందిని నిర్దోషులుగా ప్రకటించింది. ముగ్గురు ఇప్పటికే మరణిం చారు. 2017 జరిగిన ఈ ఫ్యాక్షన్‌లో రెండు రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉండడం గమనార్హం. కాగా సదరు హత్య కేసులో నిందితులుగా ఉన్న ప్రముఖులను అప్పుడే తప్పించారని ప్రత్యర్థులు ఆరోపణలు చేస్తున్నారు. అదే క్రమంలో హత్య చేసిన వర్గానికి చెందినవారు అప్పుడే గ్రామం వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. వారి ఆస్తులను ప్రత్య ర్థులు అనుభవిస్తున్నారు. వారిని తిరిగి గ్రామంలోచేర్చాలని ప్రభుత్వాలు, పోలీసులు ఎంతగా ప్రయత్నిం చినా సత్ఫలితాలు రాలేదు. జంట హత్యలలో ఒకరు పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి మరొకరు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు. 2017 మే 21న రామకృష్ణాపురంలో వివాహానికి హాజరై వస్తుండగా కృష్ణగిరి సబ్ స్టేషన్ దగ్గర.. నారాయణరెడ్డి దారుణ >>2

09-05pg2exHMNWJQE.qxd:09-05pg2exHMNWJQE.qxd 09/05/25 1:52 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఆల్‌పార్టీ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ తదితరులు

# పాక్‌కు చావుదెబ్బ

>> పాక్ డ్రోన్లు, క్షిపణులను ఎక్కడికక్కడ కూల్చివేసింది. దాయాది మొత్తం 15 నగరాలపై ఫోకస్ పెట్టిందన్న సమాచారం రావడంతో ముందు పాక్‌వైపు ఉన్న రాడార్ వ్యవస్థలను నిర్వీర్యంచేసిన భారత్ వెనువెంటనే దాడులకు ఉపక్రమించింది. ఇజ్రాయిల్ టెక్నాలజీతో తయారుచేసిన హారోప్ డ్రోన్లను దాడులకు ఉపయోగించింది. యుద్ధం అన్న పదం మాత్రమే వినపడటంలేదుకాని దాదాపు యుద్ధం మాదిరిగానే జరుగుతుండటంతో ఇరుదేశాల్లోని సరిహద్దుగ్రామాలప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకారంగా భారత్‌లోని 15 నగరాలను టార్గెట్‌చేసినా పాక్ ఆటలను ఎక్కడా సాగనీయలేదు. రష్యా తయారీ సుదర్శన్ చక్రతో మొత్తం అన్నింటిని భారత్ నేలకూలుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన దీర్ఘశ్రేణి వాయురక్షణ వ్యవస్థల్లో సుదర్శన్‌చక్రొకటి. రాత్రి ఎనిమిది గంటలు దాటినతర్వాత దాడులు ముమ్మరం అయ్యాయి. పాక్ క్షిపణులను ఎక్కడికక్కడ కూల్చివేసింది. భారత గగనతలంలోకి ప్రవేశించిన నాలుగు పాక్ ఎఫ్ 16 యుద్ధవిమానాలనుభారత్ ఈ సుదర్శన చక్రతోనే కూల్చివేసింది. దీనితో ఇక భారత్‌కూడా పాక్ నగరాలపై దాడులకు ఉపక్రమించింది. పాక్‌లోని తొమ్మిది నగరాల్లో సైనికస్థావరాలపై డ్రోన్ దాడులతో భారత్ ఉగ్రరూపం చూపించింది. మన రక్షణ వ్యవస్థ దెబ్బకు పాక్ బెంబేలెత్తిపోతోంది. లాహోర్ ఎయిర్‌పోర్టు, లాహోర్ సైనిక కేంద్రం, రావల్పిండి, సియాల్‌కోట్‌ప్రాంతాల్లోని సైనిక, ఆయుధ, వైమానిక స్థావరాలే టార్గెట్‌గా భారత్ దాడులుచేస్తోంది. 400 కిలోమీటర్ల దూరంవరకూ శత్రువులు ప్రయోగించే వైమానిక దాడులనుసమర్థవంతంగా తిప్పికొడుతోంది. స్టీల్త్ ఎయిర్‌క్రాఫ్ట్, ఫైటర్ జెట్స్, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల్ని ట్రాక్‌చేసి మార్గమధ్యలోనే కూల్చివేస్తున్నాయి. పంజాబ్‌లోని సరిహద్దుజిల్లాల్లో పాక్ దాడులకు ఉపక్రమించడంతో పఠాన్‌కోట్‌వైపు రాకుండా భారత్ అడ్డుకోగలిగింది. అక్కడితో ఆగకుండా పాక్ భూభాగంలోనే ఏడు డ్రోన్లు, యుద్ధవిమానాలను విజయవంతంగా కూల్చివేసింది. భారత్ రక్షణరంగం సత్తా ఏమిటో ఈ దాడులతో ప్రపంచానికి తెలిసిపోయింది. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోబాల్ ప్రధాని నరేంద్రమోడీతో అత్యవసర భేటీ అయ్యారు. మరోపక్క త్రివిధ దళాలఅధిపతులు, సిడిఎస్‌లతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సమావేశం అయ్యారు. ఇదిలా ఉండగా హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగే ఐపిఎల్ మ్యాచ్‌ను నిలిపివేసారు. పాకిస్తాన్ టార్గెట్‌లో ఉండొచ్చన్న సమాచారంతో మ్యాచ్‌ను నిలిపివేస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. పాకిస్తాన్‌పై దాడులకు ఎస్400 సుదర్శన చక్రతోపాటు ఎల్70 డిఫెన్స్ సిస్టమ్‌లను కూడా సిద్ధంచేసింది. జమ్ములో రాకెట్‌దాడులు చేయడం, భారత్ వాటిని విజయవంతంగా కూల్చివేసిన తర్వాత జమ్ముల్లో బ్లాకౌట్‌ను ఎత్తివేస్తున్నట్లు ఆర్మీ ప్రకటించింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఎయిర్‌వార్నింగ్ వ్యవస్థలనుకూడా భారత్ ధ్వంసంచేసింది. ఉదయమే లాహోర్ రక్షణ వ్యవస్థలను ధ్వంసంచేసిన భారత్ తాజాగా సియాల్‌కోట్‌పైనా దాడులుచేసి సైనిక,వైమానిక రక్షణరంగ వ్యవస్థలపై డ్రోన్‌దాడులు కురిపించింది.

## బిఎస్‌ఎఫ్ అదుపులో పాక్ పైలట్

**న్యూఢిల్లీ, మే 8:** భారత్‌లోని నగరాలను టార్గెట్‌చేస్తున్న పాకిస్తాన్ డ్రోన్లను ఎక్కడికక్కడ కూల్చివేయడంతోపాటు పాక్‌కు చెందిన జెఎఫ్17 విమానాన్ని భారత్ సుదర్శన చక్ర కూల్చివేసింది. రష్యా తయారీ శక్తివంతమైన ఎస్ 400ను సుదర్శన చక్ర అని పేరుపెట్టింది. ఇదిలా ఉంటే రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో దాడికి ప్రయత్నించిన పాక్ యుద్ధవిమానం పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. సరిహద్దుభద్రతా దళం క్విక్ రెస్పాన్స్ టీమ్ పాక్ పైలట్‌ను అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించినట్లు తెలుస్తోంది. పాక్‌క్షిపణులను కూల్చివేయడంలో ఎస్ 400 కీలకభూమిక పోషిస్తోంది. ఉదయం లాహోర్ డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసంచేసిన భారత్ ఇపుడు ఇస్లామాబాద్, సియాల్‌కోట్, పివోకే, లాహోర్; రావల్పిండి, కరాచి వంటి నగరాలపై డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపిస్తోంది. అయితే పట్టుబడిన పైలట్‌నుంచి పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## ఐసి-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి

**ఇస్లామాబాద్, మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది దేశం పాక్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన ఈ దాడులతో జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్‌కు కోలుకోలేని దెబ్బతగిలింది. ఇప్పటికే అజార్‌కుటుంబం మొత్తం హతమైన విషయం తెలిసిందే. తాజాగా ఆయన సోదరుడు, ప్రస్తుతం జైషే నంబరు-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సైతం ప్రాణాలు కోల్పోయారు. భారత్ దాడుల్లో బహవల్‌పూర్‌లోని జైష్ మహ్మద్ ప్రధాన కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబసభ్యులు, నలుగురు సహాయకులు ప్రాణాలు కోల్పోయారు. జైషే చీఫ్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిసింది. భారత్ జరిపిన దాడిలో తన కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయినట్లు మసూదే స్వయంగా వెల్లడించారు. తాజాగా అతడి సోదరుడు రవూఫ్ అస్గర్ కూడా మరణించారు.
రవూఫ్ అస్గర్ పలు ఉగ్రదాడుల్లో కీలక నిందితుడు. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసి-814 హైజాక్ సూత్రధారి. అతడి మాస్టర్‌మైండ్స్‌తో ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్‌చేసి కాందహార్‌కు తరలించారు. అనంతరం భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. ఇక్కడి జైళ్లలో ఉన్న ఉగ్రనాయకులు మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్‌ను విడిపించుకొని తీసుకెళ్లారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్ట్ డేనియల్ పెర్ల్ హత్యలో కూడా ఇతడి పాత్ర ఉంది.

## పాక్ ఒటిటిలు, సినిమాలు, వెబ్‌సిరీస్‌లపై నిషేధం

### కేంద్రసమాచారశాఖ ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ మే 8:** పాకిస్థాన్‌లో రూపొందిన మీడియా కంటెంట్ ప్రసారంపై భారత ప్రభుత్వం నిషేధం విధించింది. ఒటీటీ, ఇతర మీడియా ప్లాట్‌ఫామ్స్ కోసం తయారైన వెబ్‌సిరీస్‌లు, సినిమా పాటలు, పాడ్‌కాస్ట్‌లను నిషేధించింది. జాతీయ భద్రత దృష్ట్యా నిషేధం తక్షణం అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు దాడులు చేశాయి. దీనితో ఇరుదేశాల మధ్య మరింతగా ఉద్రిక్తతలు . ఈ నేపథ్యంలో సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. "జాతీయ భద్రత దృష్ట్యా, భారతదేశంలో పనిచేస్తున్న అన్ని ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్మీడియరీస్ పాకిస్థాన్‌కు చెందిన వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు సహా ఇతర మీడియా కంటెంట్‌ను నిలిపివేయాలి. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేంద్రసమాచార శాఖ ఆదేశాలు జారీచేసింది.

## నేడు ఉరవకొండకు సిఎం చంద్రబాబు

>> ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు, మేధావులు, రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. అదే విధంగా హంద్రీనీవా కాలువ విస్తరణపనులు లైనింగ్ పనులకు మాత్రమే టెండర్లు పిలిచారు, పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా హంద్రీనీవా కాలువ వెంట డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి పంట పొలాలకు నీళ్ల ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశలో జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబునాయుడు తగిన ఆదేశాలు ఇస్తారని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతమైన మాల్యాల వద్ద నుంచి జీడిపల్లి జలాశయం వరకు 800 కోట్లతో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో గుత్తేదారులు ప్రస్తుతం చేపడుతున్నారు. పనులు వేగంగా జరుగుతున్నాయి. మెగా ఇంజినీరింగ్ సంస్థ, విపిఆర్ ఇన్‌ఫ్రా కంపెనీలకు పనులను అప్పగించారు. ఆ సంస్థలు కాలువ విస్తరణ పనులను చురుగ్గా చేపడుతున్నాయి. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ప్రధాన కాలువ వెడల్పు పనులు పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశించడంతో పనులను గుత్తేదారులు చురుగ్గా చేపడుతున్నారు. ఇదే విధంగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకు 216.3 కిలోమీటర్ల నుంచి 400 కిలోమీటర్ల వరకు హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు 936 కోట్లతో పనులు చేపడుతున్నారు. ఈ పనులను ఐదు రీచ్‌లుగా విభజించి లైనింగ్ పనులకు టెండర్లు పిలవడంతో మూడు రీచ్‌లను ఆర్‌వీఆర్ విశాఖపట్నం సంస్థ, రెండు రీచ్‌లను బిఎస్‌ఆర్, బెంగుళూరు సంస్థ కాంట్రాక్టు పనులను చేజిక్కించుకున్నాయి. అదే విధంగా పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కింద 0 నుంచి 75 కిలోమీటర్ల వరకు రూ.266 కోట్లతో ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ సంస్థ పనులు చేజిక్కించుకుంది. పుంగనూరు బ్రాంచ్‌కెనాల్ కింద రెండు రీచ్‌లకు టెండర్లు పిలువగా రెండు రీచ్‌లను ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ చేజిక్కించుకుని కాలువ లైనింగ్ పనులను వేగంగా నిర్వహిస్తోంది.

## నయనానంద భరితం.. సత్యదేవుని దివ్య కళ్యాణం..

**అన్నవరం, మే 8, (ప్రభాత వార్త ).** రత్నగిరి వాసుడు శ్రీసత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. రత్నగిరిపై రామాలయం ప్రక్కన గల వార్షిక కళ్యాణ వేదికను, కనులు మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో, వివిధరకాల పరిమళ పుష్పజాతులతో రమణీయంగా ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్దారు.



గురువారం సచివాలయంలో జరిగిన ఆర్ అండ్ బి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

# దేశంలోనే నంబర్ వన్‌గా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం

### ప్రతి రహదారి పనులకు డెడ్‌లైన్ తప్పనిసరి: సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రహదారులను అత్యుత్తమ నాణ్యతనిర్వహణ కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని... అలాగే తలపెట్టిన అన్ని రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రతీ రహదారి పనులకు డెడ్‌లైన్ నిర్దేశించి, అనుకున్న సమయానికల్లా కార్యరూపం దాల్చేలా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాల రాకముందే రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. 8,744 కి.మీ వరకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర, జాతీయ రహదారులు జాతీయ స్థాయిలోనే నెంబర్‌వన్‌గా ఉండాలని సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో పూర్తిగా పాడైన 2,683 కి.మీ. రహదారులను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకం చేశారు. ఆర్ అండ్ బీలో ఉన్న 304 ఎఇ పోస్టుల ఖాళీల్లో గ్రామ, వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సివిల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

**రాష్ట్రంలో 97 శాతం మరమ్మతులు పూర్తి**

రాష్ట్రంలో రూ.860 కోట్లతో 20,060 కి.మీ. పొడవునా గుంతలు లేకుండా చేపట్టిన మరమ్మతుల పనులు 97 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.78,295 కోట్లతో 3,510 కి.మీ. పొడవైన.. 146 పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. 2024 25లో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్‌కి సంబంధించి రూ.11,682 కోట్లతో 546 కి.మీ. పొడవైన.. 22 పనులు పూర్తి చేశామని చెప్పారు. 202526లో ఎన్‌హెచ్‌ఏఐ, మార్త్, ఆర్ అండ్ బీకి సంబంధించి రూ.47,788 కోట్లతో 1,186 కి.మీ. పొడవైన... 46 పనులు పూర్తి చేస్తామని అన్నారు.

## ఇద్దరు మావోయిస్టుల మృతి

>> కాకూరి పండన్న అలియాస్ జగన్ పైన సుమారు 100కు పైగా కేసులు ఉన్నాయని, ఇరవై లక్షల రూపాయలు రివార్డులు ఉందన్నారు. అలాగే వాగ పొడియామి అలియాస్ రమేష్ పైన సుమారు 30 కు పైగా కేసులు ఉన్నాయని ఈయనపై ఐదులక్షల రివార్డు ఉందన్నారు. మావోయిస్టులు మృతి చెందిన సదరు సంఘటనా స్థలంలో ఈ క్రింది తెలిపిన వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎ కె 47 02,0.303 01,4 మ్యాగజైన్లు 3,ఎకె ఒక 0.303 మ్యాగజైన్, మ్యాగజైన్ పౌచ్లు, మెడిసిన్, చిన్న కత్తి, 2 లక్షల98 వేలు నగదు, కిట్ బ్యాగులు, కళ్ళ అద్దాలు 03 జతలు, మావోయిస్ట్ సాహిత్యం, పుస్తకాలు, ఆలీవ్ గ్రీన్ యూనీఫారం, ఇతర వస్తువులు పై సంఘటనలో లభ్యం అయ్యాయన్నారు. అడ్డతీగల సర్కిల్ వై రామవరం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసారన్నారు. ఇంకా ఎవరైనా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని అనుకుంటే అల్లూరి జిల్లా పోలీసు వారు అందుకు సిద్ధంగా ఉన్నారన్నారనీ ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.

## లిక్కర్ కేసు నిందితులకు ఎదురు దెబ్బ

>> వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో ...నాటి సిఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి,జగన్ ఓఎస్టీ కృష్ణమోహనరెడ్డి,భారతి సిమెంట్స్ పూర్తి కాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఇప్పటి వరకు 30 మందిని ఈ కేసులో నిందితులుగా చేర్చారు. ముడుపుల వసూళ్ళకు వీలుగా మద్యం విధానాన్ని సిద్ధం చేయాలనే కుట్ర రూపకల్పన,ముడుపుల వసూళ్ళ నెట్‌వర్క్ నిర్వహణలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరపున కీలక పాత్ర పోషించిన ప్రధాన నిందితుడు(ఎ1) రాజ్ కెసిరెడ్డివైకాపా ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి,ఆ పార్టీ మాజీ నేత వి.విజయసాయిరెడ్డి తదితరులతో కలిసి ఈ ముగ్గురు కుంభకోణంలో అన్ని స్థాయిల్లోనూ భాగస్వాములయ్యారని,మద్యం సింటికేట్‌లో వీరిదీ ప్రధాన పాత్రేనని సిట్ ఇప్పటికే గుర్తించింది.
విజయవాడలోని వెటర్నరీ కాలనీలో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. జగన్‌కు అప్పటి కార్యదర్శి ధనుంజయరెడ్డి,ఓఎస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డి,వ్యక్తిగత కార్యదర్శి కెఎన్‌ఆర్ నివాసాల్లో తనిఖీలు చేశారు. ఈ దాడుల్లో పలు డాక్యుమెంట్లును స్వాధీనం చేసుకున్నట్లు కీలక సమాచారం.

## 'నకిలీ' మందులపై గట్టి నిఘా

>> జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చు. తదనంతర నేరాలకు ఏడాది పాటు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చు. ప్రకటనల్ని జారీ చేసే వారే కాక వాటిని రూపొందించడంలో పాల్గొనే వారు కూడా శిక్షార్హులే. అధీకృతులు చేయబడిన 13 మంది ఆయుష్ అధికారులు ఆయా జిల్లా పరిధుల్లో అసత్యపు ప్రకటనల నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు యంత్రాంగం వాటిని నమోదు చేయాలి.
సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు తప్పుడు ప్రకటనల తీవ్ర ప్రభావాల దృష్ట్యా ప్రజల్ని చైతన్యపర్చేందుకు, పోలీస్ యంత్రాంగంలో తగు అవగాహన కల్పించేందుకు వెంటనే చర్యలకు ఉపక్రమించాలని ఉన్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఫిర్యాదుల పరిష్కారానికి అడిషనల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, జాతీయ స్థాయిలో తగు సమన్వయంతో సమర్థవంతమైన చర్యల్ని తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయాలని..ఈ దిశగా తీసుకునే చర్యలపై ఈ ఏడాది జూన్ నెలలోగా తమకు నివేదించాలని రాష్ట్రాలను సుప్రీం కోర్టు ఆదేశించింది.

**అల్లోపతిక్ మందుల ప్రకటనలపై నిఘా..**

అల్లోపతిక్ మందులకు సంబంధించి ప్రకటనలపై నిఘాఉంచి తగు చర్యల్ని తీసుకునేందుకు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లందరికీ అధికారాలిచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 49 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు విధులునిర్వహిస్తున్నారు. గత పదేళ్లలో ఈరంగంలో 118అసత్యపు ప్రకటనలపైచర్యలు తీసుకున్నారు.

## 11 మందికి యావజ్జీవం

>> హత్యకు గురయ్యారు. ప్రత్యర్థులు కాపుగాసి అతి కిరాతకంగా హత్య చేశారు. ఈ సంఘటనలో నారాయణరెడ్డితో పాటు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు కూడా హత్యకు గురయ్యారు. ఆ ఘటనపై కృష్ణగిరి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 46/2017 కేసు నమోదు చేశారు. అందులో ఐపిసి147,148,302,109 సెక్షన్‌లతో ఈ ఎస్ యాక్ట్‌తో పాటు మరికొన్ని సెక్షన్ మేరకు అభియోగాలు నమోదు చేశారు. ఈ జంట హత్యల కేసులో 17 మంది నిందితులు కాగా ఒకరు మృతి చెందారు. ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు కూడా గతంలో నిందితుడిగా ఉండేవారు. అయితే అప్పట్లోనే ఆయన పేరును కోర్టు తొలగించింది. చెరుకులపాడు నారాయణ రెడ్డి, బోయ సాంబ శివుడు డబల్ మర్డర్ కేసులో కర్నూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు గురువారం తుది తీర్పును వెలువరించింది. తుది తీర్పు కావడంతో 16.మంది ముద్దాయిలు కోర్టుకు హాజరు అయినారు. నిందితుల జాబితా ఇలా ఉంది. ఎ వన్ రామాంజనేయులు ఎటు బోయ రామానాయుడు ఏ.1 రామాంజనేయులు, ఏ.2 బోయ రామనాయుడు, ఏ3 కురువ రామకృష్ణ , ఏ5 మబోయ బాలుడు, ఏ6 బోయ చిన్న ఏలప్ప, ఏ7 బోయ పెద్ద ఎల్లప్ప , ఏ8 బోయ వెంకటరాముడు, ఏ9 బోయ గంటల శ్రీను, ఏ10 చాకలి నారాయణ, ఏ11 రామాంజనేయులు, ఏ12 రామాంజనేయులు, ఏ13 పెద్ద బీషన్న , ఏ16 కురువ పెదయ్య , ఏ17 బోయ గిడ్డయ్య, ఏ18 బోయ గోపాల్, ఏ 19 చిన్న వెంకట్. సుదీర్ఘకాలం విచారణ అనంతరం 11 మందికి శిక్ష విధించింది కోర్టు.. సాక్షాధారాలు రుజువు కాకపోవడంతో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. ఇందులో ఏ 1, ఏ 3, ఏ 5, ఏ 9, ఏ 11, ఏ 13 లకు ఐపిసి 302 సెక్షన్ ప్రకారం జీవిత ఖైదు విధించడంతోపాటు.. ఐపీసీ 148 సెక్షన్ మేరకు ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు... రూ.1000 జరిమానా విధించడం జరిగింది. ఏ 10, ఏ 16, ఏ 17, ఏ 18, ఏ 19 లను నిర్దోషులుగా కోర్టు తీర్పునిచ్చింది. కోర్టు తీర్పు నేపథ్యంలో 11 మంది దోషులను జైలుకు తరలిస్తున్నారు. తీర్పు అనంతరం చెరుకులపాడులో తొగట్చేడులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. ఈ నేపథ్యంలో పోలీసులను భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు తీర్పుపై.. కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు.

# ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ ఎపి

>> అన్నారు. ఎల్‌జి యూనిట్ నిర్మాణానికి పూర్తిసహాయ సహకారాలం దిస్తామని, ఇక్కడ అనుబంధ యూనిట్లతోబాటు ఎల్‌జి సిటీ నిర్మించాలని కోరారు. శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ కు మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ఎల్‌జిప్రధాన యూనిట్ ద్వారా దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుందన్నారు. ఎల్‌జిముఖ్యవిక్రేతలు అదనంగా 839కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడం ద్వారా మరో 690కిపైగా ఉపాధి అదకాశాలను కల్పిస్తారని తెలిపారు. ఇది స్థానికఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీప్రభావాన్ని చూపుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ యువతకు కొత్తకలల సాకారంగా మారింద న్నారు. వాణిజ్యానికి ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ గేట్లు తెరిచే ఉంటాయని మంత్రి ఉద్ఘాటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జి జియోన్, ఎల్‌జి విక్రేత సంస్థల నాయకత్వ బృందాలు, భాగస్వాములు ,భారత్‌లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హో, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సిఇఒ జేచియోల్‌లియు, ఎకో సొల్యూషన్స్ సిఇఒ జే సంగ్ లి, సిడాప్ ఛైర్మన్ దీపక్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ జి.శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు పులివర్తినాని, కోనేటి ఆదిమూలం, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఏపి ఐటి ఎలక్ట్రానిక్స్ కార్యదర్శి కాటంనేని భాస్కర్, తిరుపతి జిల్లా కలెక్టర్‌డాక్టర్ వెంకటేశ్వర్, ఎపిఐఐసి ఉపాధ్యక్షుడు అభిషిక్త్‌కిశోర్, ఎపి,తెలంగాణ కాన్సులేట్ జనరల్ చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతే రాజధాని

>> సైన్యానికి అండగా ఉండాలని నిర్ణయించింది. అదే విధంగా ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీలకు కేబినెట్ అభినందనలు తెలిపింది. అలాగే ఎపి రాజధాని అమరావతిగా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని కేబినెట్ పేర్కొంది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ. 10,000 నుంచి 20,000కు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే మత్స్యకారులకు ఈ నిధులు ప్రభుత్వం పంపిణీ చేసింది. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే అంశంపై కేబినెట్‌లో చర్చించి, ఆమోదించారు. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టేందుకు కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. వైఎస్సార్సీపీ హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న మూడు బిల్లులను వెనక్కి తీసుకునేలా కేబినెట్ లో ఆమోదం తెలిపారు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ చట్ట సవరణ బిల్లు 2019, కార్మిక చట్ట సవరణ బిల్లు 2019, ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు 2019 లను వెనక్కు తీసుకోవాలని కేబినెట్‌లో ప్రతిపాదించారు.
అమరావతి రీ స్టార్ట్ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని మోడీకి కేబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ ఆమోదించింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై కేబినెట్‌లో చర్చించారు. దేశ సరిహద్దులో యుద్ధ వాతావరణంపైనా మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. తీర ప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమలు, ఇతర కీలకమైన ఇన్స్టలేషన్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై కూడా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది. సీఆర్డీఏ 47వ అథారిటీ సమావేశంలో రాజధానిలో భూ కేటాయింపులపై తీసుకున్న నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.రూ.514 కోట్లతో గెజిటెడ్ అధికారుల నివాస భవనాల నిర్మాణం చేపట్టనుంది. అక్కడ అదనపు మౌలిక సదుపాయాలు కల్పన కోసం 194 కోట్లకు సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చింది. 9 టవర్‌ల నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు 517 కోట్లతో టెండర్‌లకు అనుమతి ఇచ్చింది. మొత్తంగా 1732.31 కోట్లకు అనుమతి ఇచ్చారు.
అమృత్ 2.0 కింద రాష్ట్ర జల కార్యాచరణ ప్రణాళిక మొదటి రెండవ విడతలో గతంలో చేసిన సవరణల అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని పురపాలక సంస్థల్లో 281 పనులను ఎస్ఎన్ఏ స్ప్రాష్ ప్లాట్‌ఫాం ద్వారా కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ పనులకు సంబందించి ప్రతిపాదించిన 12 రకాల నిబంధనలకు కూడా ఆమోదం తెల్పింది. 2025-26 సంవత్సరానికి పెద్ద, మధ్యమ మరియు చిన్న నీటిపారుదల వనరులకు సంబంధించి రూ.345.39 కోట్లతో 7174 ఆపరేషన్ మరియు నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం కోసం మరియు నీటి వినియోగదారుల సంఘాలు అందుబాటులో లేని 7 రోజులలోపు రూ.10.00 లక్షల విలువ కంటే పైబడిన పనులకు స్వల్పకాలిక టెండర్ నోటీసును ఆహ్వానించడానికి అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

**అమరావతి నిర్మాణంపైన, ప్రభుత్వ పథకాలపైన విస్తృత ప్రచారం ఇవ్వండి**

మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో పర్యటనలు పెంచాలని, ప్రతి నియోజక వర్గానికి వెళ్లాలని, మూడు పార్టీల నాయకులతో విస్తృతంగా సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్ధేశం చేశారు. కె.అచ్చెన్నాయుడు,ఎన్ఎండీ ఫరూక్,కందుల దుర్గేష్,టిజి భరత్,గుమ్మడి సంధ్యారాణిలతో సమావేశమయ్యారు. వారి శాఖలు,నియోజక వర్గం, ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో వారి పనితీరుపై తన దగ్గరున్న నివేదికలు, సర్వేల్లోని విషయాలపై మాట్లాడారు. దస్త్రాల పరిష్కారంలో ఎవరు ఏ స్థానంలో ఉన్నారు,సామాజిక మాధ్యమాల్లో ఎంత చురుగ్గా ఉన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులుగా జిల్లాల్లో ఎన్నిసార్లు పర్యటించారు. డీఆర్‌సి సమావేశాలు ఎన్ని నిర్వహించారు వంటి అంశాల ఆధారంగా వారి పనితీరు గురించి సిఎం మాట్లాడినట్లు తెలిసింది. బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసిస్తూనే ఇంకా మెరుగు పర్చుకోవాల్సిన వారికి తగుసూచనలు చేసినట్లు సమాచారం. మంత్రులు ఇన్చార్జిలుగా ఉన్న జిల్లాలకు వెళ్లినపుడు మూడు పార్టీల నాయకులతో వీలైనంత తరచుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. టిడిపి నాయకుల మధ్య గాని,టిడిపి,జనసేన నాయకుల మధ్య గానీ ఏమైనా విభేధాలుంటే ఇన్‌ఛార్జి మంత్రులే బాధ్యత తీసుకొని పరిష్కరించాలని స్పష్టం చేశారు. కూటమిలోని మూడు పార్టీల నాయకుల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా,ఎన్నికల నాటి స్పూర్తి ఎప్పటికీ కొనసాగేలా చూడాలని చంద్రబాబు వారికి దిశా నిర్ధేశం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 09-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి మ.2.57
హస్త రా12.09
వర్జ్యం ఉ.9.11-ఉ.10.59
దు.8.14-9.05 2) మ.12.31-మ.1.22
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. చర్చలు సఫలం. పుణ్యక్షేత్రాల సందర్శిస్తారు.

**వృషభం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో కొత్త ఆశలు చిగురిస్తాయి. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**మిథునం:** పనులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. సోదరుల కలయిక.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** ఇంటా బయటా సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగ యత్నాలు నత్తనడకన సాగుతాయి.

**కన్య :** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. శ్రమ పెరుగుతుంది. ఇంటాబయటా అనుకూలం.

**ధనుస్సు:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** ఉద్యోగయత్నాలు ముందుకు సాగవు. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3gnt.qxd:09-05Pg3exHMNWJQEKTVCR.qxd 09/05/25 12:29 AM Page 1



# కలెక్టర్లకు 'రెడ్‌క్రాస్' అవార్డులు

## పేదరోగులకు ఉచితంగా రక్తం అందచేస్తున్న సంస్థ: గవర్నర్ అబ్దుల్ నజీర్



విజయవాడలోని రాజ్‌భవన్‌లో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి అవార్డు అందిస్తున్న గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, మే 8.ప్రభాతవార్తప్రతినిధి:**రెడ్ క్రాస్ ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పేద రోగులకు ఉచితంగా రక్తం అందజేస్తున్నట్టు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ రాష్ట్ర శాఖాధ్యక్షులు.గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ తెలిపారు. గురువారం రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన వరల్డ్ రెడ్ క్రాస్, ఇంటర్నేషనల్ థలసీమియా డే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ 20 బ్లడ్ సెంటర్లను నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం 65,000 పైబడి రక్త యూనిట్లను సేకరిస్తోందని, లక్షకు పైగా యూనిట్లను అవసరమైన నిరుపేదలకు జారీ చేస్తోందని తెలిపారు. వీటిలో మూడొంతులు ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ ఉద్యమం కోసం విశేష సేవలు అందించి గరిష్టంగా విరాళాలు సమీకరించిన జిల్లా కలెక్టర్లకు గవర్నర్ అవార్డులు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ అవార్డు తన ఒక్కరి సొంతం కాదని, వరద బాధితుల సహాయార్థం, సహాయం చేసిన ప్రతి ఒక్కరి కృషికి ఇది గుర్తింపు అన్నారు. అవార్డుతో తన బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో కూడా జిల్లా ప్రజల కోసం పూర్తిస్థాయిలో, అంకితభావంతో పనిచేస్తానన్నారు. దూరదృష్టి, అపారమైన అనుభవంతో జిల్లా యంత్రాంగానికి మార్గదర్శకత్వం వహించిన ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు. తూర్పు గోదావరి కలెక్టర్ పి. ప్రశాంతి, కృష్ణా కలెక్టర్ డి.కే. బాలాజీ, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు కలెక్టర్ ఓ. ఆనంద్, నంద్యాల కలెక్టర్ జి. రాజకుమారి, కాకినాడ కలెక్టర్ సాగిలి షాన్ మోహన్, కర్నూలు కలెక్టర్ పి. రంజిత్ బాషా, బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి లకు పతకాలు అందుకున్న వారిలో ఉన్నారు. తొలుత గవర్నర్ రాజ్‌భవన్ నుండి వర్చువల్ విధానంలో శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో స్థాపించిన రెడ్ క్రాస్ థలసీమియా బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు. కీలక రక్త మార్పిడి చికిత్స అవసరమున్న పిల్లలు, వ్యక్తులకు మద్దతుగా ఈ పథకం చేపట్టారు. గవర్నర్ మాట్లాడుతూ ఇక రక్త కణ విభజన ఉన్న అన్ని బ్లడ్ సెంటర్లలో ట్రాన్స్‌ఫ్యూషన్ సేవలను విస్తరించాలన్నారు. కాకినాడలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ చైల్డ్ కేర్, మహిళా సంక్షేమం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొలిమహిళ సమీరా నజీర్, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం. హరి జవహర్‌లాల్, రెడ్ క్రాస్ ఏపీ రాష్ట్ర శాఖ చైర్మన్ వై.డి. రామారావు, సీఈఓ ఏ.కె. పరీడా, వివిధ జిల్లా శాఖల చైర్మన్లు, రాజ్‌భవన్ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.



## అంతరిక్షంలో నిఘా నేత్రం

### - ఆర్ఐ శాట్-1బి ప్రయోగానికి ఇస్రో సిద్ధం

**శ్రీహరికోట (తడ), మే 8 ప్రభాతవార్త** అంతరిక్షం నుంచి నిఘానేత్రంలా పనిచేసే ఆర్ఐ శాట్-1బి ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది. సరిహద్దుల్లో ఉగ్రవాద కదలికలను పసిగట్టడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. ఇఓఎస్-09 పేరుతో ఈ రాడార్ ఇమేజింగ్ శాటిలైట్‌ను ఇస్రో రూపొందించింది. ఈ నెల 18న ఉదయం 6.59 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ద్వారా దీన్ని ప్రయోగించనున్నారు. ఈ స్పై శాటిలైట్ హై రిజల్యూషన్ రాడార్ ఇమేజ్‌తో శక్తివంతమైనదిగా రూపొందించారు. ప్రస్తుతం చోటుచేసుకున్న తీవ్ర పరిణామాల నేపథ్యంలో ఇటువంటి ఉపగ్రహాలు భారత్‌కి అవసరంగా ఉన్నాయని దేశ ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారు. గతంలోను రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చి అక్కడి నుంచి నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకున్న ఘనత ఇస్రోది. రీ శాట్-1ఎ పేరుతోను గతంలో ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించి ఉంది. ప్రస్తుతం అత్యవసర పరిస్థితుల్లో భూ పరిశీలన ఉపగ్రహ అవసరాలను ఇస్రో గుర్తించి శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి సిద్ధమయింది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఏర్పాట్లు జోరందుకున్నాయి. కౌంట్‌డౌన్ తేదీలను ప్రకటించాల్సి ఉంది. ఇఓఎస్-09 ప్రయోగం తర్వాత భారతీయ శాస్త్రవేత్తలు ఇటువంటి శక్తివంతమైన మరిన్ని ఉపగ్రహాలకు రూపకల్పన చేసి ప్రయోగించనున్నారు.

# హైకోర్టునే దారి మళ్లించిన పిఎస్సార్!

### గ్రూప్ - 1 మెయిన్స్ జవాబు పత్రాలు మూల్యాంకనం చేయించలేదని అభియోగం - క్యామ్‌సైన్ మీడియా సంస్థను పెట్టుకుని అక్రమాలు - పమిడికాల్వ మధుసూధన్ రిమాండ్ రిపోర్టులో ప్రస్తావన

**విజయవాడ,మే 8,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయంలో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఏకంగా హైకోరునే పక్కదోవపట్టించినట్లు అభియోగాన్ని తాజాగా ఎదుర్కొంటున్నారు. 2018లో విడుదలైన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించి మెయిన్స్ జవాబు పత్రాల డిజిటల్ మూల్యాంకనాన్ని రద్దు చేసి, మాన్యువల్ మూల్యాంకనం జరిపించాలని హైకోర్టు ఆదేశించగా వాటిని ఆయన పట్టించుకోలేదన్నది ఆరోపణ,కోర్టు చెప్పినట్లు చేయకుండానే చేసినట్లు...న్యాయస్థానాన్ని నమ్మించేందుకు హాయ్‌ల్యాండ్ వేదికగా ఓ మొక్కుబడి తంతు నడిపించారంటూ పోలీసులు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసారు.ఆ రిపోర్టును అనుసరించి డిజిటల్ మూల్యాంకనంలో అభ్యర్థులకు వచ్చిన మార్కులనే మాన్యవల్ మూల్యాంకనం పేరిట మరోసారి నమోదు చేయించారు. దీని కోసం క్యామ్‌సైన్ మీడియా అనే ప్రైవేటు సంస్థను ముందుపెట్టారు. పోలీసు దర్యాప్తులో ఈ కుట్ర మొత్తం బయటపడింది. ఈ కేసులో రెండో నిందితుడైన క్యామ్‌సైన్ డైరెక్టర్ పమిడికాల్వ మధుసూధన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు బుధవారం న్యాయస్థానంలో హాజరుపర్చారు. ఆయనకు ఈ నెల 21 వరకు రిమాండును విధిస్తూ న్యాయాధికారి దేవకి ఆదేశాలిచ్చారు. పోలీసులు ఈ కుంభకోణంలో పీఎస్ఆర్ ఆంజనేయులు,మధుసూధన్‌ల పాత్ర గురించి రిమాండు రిపోర్టులో వివరించారు. 169 గ్రూపు-1 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ 2020లో నిర్వహించిన మెయిన్ పరీక్షలకు 6,807 మంది హాజరయ్యారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్నదానికి విరుద్ధంగా సమాధాన పత్రాల్ని డిజిటల్ మూల్యాంకనం చేయించి 2021 ఏప్రిల్ 28న ఫలితాలు ప్రకటించేసింది. అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. అప్పట్లో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉంటూ సర్వం తానై వ్యవహరించిన ఆంజనేయులు న్యాయస్థానాన్ని మభ్యపెడుతూ మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేసినట్లు సృష్టించేందుకు తతంగం నడిపించారు. ఒక రోజున ఏపీపీఎస్సీ అదనపు కార్యదర్శి డి.విశాల,సంయుక్త కార్యదర్శి కెవి ప్రసాద్,ఉప కార్యదర్శిశ ఐ.నర్సింహమూర్తి,సహాయ కార్యదర్శి బి.వెంకట సుబ్బయ్య,అధికారిణి వెంకటలక్ష్మిని తన ఛాంబర్‌కు పిలిపించారు.

## ఎల్‌జీకి స్వాగతం - సిఎం చంద్రబాబు ట్వీట్

**విజయవాడ మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం ప్రకటించారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందంటూ ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5800 కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా పరోక్షంగా 2500 పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలు పొందిందని సీఎం తెలిపారు. ఇది మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయనానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫోటోను సీఎం షేర్ చేశారు.

# కొండపై హోటళ్లలో చైనీస్ వంటకాలు నిషేధం

### - భక్తులకు సాంప్రదాయ వంటకాలు అందించాలి - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** దేశంనలుమూలల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు కొండపై హోటళ్ళలో చైనీస్ వంటకాలు పూర్తిగా నిషేధిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రకటించారు. ఈ ఆహారపదార్థాలు భక్తుల ఆరోగ్యానికి హానికరంగా మారాయని అన్నారు. తిరుమలలోని అన్ని హోటళ్ళ యాజమాన్యం భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలోఉంచుకుని సాంప్రదాయ వంటకాలు తయారుచేసి పూర్తిగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పుణ్యక్షేత్రం తిరుమలలోని హోటళ్ల నిర్వాహకులు, పనిచేస్తున్న సిబ్బంది కూడా సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తులకు సేవలందించాలని ,ముఖ్యంగా తెలుగుసాంప్రదాయంఉట్టిపడాలని చెప్పారు. గురువారం మధ్యాహ్నం తిరుమలలోని ఆస్థానమండపంలో హోటళ్ళ నిర్వాహకులు, సిబ్బందితో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్రకుమార్, ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు,



విఎస్‌ఒలు సదాలక్ష్మి, సురేంద్ర, క్యాటరింగ్ అధికారి శాస్త్రితో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ మాట్లాడుతూ దేశ:లోని ఇతర రాష్ట్రాల నుండి విదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు సాంప్రదాయ వంటకాలను అందించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోటళ్ళలో పరిశుభ్రత ,నిర్వహణ చక్కగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహారపదార్థాలను అందించాలన్నారు. తిరుమలయాత్ర భక్తులకు ఒక మధురానుభూతిని కల్పించాలన్నారు. హోటళ్ళ నిర్వాహకులు చేసే చిన్నచిన్న పొరబాట్ల వల్ల భక్తులు చాలా అసంతృప్తితో వెళుతున్నారని చెప్పారు. హోటళ్ళ నిర్వాహకులు చట్టబద్ధమైన నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. టిటిడి ఆరోగ్యవిభాగం ప్రతి రోజూ చేయాల్సిన పనులతో చెక్‌లిస్ట్ అందిస్తుందని, దాన్ని తప్పకుండా ఆచరించాలన్నారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు హోటళ్ళ నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంతోబాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో 33 అన్నప్రసాద కౌంటర్లలో టిటిడి నాణ్యమైన భోజనం అందిస్తోందన్నారు. భగవంతుని సన్నిధిలోని హోటళ్ళలో కూడా అదే స్పూర్తితో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన శుచిగా సాంప్రదాయ ఆహారపదార్థాలు అందించాలని చౌదరి సూచించారు.

## మద్యం కుంభకోణం కేసు: ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి అరెస్ట్‌లో నిబంధనలు పాటించాం

### - హైకోర్టుకు నివేదించిన అడ్వకేట్ జనరల్

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణం కేసులో ప్రదాన నిందితుడైన రాజ్ కెసిరెడ్డి అరెస్ట్ విషయంలో సిఐడి అధికారులు నిబంధనలు పాటించారని, అడ్వకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ బుధవారం హైకోర్టుకు తెలిపారు. అరెస్ట్‌కు కారణాలను తెలియచేసామన్నారు. అరెస్ట్ అనంతరం సంబంధిత అథారిటీ నునండి అనుమతి రాగానే అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్)సెక్షన్లను చేర్చామన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే కోర్టు కెసిరెడ్డికి రిమాండ్ విధించిందన్నారు. ఇరువైపు వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు,జస్టిస్ కె.మన్మథరావులతో కూడిన ధర్మాసనం బుధవారం ప్రకటించింది. తన కుమారుడు కెసిరెడ్డిని రిమాండ్‌కు పిటీషన్ వేశారు. సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపిస్తూ, పిటీషనర్‌ను అరెస్ట్ చేసిన 24 గంటల తర్వాత నిందితుడిగా చేర్చారని తెలిపారు.

అరెస్ట్‌కు కారణాలను పేర్కొంటూ అందచేసిన నోటీసులో సీపీ యాక్ట్ క్రింద సెక్షన్లు నమోదు చేసినట్లు వెల్లడించలేదని చెప్పారు. రిమాండు రిపోర్టులో మాత్రం ఆ సెక్షన్లను చేర్చారన్నారు. అరెస్ట్ విషయంలో అధికారులు నిబంధనలను పాటించలేదన్నారు.

రిమాండ్ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు.

## ఐపిఎస్‌లు బిందుమాధవ్, అమిత్ బర్దార్‌పై క్రమశిక్షణ చర్యలు నిలిపివేత

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:**ఇద్దరు ఊపీఎస్ అధికారులపై తదుపరి క్రమశిక్షణా చర్యలను నిలిపివేసూప్త ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో హింసాతమ్మ ఘటనలు చోటు చేసుకోవడంతో పల్నాడు జిల్లా అప్పటి ఎస్పీ బిందుమాధవ్,అనంతపురం జిల్లా అప్పటి ఎస్పీ అమిత్ బర్థార్‌పై ఈసీ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. అయితే,ఈ ఘటనకు సంబంధించి ఇరువురు అధికారుల నుండి వివరణ తీసుకున్న ప్రభుత్వం వారిపై తదుపరి క్రమశిక్షణా చర్యలను నిలిపివేసింది. ఈ మేరకు రాష్ట్ర డిజిపికి సిఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసారు.

## కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### - బైక్‌ను ఢీకొన్న కంటైనర్ ముగ్గురు మృతి

**పెండ్లిమర్రి, మే 8, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైకుపై ప్రయాణిస్తున్న వారిని కంటైనర్ ఢీకొనడంతో ఇద్దరు ఇక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతులు వేంపల్లె శ్రీరామ్‌నగర్ గుట్టకు చెందిన బాలయ్య, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన మల్లికార్జున, మదనపల్లికి చెందిన మల్లికార్జునలుగా గుర్తించారు. ఘటనా స్థలం వద్దకు స్థానికుల సమాచారంతో పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు మృతితో వారి కుటుంబాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. పూర్తి సమాచారం పోలీసుల విచారణలో తేలియాల్సి ఉంది.

## ప్రైవేటు బడుల్లో ఆర్టీఇ ప్రవేశాలకు రేటింగ్ ఆధారంగా ఫీజులు

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:**విద్యా హక్కు చట్టం క్రింద ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా కల్పించే ప్రవేశాలకు ఫీజులు నిర్ణయించడంపై పాఠశాల విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది.ప్రతి ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రభుత్వం 25 శాతం సీట్లలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తోంది.ఈ అంశంలో న్యాయస్ధానం ఉత్తర్వులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రైవేటు పాఠశాలల్లో చేరే విద్యార్దులకు ఫీజులను నిర్ణయించేందుకు ప్రభుత్వం ఇటీవల వేసిన కమిటీ సమావేశమైంది. సదుపాయాల ఆధారంగా ప్రైవేటు పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,953 ప్రైవేటు పాఠశాలలు ఉండగా,వీటిల్లో ఒక స్టార్ ఉన్నవి 95,రెండు స్టార్లు ఉన్నవి 3,240,మూడు స్టార్లు 5,730,నాలుగు స్టార్లు ఉన్నవి 708 ఉన్నాయి. ఐదు స్టార్ల రేటింగ్ పొందిన ప్రైవేటు పాఠశాల రాష్ట్రంలో ఒక్కటీ లేదు. ఈ రేటింగ్ ఆధారంగా ఫీజులను ప్రతిపాదించారు. ఒక స్టార్ ఉన్న బడులకు సగటున 8 వేలు,రెండు స్టార్లు ఉన్న వాటికి రూ.9వేలు,మూడు స్టార్లు ఉంటే రూ.10 వేలు,నాలుగు స్టార్లు ఉన్న వాటికి రూ.12 వేలు,ఐదు స్టార్లు ఉంటే రూ.15 వేలు ఇవ్వాలని సమావేశంలో అధికారులు ప్రతిపాదించారు.



## రాయచోటి కేంద్రంగా నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ఏర్పాటు చేయండి

### - సిఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేసిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ,వేం8,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలో రాయచోటి కేంద్రంగా నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడువినతి పత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అందజేసారు.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మరింత అభివృద్ధి చేయడానికి జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఏర్పాటు అత్యవసరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఅభిప్రాయపడ్డారు.. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాన్ని రాయచోటిలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా, శ్రీనివాసపురం వద్ద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద రూ.290 కోట్ల నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే రాయచోటి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు రాయచోటి నియోజకవర్గంలో మిగిలిన మున్సిపాలిటీల్లో నెలకొన్న సాగునీటి సమస్యలపై కూడా మంత్రి చంద్రబాబు నాయుడికి వివరించి, తక్షణ పరిష్కారం కోసం నిధుల కేటాయింపు జరగాలని కోరారు.

# తిరుమల సమాచారం



## గరుడవాహనంపై మలయప్ప

### - కన్నులపండువగా ముగిసిన పద్మావతి పరిణయం

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీమహావిష్ణువు కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం నేటికీ తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు నిర్వహిస్తున్నారు. మూడురోజులుపాటు జరిగే ఈ పరిణయోత్సవాలు గురువారం సాయంత్రం కన్నులపండువగా ముగిశాయి. చివరిరోజు సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న మలయప్పస్వామి గరుడవాహనం అధిరోహించగా, శ్రీదేవిభూదేవి పల్లకీపై మరోవైపు నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపైకి మంగళవాయిద్యాలనడుమ వేంచేపుచేశారు. కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు,ఎదుర్కోలు, పూలబంతులాట, నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్ధులయ్యారు. అన్నమాచార్యకళాకారులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకోవడంతో పరిణయోత్సవాలు ముగిశాయి. పరిణయోత్సవ మండపాన్ని వివిధ రకాల రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో అలంకరించి, శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్‌ఒలు సదాలక్ష్మి,సురేంద్ర, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. స్వామివారి పరిణయోత్సవం వేళ శేషాచలం కొండల్లో చిరుజల్లులతో వరుణదేవుడు ఆశీర్వదించారు. చల్లటి వాతావరణంలో స్వామివారి పరిణయోత్సవం అత్యంత ఆహ్లాదకరంలో వేడుకగా ముగిసింది.

## తెలుగు ప్రజలకు శ్రీవారి ఆశీస్సులుండాలి

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు రాష్ట్రహైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ లక్ష్మణరావు తెలిపారు. గురువారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌లో ఆయన కుటుంబంతో కలసి



శ్రీవారినిదర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## మొదటిఘాట్‌లో రైలింగ్‌ను ఢీకొన్న కారు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళుతున్న భక్తుల కారు మొదటిఘాట్‌లో చివరన కారుటైరు పేలడంతో ప్రమాదానికి గురైంది. తిరుపతికి వెళ్ళేసమయంలో జరిగిన ఈ సంఘటనతో కారు పిట్టగోడ రైలింగ్‌ను ఢీకొంది.

ఈ ప్రమాదంలో కారులో ఉన్న తమిళనాడు భక్తులకు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాదంతో ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న అలిపిరి విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని వాహనాన్ని తప్పించారు.

## ఎండల్లో వాన.. తిరుమలలో మోస్తరు వర్షం

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో మండే ఎండలకు భక్తులు అల్లాడి పోతున్నారు. దీంతో గత రెండు రోజులుగా పూర్తిగా వాతావరణం మారింది. గురువారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమై తిరుమలలోమోస్తరగూ వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో సాయంత్రం చిరుజల్లులతో మొదలైన వర్షం



అర్ధగంటపాటు మోస్తరుగాకురిసింది. తొలుత వాన చిరుజల్లులతో మొదలైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షంతో కాస్త వేడి చల్లబడింది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకున్నారు. ఈ వానకు భక్తులు ఆనందంగా పరవశించారు.

## ఆంధ్ర తెలంగాణ రైల్వే సరిహద్దుల్లో రూ.426 కోట్లతో రైల్వే డబ్లింగ్ పనులు

**రాజంపేట అర్బన్, మే8 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల్లో మరో కొత్త రైల్వే డబుల్ లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే బోర్డు 426 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే 28.50 కిలోమీటర్ల దూరం కొత్త రైల్వే డబుల్ లైన్ నిర్మాణంతోపాటు ఇతరు పనులు చేపట్టేందుకు గురువారంటెండర్లనుఆహ్వానించింది.రేవూరురావ రాపురంసంత్ సేవాలాల్ మహారాజు రైల్వే స్టేషన్ మధ్య(36.60 కిలోమీటర్ నుంచి 65.10 కిలోమీటర్ల చైనేజ్ వరకు కొత్త రైల్వే డబుల్ లైన్ పనులు చేపడతారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని మోటుమర్రి విష్ణుపురం మధ్య రైల్వే లైన్ సిగ్నలింగ్, ఎలక్ట్రిఫికేషన్ పనులు కూడా చేపడతారు. రెండేళ్ల లోగా ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అ దే వి ధ ం గా రాష్ట్రంలో గుంటూరు నంబూరు రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ 03 వద్ద నాలుగు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులను చేపడతారు. అలాగే నల్లపాడు బండారు పల్లె వద్ద లెవెల్ క్రాసింగ్ 06 వద్ద రెండు లైన్లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపడతారు. ఇందుకు కేంద్ర రైల్వే బోర్డు 106.65 కోట్ల నిధులు కేటాయించింది. పెడన మచిలీపట్నం లెవెల్ క్రాసింగ్ 38 వద్ద , మాజెల్ల గుడ్లవల్లూరు లెవెల్ క్రాసింగ్ 12 వద్ద రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు 108.03 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా రామవరప్పాడు నిడమనూరు రైల్వే స్టేషన్ల మధ్య జాతీయ రహదారి 16న కలుపుతూ కేసరి పల్లె వద్ద లెవెల్ క్రాసింగ్ 20 వద్ద 108.19 కోట్లతో రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడతారు.


**CENTRAL GOVERNMENT EMPLOYEES WELFARE HOUSING ORGANISATION**
(An autonomous body of GOI under the aegis of M/o Housing & Urban Affairs)
9th Floor, 'B' Wing, Janpath Bhawan, Janpath, New Delhi — 110 001
Ph — 23717249/23355408/23322192
E-mail: cgewho@nic.in Website: www.cgewho.in

**NOTICE**

**Extension of the Date of Tender No. T-220/6**

The Tender No.- T-220/6, dated 20.04.2025 CGEWHO invited to appoint Project Management Consultants (PMC) for their Projects at SAS Nagar, Kolkata Ph-III & Visakhapatnam, has been extended till 10th June 2025.

*Chief Executive Officer*
CGEWHO

CBC 20105/12/0002/2526

వార్త

కొంత మందిని ఎల్లకాలం, అందరిని కొంతకాలం మోసం చేయగలరేమో కాని ఎల్లకాలం అందరిని మోసం చేయాలనుకోవడం అసాధ్యం.

-అబ్రహాం లింకన్

# సూత్రధారులే మూలం


ఎన్ని చట్టాలు చేసినా, మరెంతమంది అధికారులను నియమించినా, మరెన్ని సార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తూనేఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. గత నెలలో కోట్లాది రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు స్మగ్లర్లతోసహా పట్టుబడ్డాయి. గత నెలే కాదు అంతకుముందు కూడా ఈ ఎర్రచందనం తరలింపు నిరాటంకంగానే కొనసాగింది. ఈ అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేకటాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులను కల్పించారు. ప్రాణాలకు తెగించి సిబ్బంది శక్తిమేరకు కృషి చేస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏ మాత్రం వెరవడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు, చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు వాడుతున్న తుపాకులు, మారణాయుధాలే సజీవ సాక్ష్యం. గత యేడాది ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. వారు తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన వృక్షసంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి, చెట్లను కూలగొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆ వైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతులజాబితా సైట్స్‌లోకి చేర్చారు. దీంతో ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో పెద్ద గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అవి అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడం స్మగ్లర్లు ఈ దుంగలను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు పొంది తరలింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుండి ఓడల ద్వారా తరలిపోతున్నాయి. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, చండీగఢ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. అదేకాదు, మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచి కూడా యధేచ్ఛగారవాణా జరుగుతున్నట్లు సమాచారం. ఈ చెట్లకు ఎందుకు ఇంత విలువ వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారనే విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదనే ప్రచారం జరిగినా అది తప్పు అని తేలిపోయింది. అణు ఇంధనం తయారీలోనూ, శృంగార సామర్థ్యం పెంచేమందుల్లో వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరొకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ వాటిని తాము ఎందుకు కొంటున్నారు, ఎందుకు ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీటి ధర మాత్రం యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అంతర్జాతీయ బయో డైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్లు పలుకుతుందని చెబుతారు. అందుకే రాయల సీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికి తోడు అటవీ శాఖ సిబ్బంది అధికారులు కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిట వరాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా మిగులుతున్నాయనేందుకు వీగిపోతున్న కేసులను పరిశీలిస్తే అర్థమవుతుంది. దీంతో పట్టుబడుతున్నది, జైళ్లల్లో మగ్గుతున్నది కేవలం పొట్టకూటి కోసం రోజువారీ కూలీకి వస్తున్న తమిళనాడుకు చెందిన నిరుపేదలే. ఇలా పట్టుబడిన వారు కూడా శిక్షలు అనుభవించి మళ్లీ అదే వ్యాపకంలో మునిగిపోతున్నారు. డబ్బు ఆశ చూపి కొందరు పెద్దలు అమాయక కూలీలను ఇందులోకి దించుతున్నారు. వీరి వెనుక ఉన్న సూత్రధారులు బయటకు రావడం లేదు. ఆ సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ వృక్ష సంపదను కాపాడగలుగుతారు.

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో, లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

# అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం!

**అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరపెట్టిన ధాన్యం తడిసిపోవడంతో ధాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యం కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమ శాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు.**



డాక్టర్ మోటె చిరంజీవి

ఇటీవల కురిసిన భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో బీభత్సం సృష్టించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగుల్చింది. పలు జిల్లాల్లో పంట నష్టం వాటిల్లగా, రహదారులు, ధాన్యం కేంద్రాల వద్ద అన్నదాతలు ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. అన్నదాతపై ప్రకృతి పగబట్టింది. గతంలో కొంత వానకు పడిపోగా, గత కొద్ది రోజులుగా కురిస్తున్న వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అరబెట్టిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు పెట్టారు. వరితోపాటు మామిడి, మొక్క జొన్న, ఉద్యానం పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురిసిన అకాల వర్షాలు, గాలివానతో రైతులకు నష్టం కలిగింది. ధాన్యాలు తడిసి రైతులు మార్కెట్లలో అవస్థలుఎదుర్కొన్నారు. పలు జిల్లాల్లో గత కొన్ని రోజులుగా కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులు రైతులను నట్టేట ముంచాయి. నల్గొండ, ఖమ్మం, జనగామ, కరీంనగర్, ఆదిలాబాద్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో గాలివానకు పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. మామిడి కాయలు రాలిపోయాయి. కల్లాలు, మార్కెట్లు, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల సుమారు రెండు గంటలకు పైగా వీచిన బలమైన గాలులకు జనం భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్లు, రైస్ మిల్లుల పైకప్పు రేకులు ఎగిరిపోగా, షెడ్లు, గోడలు కూలిపోయాయి. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లిలో అత్యధికంగా 4 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ, ఉక్కపోతతో వాతావరణం వేడిగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుంటున్నాయి. భారీ వర్షంతో రోడ్లు మునిగిపోయాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు పడిపోయాయి. జిల్లాలో వైరా కొణిజర్ల, ఏన్కూరు, ముదిగొండ, ఖమ్మం రూరల్ తదితర మండలాల్లోనూ భారీగా వర్షం కురిసింది.



కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచిపోయింది. వైరాలో చెట్లు నేలకూలాయి. కురిసిన భారీ వర్షానికి ఎదులాబాద్ కొనుగోలు కేంద్రంలోని ధాన్యమంతా పక్కనే ఉన్న కాలువలోకి కొట్టుకుపోయింది. తూకమేసిన ధాన్యం బస్తాలుసైతం తడిసిపోయాయి. ఉదయం రైతులు కాలువలో నుంచి ధాన్యాన్ని తీసి ఆరబెట్టుకున్నారు. ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేందుకు అధికారులు లారీలను ఏర్పాటు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఎదులాబాద్, మాధారం కేంద్రాల్లో ధాన్యం సేకరణ నత్తనడకన సాగుతోందని తెలిపారు. కాగా, కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, యాదాద్రి, జనగామ, మంచిర్యాల, ఆసిఫాబాద్, నల్గొండ, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కొన్నిచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని తెలిపింది. వ్యవసాయ మార్కెట్ యార్డులలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కురిసిన అకాల వర్షానికి ధాన్యం రాశులు తడిసిపోయాయి. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు అల్లాడిపోయారు. సీసీ కల్లంపై పోసిన రాశుల కిందకు వర్షపు నీరు చేరడంతో ధాన్యం తడిసింది. మార్కెట్‌కు తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఎక్కువగా ఉందంటూ వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో కోపోద్రిక్తులైన రైతులు మార్కెట్ గేటును మూసివేశారు. దీంతో అధికారులు రైతులను సముదాయించి, వ్యాపారులను పిలిపించి, వారు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. మిగతా గ్రామాల రైతుల ధాన్యం తడిసిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ధాన్యం కుప్పలు తడిసిపోవడంతో, రైతులు తమ పంటను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్లు టార్పాలిన్ కవర్లు వంటి వాటిని ఉపయోగించి దానిని కప్పి వర్షం నుంచి కాపాడుతున్నారు. అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరపెట్టిన ధాన్యం తడిసిపోవడంతో ధాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యం కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమశాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు. ●

# హోదా పెరిగినా ప్రాధాన్యత ఏది?

అంకం నరేష్

ప్రాథమిక విద్యావ్యవస్థలో వారు సీనియర్ ప్రధానోపాధ్యాయులు. కానీ హోదా పెరిగినా వారి ప్రాధాన్యత పెరగడం లేదు. రావలసిన హక్కులు ఇవ్వవలసిన బాధ్యతలు ఇవ్వడం లేదు. సరైన జాబ్ చార్ట్ లేక ఏళ్లుగా అన్నింటిలో వివక్ష ఎదుర్కొంటున్నారు. పాఠశాల సముదాయ సమావేశాలను కార్యదర్శి హోదాలో నడిపించాల్సిన పిఎస్ హెచ్ఎంలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల పొందవలసిన హోదా పొందడం లేదు. అలాగే ఉన్నత పాఠశాలల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్లతో సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్ఎంలకు పరీక్ష విధులు, ఎన్నికల విధులలో వారితో సమాన హక్కులు దక్కడం లేదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 5500 మంది వరకు ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్ఎంలు పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వు నెంబర్ 6225 ప్రకారం ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులకు జరిగే పాఠశాల సముదాయ సమావేశంలో కన్వీనర్ అయిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడుతో పాటు ఆ పాఠశాల సముదాయంలో పనిచేస్తున్న సీనియర్ పిఎస్ హెచ్ఎంకు కార్యదర్శి హోదా ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు కార్యదర్శి హోదాలో ఎస్‌జిటి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించాలి. కానీ ఆదేశాలు ఉన్నా కొందరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల కార్యదర్శి హోదాను పొందలేకపోతున్నారు. అలాగే కాంప్లెక్స్ పాఠశాలకు వచ్చే నిధుల ఖర్చు విషయంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పిఎస్ హెచ్ఎంతో కలిపి సంయుక్తంగా బ్యాంకు ఖాతా తెరిచి నిధులను ఖర్చుపెట్టాలి. కానీ చాలాచోట్ల అలా జరగడం లేదు. ఇటీవల జరిగిన పిఎస్ హెచ్ఎం పదోన్నతులలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలకు కాకుండా మంజూరి పోస్టు ఉండి తక్కువ విద్యార్థులు ఉన్నా కూడా అక్కడ పిఎస్ హెచ్ఎం పోస్టులను ఇచ్చారు. దీనివల్ల హోదా పెరిగినా ప్రాధాన్యత పెరగని పరిస్థితి నెలకొంది. అలాగే హేతుబద్ధీకరణ నిబంధనలలో పిఎస్ హెచ్ఎం పోస్టులను సీనియర్ ఎస్జీటీగా



పరిగణలోకి తీసుకోవడం వల్ల చాలామంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బదిలీలలో తీవ్రంగా నష్టపోతున్నారు. పిఎస్ హెచ్ఎం పోస్ట్ అనేది స్కూల్ అసిస్టెంట్స్ పోస్ట్‌తో సమానహోదా కలిగిన పోస్ట్ కానీ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇతర విధులలో కూడా వివక్ష ఎదుర్కొంటున్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక కులసర్వేలో హోదాకు తగిన సూపర్వైజర్ బాధ్యతలు ఇవ్వకుండా ఎన్యుమరేటర్‌గా చాలా జిల్లాల్లో ఎంపిక చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు ఇతర ఎన్నికలలో ఎన్నికల సిబ్బంది ఎంపికలో భాగంగా సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు సహాయ రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు ఇస్తున్న అదే సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్ఎంలకు ఆ బాధ్యతలు కేటాయించడం లేదు. రేషనలైజేషన్ నిబంధనలో భాగంగా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను వేరుగా లెక్క కట్టినట్లు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను లెక్కకట్టాలి. అలాగే విద్యార్థులతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎంను ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన బోధన అభ్యసన ప్రక్రియ బోధన పద్ధతులపై ఏళ్ల గా పనిచేస్తున్న పిఎస్ హెచ్ఎంలకు అనుభవం ఉంది. కావున ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పోస్టు అయిన మండలం నోడల్ అధికారి పోస్టును అన్ని అర్హతలు ఉన్న సీనియర్ పిఎస్ హెచ్ఎంలకు ఇస్తే క్షేత్రస్థాయిలో ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పటిష్టమవుతుంది. అలాగే పిఎస్ హెచ్ఎంలకు సంబంధించిన జాబు చార్ట్‌ను రూపొందించి వారి బాధ్యతలను విధులను పొందుపరచాలి. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి పిఎస్ హెచ్ఎంకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి. మొత్తంగా ప్రభుత్వం చిన్నబడుల పెద్ద సార్ల సమస్యలను పరిష్కరించాలి. ఉన్నత పాఠశాలల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్లతో సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్ఎంలకు పరీక్ష విధులు, ఎన్ని కల విధులలో వారితో సమాన హక్కులు కల్పించాలి. పాఠశాల విద్యలో పునాది అయినా ప్రాథమిక విద్య బాగుపడితేనే ఉన్నత విద్య పటిష్టమవుతుంది. ●

# సముద్ర శక్తిగా రాంబిల్లి స్థావరం

యేచన్ చంద్ర శేఖర్

ఆధునిక జలాంతర్గాములు (సబ్ మెరైన్) సాంప్రదాయ అణ్వాయుధాల ద్వారా సముద్రం, భూమిపై దాడి చేయగలవు. యుద్ధ అవసరాలతో పాటు జలాంతర్గాములను, ప్రత్యేకదళాల కార్యకలాపాలు నిఘాకు సైతం ఉపయోగించవచ్చు. ప్రపంచంలోని ఆధునిక నావికాదళాలు జలాంతర్గాములను ప్రధానంగా ప్రాదేశిక జలాల్లో శత్రు మూకలను నిరోధించేందుకు ఉపయోగిస్తాయి. గ్లోబల్ ఫైర్‌పవర్ ర్యాంకింగ్స్ ప్రకారం ప్రపంచంలో శక్తివంతమైన జలాంతర్గాములు గల దేశాల జాబితాలో వరుసగా అమెరికా, రష్యా, చైనా, ఇరాన్, జపాన్, దక్షిణ కొరియా భారత్ ఏడవ స్థానంలో ఉంది. సెప్టెంబర్ 2024నాటికి ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, చైనా భారతదేశం మాత్రమే అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్నాయి. అయితే హిందూ మహాసముద్రంలో విస్తరిస్తున్న చైనా ప్రభావాన్ని ఎదుర్కోవాలనే ఉద్దేశంతో భారతదేశం ఒక కొత్త అత్యాధునిక నావికా స్థావరాన్ని ఆవిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని రాంబిల్లి గ్రామాన్ని ఎంచుకుంది. ఈ స్థావరం, భారతదేశ యుద్ధనౌకలు అణుశక్తితో నడిచే జలాంతర్గాములకు కేంద్రంగా పనిచేస్తుంది. దక్షిణాసియా భద్రతా వ్యవహారాల అంశాల నిపుణులు, కింగ్స్ కాలేజ్ లండన్‌లో సీనియర్ అంతర్జాతీయ సంబంధాల లెక్చరర్ వాల్టర్ లాడ్విగ్ ప్రకారం, కొత్త ఐఎన్ఎస్ అరిధమాన్‌తో సహా భారతదేశ అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాముల సముదాయానికి ఈ కేంద్రం మద్దతు ఇస్తుంది. "ప్రాజెక్ట్ వర్ష" కింద రాంబిల్లి స్థావరం మొదటి దశ దాదాపు పూర్తయింది. 2026లో ప్రారంభించబడిన తర్వాత, దీనిని ప్రాజెక్ట్ సీబర్డ్ కింద కార్వార్ స్థావరంలో జరుగుతున్నట్లుగా దశలవారీగా విస్తరించే అవకాశం ఉంది. ఇది భారత నావికాదళం సామర్థ్యాన్ని మెరుగుపరచడంతోపాటు అణు జలాంతర్గాముల కార్యాచరణ గోప్యతను నిర్ధారిస్తుంది. ఈ సంవత్సరాంతంలో రాంబిల్లి వద్దఏర్పడబోయే ఈ స్థావరంలో అణుశక్తితో నడిచే మూడవ జలాంతర్గామి అయిన ఐఎన్ఎస్ అరిధమాన్‌ను ప్రవేశపెట్టనుంది. 7,000టన్నుల బరువుతో అణు బాలిస్టిక్ క్షిపణులతో అమర్చబడిన ఈ నౌక గతంలో ప్రవేశపెట్టబడిన ఈ శ్రేణికి చెందిన ఐఎన్ఎస్ అరిహంత్ ఐఎన్ఎస్ అరిఘాత్ కంటే పెద్దది. ఈ అణు జలాంతర్గాములు ప్రస్తుతం సముద్రంలో భారతదేశం అణు నిరోధక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. హిందూ మహాసముద్రం విస్తృత ఇండోపసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక ఆధిపత్యం కోసం భారత్‌చైనాల మధ్య పెరుగుతున్న పోటీ నేపథ్యంలో ఇది అత్యంత కీలకమైన పరిణామం. ఇప్పటి వరకు, ప్రపంచంలో కేవలం రష్యా, చైనాలు మాత్రమే స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాయి. భారతదేశం విశాఖపట్నంలోని తూర్పు నేవల్ కమాండ్ నుండి 50 కిమీ (31 మైళ్ళ) దూరంలో వ్యూహాత్మకంగా నిర్మిస్తున్న రాంబిల్లి స్థావరంలో ఏకంగా 12 జలాంతర్గాములను, ప్రత్యేకించి అణు జలాంతర్గాములను లంగరు వేసుకోవచ్చు. చైనా హైనాన్ ద్వీపంలో గల అణు జలాంతర్గామి స్థావరం లాగానే రాంబిల్లిలో కూడా సముద్రపు నీటిలోతు ఎక్కువగా ఉండడంతో జలాంతర్గాములు ఉపగ్రహాల నిఘా పరిధిలోకి వచ్చే



అవకాశాలు ఉండకపోవడమే కాకుండా సునాయాసంగా సంచరించగలవు. జలాంతర్గాములు సముద్రంలోని సొరంగ మార్గాల ద్వారా హబ్‌కు చేరుకునేలా నిర్మాణాలు చేపట్టేందుకు పదేళ్లకుపైగా పట్టింది. 2004లో ప్రారంభించబడిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్ (ఏటీవీ) ప్రాజెక్టులో భాగంగా స్ట్రాటజిక్ స్ట్రయిక్ న్యూక్లియర్ సబ్‌మెరైన్స్ (ఎస్ఎస్బిఎన్) పేరుతో నాలుగు అణుజలాంతర్గాముల నిర్మాణానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్ (ఏటీవీ) ప్రాజెక్టును 2004లో ప్రారంభించారు. రష్యా సహకారంతో మొట్టమొదట ప్రారంభమైన ఐఎన్ఎస్ అరిహంత్‌ను అనేక ట్రయల్స్ అనంతరం ఆగస్టు 2016లో నేవీకి అప్పగించారు. రెండవ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్‌ను 2024 ఆగస్టు 29న రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేతుల మీదుగా జాతికి అంకితం చేశారు. వీటిని అరిహంత్ క్లాస్ అణు జలాంతర్గాములుగా పరిగణిస్తారు. ఈ ప్రాజెక్ట్‌లో వస్తున్న మూడో అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిధమాన్ గతేడాది అక్టోబరులోనే ట్రయల్స్‌కు వెళ్లింది. దీన్ని త్వరలోనే కమిషనింగ్ చేసినేవీకి అప్పగించనున్నారు. 7వేల టన్నుల సామర్థ్యంతో 3,500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల ఈ అణు జలాంతర్గామి మరిన్ని కే4 క్షిపణులను మోసుకెళ్తుంది. రాంబిల్లిలోని "ప్రాజెక్ట్ వర్ష తూర్పు తీరంలో పహారా కాస్తుంది. కార్వార్ నౌకాదళ స్థావరంలో పలు మౌలిక ప్రాజెక్టుల ప్రారంభంతో 32నౌకలు, జలాంతర్గాములతోపాటు మరికొన్ని నౌకలు అందుబాటులోకి రానున్నాయి. అత్యధిక కాలంపాటు నీటి అడుగున ఉండేందుకు, ఖండాంతర క్షిపణులను గుట్టుగా మోసుకెళ్లేందుకు అణు జలాంతర్గాములకు లోతైన సముద్ర జలాలు అత్యంత అనువైన ప్రాంతం. అంతేకాదు రూ.90 వేల కోట్ల వ్యయంతో రహస్యంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ (ఏటివి) ప్రాజెక్ట్‌లో భాగంగా నాల్గవ ఎస్ఎస్బిఎన్ ఇప్పటికే నిర్మాణంలో ఉంది. ఇదిదాదాపు రెట్టింపు సామర్థ్యం అనగా 13,500టన్నులతో ప్రస్తుత 83 మెగావాట్ల డిజైన్ కన్నా మరింత అధునాతనమైన 190 మెగావాట్ల ప్రెషరైజ్డ్ లైట్‌వాటర్ సాంకేతికతతో అందుబాటులోకి రానుంది. ఇవే కాకుండా సంప్రదాయ యుద్ధాలకోసం రూపొందించిన ఆరు అణుశక్తితో నడిచే దాడి జలాంతర్గాముల (ఎస్ఎస్ఎన్)కోసం గత సంవత్సరం అక్టోబర్‌లో, భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ రూ.40 వేల కోట్ల బడ్జెట్‌తో దాదాపు 9,800 టన్నుల బరువున్న మొదటి రెండు జలాంతర్గాముల నిర్మాణానికి అనుమతి ఇవ్వడం గమనార్హం. రాంబిల్లి భారతదేశ తూర్పు పార్శ్వాన్ని సురక్షితం చేసే బాధ్యతను చేపడుతుండగా, పశ్చిమ తీరాన్ని కూడా ఏమాత్రం విస్మరించడంలేదు. భారత ప్రభుత్వం ఇటీవల కార్వార్‌లో ప్రాజెక్ట్ సీబర్డ్ కింద రూ.2 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో కొత్త కార్యాచరణ, మరమ్మత్తు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను ప్రారంభించింది. ఈ నవీకరణ పనులు పాకిస్థాన్ దుందుడుకు చర్యలను ధీటుగా తిప్పికొట్టేందుకు భారత నావికాదళానికి కీలకమైన వ్యూహాత్మక మద్దతును అందిస్తాయి. ప్రాజెక్ట్ ఎస్4గా పిలవబడే నాల్గవ అణు జలాంతర్గామి కూడా ప్రస్తుతం ట్రయల్స్‌లో ఉంది. ఇది ప్రాజెక్ట్ సీబర్డ్"లో భాగంగా కర్ణాటకలోని కార్వార్ స్థావరం పశ్చిమ తీరాన్ని కాపాడుతోంది. "ప్రాజెక్ట్ సీబర్డ్"దశఐఏ కార్వార్లో 32యుద్ధనౌకలను మోహరించేందుకు వీలు కల్పిస్తుంది. లోపలి నౌకాశ్రయం ఇప్పటికే సిద్ధం కాగా అవసరమైన బ్రేక్ వాటర్స్ జెట్టీలతో బాహ్యానౌకాశ్రయం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. దశ ఐఐబి పూర్త యిన తర్వాత, 25 కి.మీ. పొడవైన స్థావరం 50 యుద్ధ నౌకలు, జలాంతర్గాములు 40 సహాయక నౌకలను మోహ రించేందుకు అనువుగాఉంటుంది. భారతదేశ ప్రాదేశిక జలాల పరిరక్షణలో భాగంగా వ్యూహాత్మక నిరోధకతను స్థాపించడంలో భారత నావికాదళం పాత్ర ఎంతో కీలకమైనది. ముఖ్యంగా హిందూ మహా సముద్రప్రాంతంలో చైనా ప్రభావంపెరు గుతున్న సందర్భంలో, సంభావ్య ప్రత్యర్థులను అరికట్టడాని కి, నావికాశక్తిని ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్వదేశీ విమాన వాహకాలు జలాంతర్గాములు వంటి అధునాతన నావికాదళ ఆస్తుల అభివృద్ధితో, పటిష్టమైన సముద్ర శక్తిగా మారడానికి రాంబిల్లి స్థావరం ఒక గొప్ప మైలురాయి. ●

# ప్రజావాక్కు



## శత్రువుకి బలమైన సందేశం

**భారతదేశం** తలపెట్టి, ముప్పావు గంటలోనే ముగించిన, సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ అభినందనీయం. రెండు వారాల క్రితంకాశ్మీరులోని పహెల్గాంలో అమాయక పర్యాటకులపై దాడికి తెగబడ్డ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల మూలాల్ని అంతంచేసే తలంపుతో తలపెట్టిన ఈ సైనిక చర్య భారత్ శక్తియుక్తులను తెలిపేది. తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు తాజా హెచ్చరిక లాంటిది. భారత దేశానికి వ్యతిరేకంగా తీవ్రవాదాన్ని ప్రోత్సహించడంపాకిస్థాన్‌కు కొత్తకాదు. 1947నుండి ఇప్పటికి నాలుగు సార్లు యుద్ధానికి తెగబడినా, లెక్కకు మిక్కిలి సార్లు భారత్‌పైకి ఉగ్రవాదుల్ని ఉసిగొల్పినా భారత్ సంయమనం కోల్పోలేదు. ఆ సందేశం అర్థంచేసుకుని ఉగ్రవాదుల్ని వదులుకోవడమా, లేదా భారత్‌తో తలపడి సర్వనాశనాన్ని కొని తెచ్చుకోవడమాఅన్నది ఆదేశపువిజ్ఞతపై ఆధారపడి ఉంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## గురుకుల ఇంటర్ సమ్మర్ క్యాంపులు

**ఇటీవల**ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం చాలా సంతోషకరం. ఒక సంవత్సర కాలంపాటు చదివిన విద్యార్థులుఫెయిల్ అయారు. కానీ కేవలం 20రోజులలో సమ్మర్ క్యాంపులు నిర్వహించి తప్పనిసరిగా అన్ని సబ్జెక్టులు పాస్ కావాలని లేనిచోమెమొలు జారీ చేయడం సరికాదు. ఇలా అయితే విద్యార్థులు లెక్చరర్స్ భవిష్యత్తులో వచ్చే క్యాంపుకు ఆసక్తి చూపుతున్నారు. ఉన్న 10 రోజులలో అందరు విద్యార్థులు హాజరయ్యే విధంగా ప్రిన్సిపాల్ కృషి చేయాలి. వేసవి సెలవులలో సమ్మర్ క్యాంపుకు వచ్చిన లెక్చరర్స్‌కు అదనపు వేతనాలు ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

## దడ పుట్టిస్తున్న సుంకాలు

**అమెరికా** అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలు ప్రపంచ దేశాలకు దడ పుట్టిస్తున్నాయి. చిన్న చిన్న కారణాలు చూపి వీసాలు, వగైరా రద్దు చేయడానికి వెనుకాడడం లేదు. వ్యాపారులు, విద్యార్థులు ఉద్యోగులపై ఆంక్షల పంజా విసురుతున్నారు. అక్కడ మనవారి పరిస్థితి గందరగోళంగా ఉంది. ట్రంప్ 2.0 హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది.

-ఆర్. వెంకటేష్, బెంగళూరు

## తూకాలలో మోసాలు ఆగేదెలా?

**రాష్ట్ర** వ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీని వల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టె తూకం బాట్లు కిలో వుండడం లేదు. ఎలెక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు. పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనయినా తూనికలు కొలతలశాఖ అధికారులు స్పందించి నిఘావేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## మెరుపుదాడులు న్యాయమే

**భారత్** జరిపిన మెరుపు దాడులు న్యాయమైన డిమాండును ఒకింత న్యాయం చేసినట్టే. ఎందుకంటే 28 మంది పౌరుల ప్రాణాలను పొట్టన పెట్టుకొని పైశాచిక ఆనందం పొందిన ఉగ్రవాదులను చావుదెబ్బ కొట్టినట్టు అయ్యింది. అంత మాత్రమే కాదు ఉగ్రవాద స్థావరాలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టి సమాధానము ఇచ్చినట్టు అయ్యింది భారత్ వల్ల పాకిస్థాన్ లోని ఆర్మీ కానీ సాదారణ పౌరులు కానీ నష్టపోలేదని గుర్తించాలి అంత మాత్రమే కాదు ప్రపంచ దేశాల సమ్మతితో భారత్ ఈ పని చేయడంతో పాకిస్థాన్ ఒంటరిగా మారింది. మొత్తం మీద ఈ దాడులు చేయడం ద్వారా దేశ సార్వభౌమత్వాన్ని సమగ్రతను కాపాడడమే ధ్యేయం

-భారత అవినాష్, జనగామ

## అభివృద్ధికి దూరం చేయడం తగదు

**రాష్ట్రంలో** ఏప్రభుత్వం అధికారంలోఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయకక్షలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయకక్షలు, కార్పణ్యాలు గత ప్రభుత్వం నాటినచెట్లు, మొక్కలపైకూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనేభేదం లేకుండా ప్రభుత్వంపై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి. పని.

-పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గవర్నర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల,మే08,ప్రభాతవార్త:** రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బాపట్లలో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు.సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్ లో గవర్నర్



అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు రూ.12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ తలసేమియా డే పురస్కరించుకొని విద్యార్థుల రక్తదానం

**గుంటూరు,మే 8,ప్రభాతవార్త :** పెదకాకాని మండలంలోని సిబార్ దంత వైద్య కళాశాల్లో "వరల్డ్ తలసేమియా డే" ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్





ఎస్.నాగలక్ష్మీ ప్రారంభించారు.కళాశాల డీన్ డాక్టర్ క్రిష్ణప్రసాద్,అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమోహన్,ప్రొఫెసర్ డాక్టర్ రేవతి,తొలుత కలెక్టర్ నాగలక్ష్మీకి సిబార్ దంత వైద్యకళాశాల్లోని పలు విభాగాలను చూపించి ప్రజలకు తక్కువ వైద్యఖర్చులతో అందిస్తున్న దంత సంబంధమైన వైద్య విధానాన్ని అత్యాధునిక ల్యాబ్ పరికరాలను వివరించారు.ప్రపంచ తలసేమియాడేను పురస్కరించుకొని కళాశాల్లోని 100మంది విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపకులు తలసేమియా రోగులకు రక్తాన్ని డొనేట్ చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అన్నారు.ఇందుకు కళాశాల విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపకులు రక్తదానానికి ముందుకు రావడం అభినందించదగ్గ విషయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద తలసేమియా రోగులకు ప్రతి నెల రూ.10వేల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థిని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేసి,ప్రశంసా పత్రాలను అందించారు.కార్యక్రమంలో ఇన్‌చార్జీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రావణబాబు, పెదకాకాని తహసీల్దార్ కృష్ణకాంత్,సిబార్ దంత వైద్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పల్నాడు యాదాద్రి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**గురజాల, మే 8 ప్రభాతవార్త:** పల్నాడు ప్రాంతంలోని జంగమహేశ్వరపురంలో గల పల్నాడు యాదాద్రి శ్రీభూ సమేత నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభించనున్నారు. తెల్లవారుజామున 5 గంటలకు అంకురార్పన, నరసింహ యాగం, ధ్వజారోహణ, తీర్థ ప్రసాద గోష్టి, 10వ తేదీన కళ్యాణం, మహా అన్న సంతర్పణ, సాయంత్రం 5 గంటలకు కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు, సహస్ర దీప అలంకరణ సేవ జరపనున్నారు. 11వ తేదీన నరసింహస్వామి యాగం, పూర్ణాహుతి, చక్రస్నానం, ద్వాదశ ప్రదిక్షణాలు, సాయంత్రం ఐదు గంటల నుంచి కాగడ ఖడ్గ సేవలతో విద్యుత్ దీపాలంకరణతో గ్రామోత్సవం, 17వ తేదీన పవళింపు సేవ, 25వ తేదీన 16 రోజుల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు వేణుగోపాలాచార్యులు తెలిపారు.

# అమరావతి వార్త

# దేశానికి రైతే వెన్నెముక

## రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత

### -ముగిసిన ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు

**పొన్నూరు, మే 8, ప్రభాతవార్త:** దేశానికి రైతే వెన్నెముక అని, అలాంటి రైతుల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని నింపేందుకు ఒంగోలు గిత్తల పోటీలు నిర్వహిస్తున్న ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదని రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి క్వారీ శ్రీ బాలకోటేశ్వరస్వామి ప్రాంగణంలో స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు గురువారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ తాను ఎడ్ల పోటీలు చూడడం మొదటి సారే అయినప్పటికీ తనకు ఎంతో ఉత్సాహాన్ని కలిగించిందన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆర్థికంగా పరిపుష్టి కల్గించేందుకు స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి సంగం డెయిరీని ఏర్పాటు చేయడం, దాన్ని వీరయ్య తనయుడు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి వ్యవసాయం ద్వారానే కాకుండా అనుబంధమైన పాడిపరిశ్రమను కూడా అభివృద్ధి చెందే విధంగా చేసిన ఘనత ధూళిపాళ్ళ కుటుంబానికే దక్కుతుందన్నారు. తండ్రి ఆశయాన్ని వార సత్వంగా తీసుకొని నరేంద్రకుమార్ ఈ ప్రాంత రైతులకు అండగా నిలిచారన్నారు. భారీ నీటి పారుదలశాఖామంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాడిపరిశ్రమను నిర్వీర్యం చేసిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం సంగం డెయిరీపై కక్ష కట్టి ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను ఇబ్బంది పెట్టినప్పటికీ ఆయన ఎక్కడా చెక్కుచెదరి ఆత్మవిశ్వాంతో, రైతుల అండదండలో ముందుకు సాగారన్నారు. ధూళిపాళ్ల చేసే ఏ పనిలోనైనా విశ్వసనీయత, కమిట్‌మెంట్ ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శలలో వాస్తవాలు లేవన్నారు. ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నిర్వహించిన ఈ ఎడ్ల పందాల పోటీలు ఎంతో ఆనందాన్నిచ్చాయన్నారు. ఈ పోటీలు చూస్తుంటే ఐపిఎల్ మ్యాచ్‌ను తలపించే విధంగా ఉన్నాయన్నారు. ఇక గెలుపొందిన గిత్తలకు అందించే పారితోషికం అయితే లెక్కలేనంత, వెలకట్టలేనంతగా ఉందన్నారు. రైతులకు అన్ని విధాలుగా మేలు చేసిన ఘనత చంద్రబాబునాయుడిదన్నారు. తిత్లీ తుఫాను వచ్చినప్పుడు చంద్రబాబునాయుడు హెక్టార్‌కు రూ.20వేలు ఇస్తే, ఆ తర్వాత వచ్చిన





జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇన్‌పుట్ సబ్సిడీ పెంచాల్సింది రూ.16వేలకు తగ్గించారన్నారు. జగన్‌రెడ్డిది మొత్తం రివర్స్ పాలన, రైతాంగాన్ని దగా, మోసం చేసిన ఘనత జగన్‌దన్నారు. రాష్ట్ర మైనార్టీ సలహాదారుడు, మాజీ మండల ఛైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ ఒంగోలు జాతి పశువులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలుగువారి సంస్కృతికి, సంప్రదాయాలకు అద్దంపట్టే ఒంగోలు జాతి పశువులను సంరక్షించుకోవాలన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగిన పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏడాది ఈ పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. రైతుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, పశు సంపద పట్ల రైతుల్లో ఉత్సాహాన్ని నింపాలన్నదే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రైతులకు మేలు చేసే ఎలాంటి కార్యక్రమమైనా నిర్వహించేందుకు వెనుకాడబోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**శావల్యాపురం,మే8,ప్రభాతవార్త:** మండలంలోని పోట్లూరు గ్రామంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా గురువారం ఘనంగా నిర్వహించారు. మహాగణపతి, వీరబ్రహ్మేంద్రస్వామి, శివలింగం, నందీశ్వర విగ్రహాలు, శిఖర కలశం, శిలా ధ్వజస_్తంభం ప్రతిష్టింపజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే



జీ.వీ ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి

నరసరావుపేట క్రైం, మే 8 ప్రభాతవార్త : మండలంలోని నల్లగార్లపాడు గ్రామానికి చెందిన 55 సంవత్సరాల గట్ల చిన్నమ్మ గురువారం పిడుగు పడి మృతి చెందారు. స్థానిక పాలపాడు రోడ్డులో పొలంలో ఉన్న ఆమె పై వర్షంతో పాటు పడిన పిడుగుపాటుతో అక్కడకక్కడేకనుమూసారు.



మృతిరాలికి భర్త అంకిరెడ్డి, ఒక కుమారుడు ఉన్నారు. స్థానికులు పోలీస్‌లకు సమాచారం అందించారు. అదే విధంగా శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి వెళ్లారు. జరిగిన సంఘటన గురించి వివరాలుస్థానికులు నుండి తెలుస ుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా వారికి తగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. చిన్నమ్మ మృతి పట్ల సంతాపం , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. రూరల్ సిఐ పి రామకృష్ణ వారి సిబ్బందితో అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

## పెదనందిపాడు మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రామాంజనేయులు

**పెదనందిపాడు మే 8 (ప్రభాతవార్త):** పెదనంది పాడు మండలం కట్రపాడు. నాగులపాడు .గ్రామాలలో గురువారం పత్తిపాడు శాసనసభ్యులు బి. రామాంజనేయులు.పల్లె పుష్కరిణి మరియు అమృత సరోవర్ కార్యక్రమంలో భాగంగా



త్రాగునీటి చెరువులు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. పెదనందిపాడు సచివాలయం 2. లో.మహిళలకు టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ను శాసనసభ్యులు రామాంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి శంకర్. పెదనందిపాడు ఎంపీడీవో లక్ష్మీదేవి .ఈవో పి ఆర్ డి వరూధిని. ఏపి ఓ సాంబశివరావు. టిడిపి నాయకులు రావి శివరామకృష్ణయ్య. జంపని హనుమంతరావు. దివి నాగరాజు. పలువురు కూటమి సభ్యులు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత వదంతులను వ్యాపింప చేస్తే కఠిన చర్యలు : బాపట్ల జిల్లా ఎస్పీ

**బాపట్ల,మే8,ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత రెచ్చగొట్టే వదంతులను వ్యాపింప చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఉన్న సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను, డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రెచ్చగొట్టే విధంగా వార్తలను సోషల్ మీడియా వేదికగా వ్యాపింప చేసే వారిని వేగవంతంగా గుర్తించాలని సోషల్ మీడియా సెల్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు.ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సామాజిక మాధ్యమాన్ని,గ్రూపులనుక్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేసే వారిని గుర్తించి వారి పూర్తి స్థాయి వివరాలను సేకరించి సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ



చేశారు. డీపీఓలో పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది యొక్క జీతభత్యాలు, టిఏలు, ఇంక్రిమెంట్ లు, ప్రమోషన్లు మొదలైన ఫైల్స్ సకాలంలో పూర్తి చేయాలన్నారు.సర్వీస్ బుక్కులు ఇతర అన్ని రకాల రిజిస్టర్స్ ని అప్ టు డేట్ గా ఉంచాలన్నారు. పోలీసు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు.ఇతర శాఖలకు సంబంధించిన రిప్లైలను త్వరితగతిన పంపించాలన్నారు.పోలీస్ సిబ్బందికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియా మాధ్యమాలపై సైబర్ సెల్, సోషల్ మీడియా పోలీసులతో నిరంతర నిఘా ఉంచామన్నారు.సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వదంతులు వ్యాపింప చేసినా, ఆడియో, వీడియోల రూపంలో సందేశాలను పోస్ట్ చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా అని నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే పోస్ట్ చేయాలని సూచించారు.ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్, నిర్వాహకులు వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. లేనియెడల గ్రూప్ అడ్మిన్లు, నిర్వహకులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జయ కుమార్, ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త:** పట్టణంలోని చీరాల రోడ్‌లోని 100 పడకల ఆసుపత్రిని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు, ప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులపై ఆసుపత్రి వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. రోగులతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది పనితీరుపై వారి వద్దనుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటికి అవసరమైన మందులను ఇప్పుడే అందు బాటులో ఉంచాలని వైద్యులను ఆదేశించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులపై ఎప్పటికప్పుడు సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యలు లేకుండా ప్రధాన వైద్యులు సమ న్వయం



చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి మెరుగైన సేవలు అందించాల్సిన భాద్యత వైద్యులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ లక్ష్మీకుమారి, అమృత, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, మారెళ్ల ఇందిర ఆసుపత్రి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్థులు సమస్యలను తెలియజేయండి : విజయవాడ కమీషనర్

**విజయవాడ కార్పొరేషన్,మే 8,ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏర్పడిన టౌన్ వెండింగ్ కమిటీలో వీధి వ్యాపారస్థులకు ఉంటే సమస్యలు ఈ కమిటీ ద్వారా తెలియపర్చాలని మున్సిపల్ కమీషనర్,టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో టౌన్ వెల్డింగ్ కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారస్థులకు ఐడి కార్డులు జారీ చేయాలని, వ్యాపారం చేసే ప్రతి వీధి వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ ఉండాలని చర్చించారు. వీధి వ్యాపారస్థులు మూడు జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని రెడ్ జోన్,గ్రీన్ జోన్,అండర్ జోన్ వంటి మూడు జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని అయితే రెడ్ జోన్,గ్రీన్ జోన్,అంబర్ జోన్‌లలో ఏయే ప్రాంతాలు రావాలో వాటిని ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ద్వారా అధికారులు పరిశీలించి కమిటీ ముందుకు నివేదిక సమర్పించాలని తెలిపారు. 2018లో చేసిన సర్వే ప్రకారం 17 వేల వీధి విక్రయదారులు ఉన్నారని, మళ్ళీ సర్వే చేసి ప్రస్తుతం ఉన్న వీధి విక్రయదారులను తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ వండర్స్ యాక్ట్ ప్రకారం వారికి విజయవాడ నగరపాలక సంస్థ తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా కమిటీ ద్వారా జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ శర్వాణి మూర్తి,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్న కుమార్,ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకట నారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ,అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు,లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ప్రియాంక,వీధి విక్రయదారులు మారుతీ రావు,శ్రీనివాస్, షబ్బీర్, బాలకృష్ణ, జగన్మోహన్, రత్న కుమారి,నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## యోగ నారసింహుడిగా భక్తులకు దర్శనమిచ్చిన భావదేవుడు

**పొన్నూరు, మే 8 ప్రభాతవార్త:** అతి పురాతనమైన దేవాలయాలలో ఒకటైన శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత కన్నుల పండువగా, వీనుల విందుగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు అయిన గురువారం ఉదయం స్వామి అమ్మ వార్లకు విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పెండ్లి కుమారున్ని చేశారు. సాయంత్రం విశేష హోమం, బలిహరణ, తీర్థగోష్టి జరిగిన తర్వాత స్వామివారు సింహ వాహనంపై యోగనారసింహుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా యాజ్ఞీకస్వామి ఎన్.ఎస్.కె.ఆర్. భట్టాచార్యులు (రాంబాబు) సింహ వాహన వైశిష్ట్యాన్ని వివరిస్తూ పరాక్రమానికి, వేగమునకు సింహం ప్రతీక. "మృగాణాంచ మృగేంద్రోహం" అని గీతాచార్యుడు చెప్పినట్లు జంతువులలో సింహం తానేనని సమస్త భూమండలాన్ని తన పరాక్రమముతో, కరుణా కటాక్ష వీక్షణాలతో దృష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేయగలవాడను నేనేనని స్వామివారు ఈ వాహనసేవ ద్వారా భక్తులకు తెలియజేశారు. దేవాలయాన్ని విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పొన్నూరు, చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందారు. అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్, తదితరులు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.



## కార్మికుల కుటుంబాలకు గుంటూరు నగర పాలక సంస్థ అండగా ఉంటుంది : మేయర్,కమిషనర్

**గుంటూరుకార్పొరేషన్,మే8,ప్రభాతవార్త:** కార్మికుల కుటుంబాలకు గుంటూరు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. ఇటీవల ప్రజారోగ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో



వెంటనే అందిచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల మరణించిన ప్రజారోగ్య విభాగ ఔట్సొర్సింగ్ కార్మికులు గోద్రుముచ్చు కొండమ్మ చనిపోగా ఆమె కుటుంబ సభ్యులు గోద్రుముచ్చు శ్రీనుకి ఎక్స్ గ్రేషియా రూ.5 లక్షలు, కోనా రమాదేవి చనిపోగా వారి కుటుంబ సభ్యులు నూకరాజుకు ఎక్స్ గ్రేషియాకి రూ.2 లక్షల చెక్ ను గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విధి విధులు నిర్వహిస్తున్న గోద్రుముచ్చు కొండమ్మ ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులకు 5 లక్షలు, మరియు రమాదేవి అనారోగ్య కారణాలతో మరణించగా, వారి కుటుంబ సభ్యులకు రు.2 లక్షల చెక్ ని అందించామని తెలిపారు. మట్టి ఖర్చులు రూ.15వేలను ఇప్పటికే ఇచ్చామని తెలిపారు. కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాలు, పి.ఎఫ్. కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబందిత విభాగాధిపతులను, సూపరింటెండెంట్లను ఆదేశించామని తెలిపారు.

## మెగా జాబ్‌మేళా పోస్టరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్,మే 8,ప్రభాతవార్త :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తుంది. ఇందులో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది.స్థానిక తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ ఆధ్వర్యంలో మే 14న జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్,కొత్తపేట రోడ్డు,భాస్కర్ థియేటర్ ఎదురు జరగబోయే ఉద్యోగమేళ పోస_్టర్ను కలెక్టర్ నాగలక్ష్మీ చాంబర్‌లో విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషిచేస్తుందని తెలిపారు.ఈ జాబ్ మేళాలో సుమారు 40కంపెనీలు పాల్గొంటున్నాయని 1200 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.కావున యువతీ యువకలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్ని ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాల్సిందిగాతెలిపారు.జిల్లా నైపుణ్యాబి .వృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి బిటెక్ చదువుకొన్న ప్రతి ఒక్కరూ పాలొ_్గన వచ్చున్నారు. కార్యక్రమంలో టెక్ మహేంద్రా, అమరరాజ,హెటెరో మందులు,మాస్టర్ మైండ్స్, ముత్తుట్ ఫైనాన్స్ తదితర కంపెనీలు హాజరవుతాయన్నారు.మరిన్ని వివరాలకు సంప్రదించాలి_్సన నంబర్లు బి.కీర్తి 7207194699, షేక్ రఫీ 8886065546, నరేష్ 98663 66187 .మరియు కంట్రోల్ రూమ్ నంబర్లు 99888 53335, 8712655686, 8790117279.. ఔత్సాహిక యువతీ యువకులు ముందుగా https://naipun yam.ap.gov.in/ అనే వెబ్‌సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని, అంతేకాకుండా జాబ్ డ్రైవ్ జరిగే ప్రదేశంలోకూడా స్పాట్‌రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం కలదని తెలియజేశారు..

# నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గుంటూరు కార్పొరేషన్,మే8,ప్రభాతవార్త:** గుంటూరు నగరం అమరావతి రాజధానిలో భాగంగా ఉన్నందున అందుకు తగ్గట్టుగా నగరంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని, గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో 91లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేయుటకు శంకుస్థాపన చేశామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 57వ డివిజన్ బసవతారక రామ నగర్ లో 39.80 లక్షల రూపాయలతో, 54వ డివిజన్ రాజేశ్వర రావు కాలనిలో 31.70 లక్షల రూపాయలతో 50వ డివిజన్ లోని మల్లిఖార్జునపేట 2వ లైన్ నందు 19.50 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు మరియు డ్రైన్లు నిర్మించుటకు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నజీర్ అహ్మద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కుల, మత మరియు పార్టీలకతీతంగా ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించుట చర్యలు తీసుకున్నా మన్నారు. దీనిలో భాగంగానే నేడు తూర్పు నియోజకవర్గ పరిధిలో స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలతో అవసరమైన ప్రాంతాలలో సి.సి రోడ్లు మరియు డ్రైన్లు నిర్మించుటకు శంకుస్థాపన చేశామన్నారు. గుంటూరు నగరం అమరావతి రాజధానిలో భాగంగా ఉన్నందున గుంటూరు నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారనితెలియచేశారు. గుంటూరు నగరాభివృద్ధికి ఎమ్మెల్యేలు, మరియు స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామని, స్థానిక కార్పొరేటర్ల అభిప్రాయాల మేరకు, వారు ప్రతిపాదించిన ప్రాంతాలలో ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేస్తున్నా మన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో శివారు కాలనీలలో నూతనంగా డ్రైన్లు, రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా తూర్పు నియోజకవర్గం త్రాగు నీటి, పారిశుధ్య సమస్యలు లేకుండా నగర పాలక సంస్థ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. సదరు కార్యక్రమంలో డిప్యుటి మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు పఠాన్ నూర్జహాన్, మల్లవరపు రమ్య, ఈరంటి వరప్రసాద్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యా కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

**నరసరావుపేట క్రైం, మే 8 ప్రభాతవార్త :** కరివిదుల సంపత్ రెడ్డి అనే వ్యక్తిని హత మర్చిన నిందితుడు తన్నీరు అంకమ్మరావుకు స్థానికన్యాయస్థానం 10 సంవత్సరాల యావజ్జీవ కారాగార శిక్షను, రూ.10వేల జరిమానా విధించింది. సంపత్ రెడ్డి 2023సంవత్సరం 5వనెల 8వతేదిన డ్యూటీ నిమిత్తం ఖరు చులకు ఇంటి నుండి రూ.3వేలు తీసుకుని వెళ్లాడు. 10వ తేదిన ఉదయం సంపత్‌రెడ్డి గాయాలతోచని పోయారు. దీనిపై మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు. నిందితున్ని కోర్టులో సాక్ష్యాలతో పోలీసులు ప్రవేశ పెట్టారు. న్యాయమూర్తి సత్యశ్రీ కేసు పరిశీలించి శిక్ష విధించారు. ప్రభుత్వ ప్లీడర్ దేశిరెడ్డిమల్లారెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. వన్ టౌన్ సిఐ విజయ చరణ్‌ను జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు ప్రత్యేకంగా ఈ కేసులో కృషి చేసినందుకు అభినందించారు.

## కేసుల దర్యాప్తులో ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ పై శిక్షణ

**నరసరావుపేట క్రైం, మే 8 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఎస్పీ కె శ్రీనివాసరావు పర్యవేక్షణలో వివిధకేసుల దర్యాప్తులో ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ పై పోలీస్



అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనేక మెళుకువలు తెలిపారు. నిపుణులు చేసిన సూచనలు ఉపయోగించి కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చన్నారు. కేసు దర్యాప్తులో క్షేత్ర స్థాయిలో భౌతిక, సాంకేతిక పరంగా సేకరించే ఆధారాలు ఏ విధంగా ఉండాలో తెలిపారు. గొలుసు పద్ధతిలో ఏ విధంగా కేసు సాక్ష్యం ఉండాలోపేర్కొన్నారు. దొంగతనం, హత్య, చైన్ స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాలు రవాణా వంటి నేరాలలో సీసీ టివి ఫుటేజీలు, ఆడియో రికార్డింగ్, ఫోటోలు వంటివి చట్ట బద్ధత ఉండేలా చూసుకోవాలన్నారు. ఫోరెన్సిక్ నిపుణులతో పాటు అధికారులు డి కాంచన గోదర, ఎల్ స్వాతి , సురేంద్రబాబు, రామకృష్ణలతో పాటు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మెగా కంటి వైద్యశిబిర పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి,



స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈనెల 29వ తేదినపట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుట్టినరోజును పురస్కరించుకొని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో నియోజకవర్గ పరిధిలోని కంటి బాధతో బాధపడే వారు ఎవరైనా ఈ ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవచ్చునని ప్రత్తిపాటి తెలిపారు. కంటికి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఈ శిబిరంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్యబృందం పరీక్షలు చేసి గుర్తించి, వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. శస్త్ర చికిత్సకు ఎంపిక చేసిన వారిని చిలకలూరిపేట నుంచి ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్‌లలో తీసుకొని వెళ్లి ఆపరేషన్ అనంతరం తిరిగి చిలకలూరిపేట తీసుకువస్తారని ఆయన వివరించారు. వారికి ఉచితంగా మందులతోపాటు కళ్లజోళ్లను కూడా అందచేయడం జరుగుతుంద న్నారు. దీనికి సంబందించి గోడ పత్రికలను ప్రత్తిపాటి పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో శిబిర నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు, నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, కెల్లంపల్లి అచ్చయ్య, ఉప్పుటూరి ప్రసాద్, మురకొండ మల్లిబాబు, మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మే 8 ప్రభాతవార్త:** పట్టణంలోని నందమూరి తారక రామారావు వ్యవసాయ మార్కెట్ వద్ద గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు తనిఖీ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆధ్వర్యాన త్వరలో జరగనున్న నియోజకవర్గస్థాయి గ్రీవెన్స్, రివ్యూ సమావేశం కొరకు పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల, ఆర్‌అండ్‌బి బంగ్లా, ఎన్టీఆర్ వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్ద స్థలాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై సంబంధిత అధికారులు దిశా నిర్దేశం చేశారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఆరోగ్యశిబిరం

**నరసరావుపేట, మే 8 ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రపంచ రెడ్‌క్రాస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు, అధ్యాపకులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా




ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్‌రెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు రాయల శ్రీనివాసరావు, డాక్టర్ సృజన, బత్తుల మురళి, కె.గుప్తా, జి మురళి కృష్ణ, డాక్టర్ రహంతుల్లా, సంస్థల ప్రిన్సిపాల్స్ ఓగూరి నాగేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, కళాశాల డైరెక్టర్స్ రామ కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, అచ్యుతరావు పాల్గొని సేవలందించారు. విద్యార్థులకు, సిబ్బందికి చెవి, ముక్కు,పళ్లు, కళ్లు పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు కార్యక్రమంలో రక్తదానం నిర్వహించారు. రెడ్‌క్రాస్ ఫౌండర్ హెన్రీ డ్యూనెంట్ పుట్టిన రోజు సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి నగరోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేటటౌన్,మే8,ప్రభాతవార్త:** పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ధర్మసంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి



సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి అమ్మవారి నగరోత్సవాన్ని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అమ్మవారి దేవాలయం వద్ద ప్రారంభించారు. అమ్మవారికి ఉదయం 102మంది మహిళలు 102 బిందెలతో ఓంకార తీర్థం నుంచి నీరు తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం విద్యుత్ దీపకాంతులతో, మేళతాళాలతో ప్రత్యేక వాహనంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి పురవీదులలో ప్రదర్శనగా భక్తుల దర్శనార్థం తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వందలాది మంది మహిళలు అమ్మవారి వాహనం ముందు బిందెలతో వారు పోస్తూ పట్టణమంతా నగరోత్సవంలో పాల్గొన్నారు. సత్తెనపల్లి వాసవీ వీరంగ సమాజం వారిచే అద్భుతమైన విన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మసంఘం అధ్యక్షుడు పసుమర్తి వెంకట సూర్యప్రకాశం రావు, ధర్మసంఘం గౌరవాధ్యక్షుడు గుర్రం సాంబశివరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు కొత్త కోటేశ్వరరావు, రాచుమల్లు సూర్యారావు, బి కోటేశ్వరరావు, తవ్వా నాగమల్లేశ్వరరావు, ఐతా ప్రసాద్, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, అమరా రమాదేవి, అర్వపల్లి సత్యనారాయణ, దామిశెట్టి నాగేంద్రం, దామిశెట్టి హేమలత, బచ్చు ఓంకారదేవి, కూనల ప్రమీల, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, మద్ది గురునాధం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో క్యూలో ఉండే పని లేదు : సూపరింటెండెంట్ చారి

### - ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్‌పై ప్రజలకు అవగాహన

**మాచర్ల, మే 8 ప్రభాతవార్త:** మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు క్యూలో నిలబడే అవసరం లేకుండా ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ చేపట్టినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ కె.పి.చారి అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ కార్యక్రమంపై రోగులకు, ప్రజలకు అవగాహన



సదస్సు నిర్వహించారు. రోగులు ఓపీ నమోదు చేసుకునేందుకు ఆసుపత్రిలో క్యూఆర్ కోడ్ ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. దీని ద్వారా క్యూలో నిలబడే పని ఉండదన్నారు. పేషెంట్ వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచడం ద్వారా ఎన్నిసార్లు ఆసుపత్రికి వచ్చారో, ఎన్ని రకాల జబ్బులున్నాయో తెలుసుకోవచ్చన్నారు. హెల్త్ రికార్డు ఆ వ్యక్తి చనిపోయే వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో హెల్త్ రికార్డు నమోదు కోసం ఆధార్‌కార్డు, ఫోన్ నంబరు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నంబరు ఉంటే సరిపోతుందన్నారు. ప్రజలు దీనిపై అవగాహన కలిగి ఉంటే క్యూలో ఎక్కువ సమయం నిలబడకుండా త్వరితిగతిన డాక్టర్‌ను సంప్రదించి వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, రోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంఘాల ఆందోళన

### -ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

**నరసరావుపేట, మే 8 ప్రభాతవార్త :** పట్టణంలో గురువారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఏపియుడబ్ల్యూజే, పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్‌లతో పాటు ప్రజా సంఘాలు పిడియం, కుల నిర్మూలన పోరాట సమితి, ఎస్‌సి సంఘాల నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. కార్యక్రమానికి జర్నలిస్ట్ సంఘాల నాయకులు సాక్షి రమణారెడ్డి, వార్త జగన్ మోహన్‌రెడ్డి, లవ్




కుమార్‌రెడ్డిలతో పాటు నల్లపాటి రామారావు, వై వెంకటేశ్వరరావు, బాదుగున్నల శ్రీను, కంబాల ఏడుకొండలు, కె.కృష్ణా, గోదా రమేష్‌లు మాట్లాడారు. ప్రముఖ దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై పోలీస్‌లు దాడి చేయటాన్ని వారు ఖండించారు. ఇష్టనుసారంగా కనీసం సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలునిర్వహించి ఎడిటర్ కుటుంబ సభ్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించటం దారుణమన్నారు. ప్రభుత్వం అధికారుల పై చర్యలు తీసుకోవాలని, న్యాయస్థానం ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించి తగిన ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. పోలీస్ చర్యలకు వ్యతిరేకంగా నినదాలు చేసారు.

## నాటుసారా నిర్మూలనే ధ్యేయం: అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్‌రెడ్డి

**మాచర్ల, మే 8 ప్రభాతవార్త:** ప్రభుత్వం నాటుసారా నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుంటూరు అసిస్టెంట్ కమిషనర్ ఎం.రవికుమార్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.సూర్యనారాయణలు అన్నారు. గురువవారం మాచర్లలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా



అధికారులతో సమీక్ష నిర్వహించారు. రికార్డులు పరిశీలిచారు. నవోదయం 2.0లో భాగంగా వీలైనంత త్వరగా సారారహిత గ్రామాలుగా చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయి, మండల స్థాయి కమిటీల ద్వారా గ్రామాలన్నీ సారా రహిత గ్రామాలుగా చేయాలన్నారు. దుర్గి, మాచర్ల, వెల్దుర్తి మండలాలను ఈ నెలాఖరు కల్లా సారారహిత మండలాలుగా రూపుదిద్దుకునేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్‌వీ రమణ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకవి రవీంద్రుని సాహిత్యాన్ని నేటితరం అధ్యాయనం చేయాలి

**గుంటూరు కల్చరల్,మే 8,ప్రభాతవార్త :** రవీంద్రనాథ ఠాగూర్ సాహిత్యాన్ని,ఆ సాహిత్యం ఇచ్చే సంస్కారాన్ని తెలుసుకోవడం ఇప్పటి తరానికి ఎంతైనా అవసరం ఉందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి కార్యక్రమంలో అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. స్థానిక అరండల్‌పేటలోని 10/4చివర గల డొంకరోడ్డు కూడలి వద్ద నున్న విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహం వద్ద జయ ంతి కార్యక్రమం జరిగింది. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తన సాహిత్యతం ద్వారా ఠాగూర్ ఈ దేశంలో కుల,మత,వర్గాలకు అతీతంగా మానవుడు తయారు కావాలని అభిలషించాడన్నారు. విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివం మాట్లాడుతూ రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండి పోక బాలల హృదయాలను వికసింపచేయడానికి ప్రాచీన గురుకులాల తరహాలో శాంతినికేతన్ ఏర్పరచి ఆ తర్వాత విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడన్నారు. ప్రపంచ సాహిత్యంలో గొప్పదైన గీతాంజలి,మన జాతీయగీతం జనగణమణ రవీంద్రనాథ్ ఠాగూర్‌వేనని అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నరసింహారావు,జనర్ధాన్‌రావు,పీటర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ అద్భుతం

**గుంటూరు కల్చరల్,మే 8,ప్రభాతవార్త :** పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం అదు భ్తమైన విషయమని దీన్ని దేశ ప్రజలందరూ హర్షిస్తున్నారని అవగాహన సంస్థ సమావేశం ఆపరేషన్ సింధూర్ ని స్వాగతించింది. గురువారం సంస్థ కార్యాలయంలో ఆపరేషన్ సింధూర్ పట్ల హర్షం వెలిబుచ్చుతూ పాల్గొన్న సైనికులను అభినందిస్తూ సంస్థ సభ్యులు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి న్యాయవాది ఏ.హరి మాట్లాడుతూ పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పాకిస్థాన్‌లోనూ ఉగ్రవాద శిబిరాలను వాటి మౌలిక




సదుపాయాలను దెబ్బతీసే లక్ష్యంతో సాయుధ బలగాలు నిర్వహించిన ఆపరేషన్ దేశప్రజల్లో స్ఫూర్తి నింపిందన్నారు. విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో జగడాల మారి పాకిస్థాన్‌కు దానికీలు బొమ్మలైన ఉగ్రమూకలకు ఈ ఆపరేషన్ సింధూర్‌తో భారత్ విషయం తెలిసొచ్చి ఉండాలన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,సంస్థ సభ్యులు జనార్ధనరావు,తదితరులు ప్రసంగించారు.

## సర్వసభ్య సమావేశానికి వైకాపా ఎంపీటీసీలు డుమ్మా

### మొక్కుబడిగా సమావేశాన్ని నిర్వహించిన అధికారులు


**కారంపూడి, మే 8 ప్రభాతవార్త:** కారంపూడి మండల సర్వసభ్య సమావేశం గురువారం అధికారులు నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించాల్సిన ఎంపీపీ మేకల శారద సమావేశానికి గైర్హాజరవడం విశేషం. అంతేకాకుండా ఎంపీపీతోపాటు మరికొందరు ఎంపీటీసీలు కూడా సమావేశానికి డుమ్మా కొట్టారు. గతంలో జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో కారంపూడి మండలానికి సంబంధించి 15 ఎంపీటీసీలకుగాను 15 వైకాపా అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒప్పిచర్ల, పేటసన్నెగండ్ల సంబంధించి గాడిపత్రి రమాదేవి, ఒప్పిచర్లకు చెందిన మరో ఎంపీటీసీ తెదేపాలో చేరారు. మొత్తం 15 మంది ఎంపీటీసీలకు గాను వేపకంపల్లి ఎంపీటీసీ కోకా అక్కమ్మ అనారోగ్య కారణాలతో మరణించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అయిదుగురు ఎంపీటీసీలు హాజరయ్యారని దీంతో కోరం కావడంతో సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఒప్పిచర్ల 1, 2 ఎంపీటీసీలు, పేటసన్నెగండ్ల గాడిపత్రి రమాదేవి, గాదెవారిపల్లె ఎంపీటీసీ సైదారెడ్డి, చినగార్లపాడు ఎంపీటీసీలు సమావేశానికి హాజరైనట్లు ఎంపీడీఓ గంటా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా మెజార్టీ ఎంపీటీసీలు సమావేశానికి గైర్హాజరయ్యారు.




ఈ సందర్భంగా కొందరు ఎంపీటీసీలను సమా వేశానికి ఎందుకు రాలేదని విలేకరులు వివరణ కోరగా వచ్చినా ఉపయోగం ఏముంది, తమ సమస్యలు పట్టించుకునే వారే లేరని, అంతేకాకుండా మండలంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి మండల పరిషత్ అధికారులు బిల్లుల చెల్లింపులో జాప్యం వహిస్తున్నారని, కనీసం ఎంపీటీసీలకు గౌరవ వేతనం కూడా అందించడం లేదని పలువురు ఎంపీటీసీలు వాపోతున్నారు. గౌరవ వేతనానికి సంబంధించి ఎంపీటీసీలు ఎన్నోసార్లు ఎంపీడీఓను అడిగినప్పటికీ జమ చేశామని చెప్తున్నారే తప్ప ఎంపీటీసీల ఖాతాలో జమ కావడం లేదన్నారు. పక్క మండలాల్లో ఎంపీటీసీల ఖాతాలో జమ అవుతుంటే కారంపూడి మండలంలో మాత్రం 16 నెలల నుంచి గౌరవ వేతనం బిల్లు పెండింగ్‌లో ఉన్నాయని పలువురు ఎంపీటీసీలు తెలుపుతున్నారు. ఏది ఏమైనా అధికారులు ఎంపీటీసీల మధ్య సమన్వయ లోపంతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు ఎంపీటీసీలు హాజరు కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజా సమస్యలపై దృష్టిసారించి మండల అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై హర్షం

**గుంటూరు విద్య,మే 8,ప్రభాతవార్త :** పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూరం విజయవంతం కావడంపై స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు



ఏసుబాబు మాదిగ హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు గుంటూరు జిల్లా కార్యాలయం ఎదుట హర్షద్వానాలు వ్యక్తంచేసి ఆనందోత్సవాలు పంచుకున్నారు. పహాల్గాంలో భారత మహిళల సింధూరాన్ని చెరిపేసిన ముష్కరులను అంతం చేసి,భారత్ తన ఆయుద సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. కేవలం 25నిమిషాల్లోనే 24అత్యాధునిక క్షిపణులను ప్రయోగించి పొరుగుదేశం శత్రుదేశం అయిన సాధారణ పౌరులకు ఏమాత్రం నష్టంలేని విధంగా,భారత్ ఆపరేష్ సిందూర్‌ను ముగించడం ఎంతైనా హర్షనీయమని పేర్కొన్నారు. మనకోసం సరిహద్దుల్లో యుద్ధంచేస్తున్న సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ కి స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ తోపాటు కార్యకర్తలు,జిల్లా నాయకులు తదితరులు విజయవందనాలు తెలిపారు.

## తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి మా భూమిని ఆక్రమించారు మాకు న్యాయం చేయండి


**మంగళగిరి, మే 8, ప్రభాత వార్త :** తమ పేరుపై ఉన్న పొలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించడమే కాకుండా అదేమని అడిగితే దాడులకు దిగుతున్నారని నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ఏటూరు గ్రామానికి చెందిన పలువురు వాపోయారు. ఈ మేరకు వారు




గురువారం ఉదయం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరణం శ్రీనివాస్ అనే వ్యక్తి మాట్లాడుతూ, తన తండ్రి చిన్నయ్య కు 231 సర్వే నంబర్ నందు సుమారు ఎకరం ఎనభైన్నర సెంట్లు, సర్వేనెంబర్ 230/2 లో ఎకరం 40 సెంట్లు పొలం ఉందని అన్నారు. సదరు ఆస్తి తన తండ్రి మరణానంతరం తనకు సంక్రమించిందని తెలిపారు. సదరు పొలాన్ని అదే ప్రాంతానికి చెందిన పలువురు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించారని ఆరోపించారు..తమ పొలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేశామని అయినా పట్టించుకోవడంలేదని తమకు న్యాయం చేయాలని కోరారు. కొప్పురావూరు సూర్యలక్ష్మి అనే మహిళ మాట్లాడుతూ, తన పేరుపై ఏటూరు గ్రామంలో ఎకరం 2 సెంట్లు భూమి ఉందని తెలిపారు. ఈ భూమిని కొందరు ఆక్రమించడమే కాకుండా తన పొలంలోకి వచ్చి తనపై దాడికి దిగారని వాపోయారు. పలు మార్లు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని అయితే సమస్య పరిష్కారం కాకుండానే పరిష్కారం అయినట్లుగా సందేశం వచ్చిందని తెలిపారు. విచారించి తమ సమస్యను పరిష్కరిం చి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు చొరవచూపి తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. కరణం భారతి, నవనీతం ఉదయలక్ష్మి, కృష్ణవంశీ, లక్ష్మి, తదితరులు పాల్గొనగా, వారి వెంట జనసేన పార్టీ నాయకులు వరి మహేష్ ఉన్నారు.

## పంట సాగు హక్కు పత్రం పై అవగాహన

**పిట్టలవానిపాలెం,మే08,ప్రభాతవార్త:** పంట సాగు దారుల హక్కు పత్రాల వలన రైతులకు కలుగు లాభాల గురించి అవగాహన కల్పించడం



జరిగిందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద అన్నారు. మండల పరిధిలోని కోమలి మరియు సంగుపాలెం కోడూరు రైతు సేవ కేంద్రం పరిధిలో గురువారం పంట సాగుదారుల హక్కు పత్రాల పై అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మరియు రెవిన్యూ శాఖ సమన్వయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిట్టలవానిపాలెం మండల తహసిల్దార్ మెహర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రాల వలన రైతులకు చేకూరు లాభాలు, పంటల భీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం, వ్యవసాయ రుణాలు తదితర ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద్, ఆర్ఐ శ్రీనివాసరావు, కోమలి గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సుదర్శనరావు, వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## అమేజాన్ ఫ్రెష్‌తో వేసవి భాస్కెట్ నింపండి

**విజయవాడ, మే 8, ప్రభాతవార్త :** అమేజాన్ ఫ్రెష్‌యొక్క రసభరితమైన తోటల నుండి తాజాగా వచ్చిన మామిడి పండ్లు, మీరు మెచ్చిన స్నాక్స్‌తో ఈ వేసవిలో మీ బాస్కెట్‌లు నింపుకోవాలని అమేజాన్‌ఫ్రెష్ ప్రతినిధులు తెలిపారు. అత్యుత్తమ సీజనల్ సేవింగ్స్‌ను మీ ఇంటిగుమ్మం వద్దనే అందుకోవాలన్నారు. 2 గంటల్లో డెలివరీ ఇస్తామన్నారు. ప్రతి శుక్ర, శని, ఆది వారాల్లో కస్టమర్లు గొప్ప డీల్స్‌ను, వాల్యూ ఆఫర్లను అందుకోవాలన్నారు.

## టైటాన్ వరల్డ్ స్టోర్లలో పరిమళ తయారీ

**విజయవాడ, మే 8, ప్రభాతవార్త :** మాతృదినోత్సవం సందర్భంగా భారతదేశవ్యాప్తంగా 163కి పైగా టైటాన్ వరల్డ్ స్టోర్లలో మే 10, 11 తేదీల్లో ప్రత్యేకమైన పరిమళ తయారీ చేపడతామని టైటాన్ కంపెనీ లిమిటెడ్, వాచెస్ అండ్ వేరబుల్ వైస్ ప్రెసిడెంట్, ఛీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ రాహుల్ శుక్లా తెలిపారు. ఈ ప్రత్యేక పరిమళాలతో తమ ముఖ్య సంబంధాలను వేడుక జరుపుకోడానికి భారతీయులు తమ తల్లితో చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించడంతో తమ స్టోర్లలోపల సాంప్రదాయ షాపింగ్‌కు ఆకర్షణీయమైన అనుభవాన్నందిస్తాయన్నారు.

## ఈశనివారం జీతెలుగులో రాబిన్‌హుడ్

**విజయవాడ, మే 8, ప్రభాతవార్త :** ఈ శనివారం సాయంత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా రాబిన్ హుడ్ మూవీని సాయంత్రం 6గంటలకు ప్రసారం చేస్తామని జి తెలుగు ప్రతినిధులు తెలిపారు. డ్రామా జూనియర్స్ 8లో ఈ వారం మాతృదినోత్సవం ప్రత్యేక ఎపిసోడ్ రాత్రి 9 గంటలకు, జీతెలుగు సూపర్ సీరియల్ చాంపియన్‌షిప్ ఫినాలే ఆదివారం రాత్రి 9గంటలకు, కొత్త సీరియల్ ఘరానా మొగుడు మే 12న మధ్యాహ్నం 3 గంటలకు ప్రేక్షకులు వీక్షించాలన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం : రైతు సదస్సులో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్ధిక పరిస్ధితి, ప్రభుత్వ శ్రమను దృష్టిలో పెట్టుకొని, అధికార యంత్రాంగం ఉన్నంతలో ప్రజలకు మంచి చేస్తుందని, కష్టాలు, సమస్యలు ఉన్నప్పటికి వాటిని అధిగమిస్తూనే ప్రభుత్వ పధకాలు, విధానలపై వివిధ శాఖల అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం రాష్ట్ర పశువైద్యవిభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశుగ్రాస పంపిణీని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాడి పశువుల, పెంపకానికి అందించే ప్రోత్సాహకాలు, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



**చంద్రబాబు కష్టాన్ని, ఆలోచనల్ని ప్రజలు గుర్తించాలి :** నెలరోజుల వ్యవధిలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించబోతుందని ప్రత్తిపాటి అన్నారు. సూపర్-6 అమలులో బాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, త్వరలోనే తల్లికి వందనం పథకం ప్రభుత్వం ఆచరణలో పెట్టనుందని అన్నారు. పోలవరం, అమరావతిని పూర్తిచేయడమే లక్ష్యంగా చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన ఆలోచనలు, కష్టాన్ని ప్రజలు కూడా గుర్తించాలని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు, మార్పులతో అంతిమంగా మేలే కలుగుతుంది తప్ప ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రత్తిపాటి తెలిపారు.త్వరగానే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టుల భర్తికి చర్యలు తీసుకున్నారన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేయడానికి కూటమి ప్రభుత్వానికి ఎక్కువ సమయం పడుతోందని ప్రజలు కూడా ఈ వాస్తవాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి తెలిపారు.

**మరలా జగన్ ప్రభుత్వం వచ్చి ఉంటే ప్రజల ఆస్తులు, భూములు కోల్పోయేవారు.**

కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ ప్రశాంతంగా సంతోషంగా జీవిస్తున్నామనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని, మరలా జగన్ ప్రభుత్వం వచ్చి ఉంటే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలై ఉంటే ప్రజలు వారి భుములు, ఆస్తులు అన్నీ కోల్పోయి కట్టుబట్టలతో రాష్ట్రం విడిచి పోవలసి వచ్చేదని ప్రత్తిపాటి తెలిపారు. రాత్రికి రాత్రే ఏమీజరగడం లేదనే అసంతృప్తిని విడనాడి, చంద్రబాబు పాలనలో అందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామనే నిజాన్ని తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వం కొన్ని పంచాయితీలను ఇష్టానుసారం మున్సిపాలిటీలలో కలిపిందని, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా కోర్టుల నిబంధనలు కాదని ఇష్టమొచ్చినట్లు వ్యవహరించారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. బైపాస్ నిర్మాణానికి భూములిచ్చి తక్కువ నష్టపరిహారం పొందిన రైతులకు ప్రభుత్వం నుంచి త్వరలోనే న్యాయమైన పరిహారం అందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. సమస్యను కలెక్టర్ ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పశువైద్యాధికారులు, కాంతారావు, ఏడిలు శ్రీనివాసరావు, డాక్టర్ రాధాకృష్ణ, యంపిడిఓ శ్రీనివాసరావు, మరియు సిబ్బంది, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, జాలాది సుబ్బారావు, భాషా, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలి

**బాపట్ల,మే08,ప్రభాతవార్త:** పదవ తరగతి పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను మరియు ఒకేషనల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు.గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతాయన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12.45 నిమిషాల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలను 19 సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షకు 3202 మంది విద్యార్థులు హాజర వుతున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఒకేషనల్ ఈనెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరుగుతాయన్నారు.పదో తరగతి ఒకేషనల్ పరీక్షలను 7 సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు, ఈ పరీక్షకు 873 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ (ఒకేషనల్ ) పరీక్షలను 3 సెంటర్లలో నిర్వహి స్తున్నట్లు, 1184 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవు తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని, పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండేటట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా అన్ని పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్న పత్రాలను జాగ్రత్తపరచడంలో గాని, పరీక్షా తేదీలలో వాటిని పరీక్షా కేంద్రాలకు పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే కేంద్రాలకు ఆర్టీసీ అధికారులు బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఏఎన్ఎం లను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్తు ఉండేటట్లు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. విద్యార్థులకు త్రాగేందుకు మంచినీరు అందుబాటులో ఉంచి పరిసరా లు శుభ్రంగా ఉండేట ట్లు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.



# సైకిల్ యాత్రికునిని అభినందించిన ఎమ్మెల్యే నసీర్

## ప్రపంచ శాంతి కోరుతూ పశ్చిమ బెంగాల్ నుండి శ్రీలంక వరకు యాత్ర

**గుంటూరుతూర్పు,మే8,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, ప్రపంచ శాంతి, ప్లాస్టిక్ నియంత్రణ, రక్తదానం, ఆరోగ్యం తదితర



నినాదాలతో పశ్చిమబెంగాల్ కు చెందిన యువకుడు చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం గుంటూరు చేరుకుంది. పశ్చిమ బెంగాల్ నుంచి శ్రీలంక వరకు చేపట్టిన సైకిల్ యాత్ర చేపట్టిన యాత్రకుడు ప్రశాంత్ జిత్ దాస్ కు గురువారం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి, రక్తదానంపై అవగాహనతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ యాత్ర చేపట్టడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి యాత్రల ద్వారా ప్రజల్లో చైతన్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సైకిల్ యాత్రికునికి ఎమ్మెల్యే నసీర్ ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించారు. సైకిల్ యాత్రి కుడు ప్రశాంజిత్ దాస్ మాట్లాడుతూ తనది పశ్చిమబెంగాల్ రాష్ట్రం మూసిరాబాద్ అని చెప్పారు. జనవరి 2025న పశ్చిమబెంగాల్ లో సైకిల్ యాత్ర ప్రారంభించానన్నారు. బీటె క్ పూర్తిచేసిన తాను పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రజలను, విద్యార్థు లను చైతన్యవంతం చేస్తున్నట్లు చెప్పాడు. రోజుకు 60 కిలో మీటర్లు సైకిల్ తొక్కుతూ పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిస్సా మీదుగా ఆంధ్రప్రదేశ్ లోకి ప్రవేశించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజల ఆదరణ బాగుందని, ఎక్కడికక్కడ వసతి ఏర్పాట్లతో సహకరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

# ఈదురుగాలుల వల్ల విద్యుత్తు శాఖకు రూ.2లక్షలు నష్టం

**యడ్లపాడు, మే 8, ప్రభాతవార్త :** మండల పరిధిలో వివిధ గ్రామాలలో బుధవారం రోజు పడిన భారీ వర్షం మరియు ఈదురు గాలులకు విద్యుత్ శాఖకు సుమారు రెండు లక్షల రూపాయల అస్తి నష్టం వాటిల్లిందని విద్యుత్ ఎఈ జెర్సీ జయకర్ తెలిపారు. ఈ సంబర్భంగా వారు వివరిస్తూ 15వరకు విద్యుత్ స్ధంబాలు, కండక్టర్స్, వైర్లు, కాసారాలు వంటివి దెబ్బతిన్నాయని, వాటిని వెంటనే మార్పులు చేయటం జరిగిందని తెలిపారు.



# పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవం

చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త: పట్టణంలోని గడియారస్దంభం సెంటర్ వద్ద ఉన్న జంపని భాస్కరరావు కార్యాలయంలో గురువారం



సాయంత్రం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ వ్యవస్ధాపకులు హెన్రీడ్యూనాంట్ చిత్రపటానికి రెడ్ క్రాస్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్దానిక రెడ్‌క్రాస్ కార్యదర్శి జంపని భాస్కరరావు మాట్లాడుతూ సేవయే పరమావధిగా ఈ సంస్దను స్దాపించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్తులను, అన్నార్తులను, అంగ వైకల్యులకు, దిక్కులేని వృద్దులకు అండగా రెడ్‌క్రాస్ నిలుస్తుందని తెలిపారు. అదేవిధంగా కరువు కాటకాలలో ప్రజలకు కావలసిన ఆహార పదార్ధలను రెడ్‌క్రాస్ సంస్ద అందిస్తుందన్నారు. రక్తనిధిని ఏర్పాటుచేసి, ప్రమాదాలలో ప్రాణాపాయ స్దితిలో ఉన్నవారికి ఈ సంస్ద రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడటంలో ముందంజలో ఉందన్నారు. అదేవిధంగా నేత్రనిధిని స్దాపించి అంధులకు వెలుగును ప్రసాదిస్తుందన్నారు. యుద్దంలో గాయపడిన వారికి, వరదల కారణంగా విధివంచితులైన వారికి, భూకంపాలలో చిక్కుకున్న వారికి, అగ్నిప్రమాదాలలో అల్లాడే వారికి అండగా రెడ్‌క్రాస్ నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ పల్నాడుజిల్లా కార్యదర్శి డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్, సభ్యులు కారుమంచి శివరావు, రమేష్‌బాబు, గోగినేని నాగేశ్వరరావు, జి పెంచలయ్య, టి సుబ్బారావు, ఎస్యం ఉమర్, మేకపోతుల కృష్ణ, దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో పేదలకు అన్నదానం, మిఠాయిలు పంపిణీ చేశారు.

# వివిధ దశలలో ఉన్న గృహ నిర్మాణాలు సత్వరమే పూర్తికావాలి

**యడ్లపాడు, మే 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వివిధ ధశలలో నిల్చిపోయిన గృహలు వెంటనే ప్రారంభించి పూర్తి



చేయవల్సిన అవసరం ఉందని హౌసింగ్ ఈఈ శివ లింగం, ఎంపీడివో హేమలతాదేవి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడివో అధ్యక్షతన సచివాలయాల టెక్నికల్ అసిస్టేంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ శివలింగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ 2025 డిసెంబర్ మాసం నాటికి ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ గృహాలు మొత్తం పూర్తిచేయవల్సి ఉంటుందని, గతంలో మండలంలో సుమారు 60మంది లబ్దిదారులకు 15.55లక్షల గృహ నిర్మాణాలకు వివిధ దశలలో అడ్వాన్స్ ఇవ్వటం జరిగిందని, మిగిలిన పని పూర్తిచేసిన వెంటనే తదుపరి నగదు జమఅతుందని, కొత్తగావచ్చే పిఎమ్‌వైజె 2.0ప్రకారం పాత స్కీములకు పరిమిత కాలం కేటాయించారిని తెలిపారు. వెంటనే పెండింగ్ పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎఈ షేక్ గౌస్‌బాషా, టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో టిఫిన్, తోపుడు బండ్లు పంపిణీ

**మంగళగిరి, మే 8, ప్రభాతవార్త :** ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ మంగళగిరి పట్టణ చిరువ్యాపారులకు చేయూత నందించారు. మంగళగిరి పట్టణానికి చెందిన చాగల అక్కమ్మకు తోపుడు బండి, కోలా నాగేశ్వరరావుకు టిఫిన్ బండిని మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో గురువారం అందజేశారు. అద్దె బండ్లు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని, తమకు బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్ ని కోరగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా బళ్లను అందజేయించారు. టిఫిన్, తోపుడు బండ్లు ఉచితంగా ఇచ్చి మా కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ ఎంతో మేలు చేశారని లబ్ధిదారులు కృతజ్ఞులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు మాట్లాడుతూ చాలీ చాలని సంపాదతో అద్దె భారంతో ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులకు సాయం చేయాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ గత ఐదు సంవత్సరాలుగా వారికి అవసరమైన వివిధ రకాల బండ్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ అన్ని రకాలుగా అండగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ బలిజి సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, జొన్నాదుల రామాంజనేయులు, నల్లగొర్ల శివరామకృష్ణ, పిప్పళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నీలగంగవరం తెదేపా అధ్యక్షునిగా రావుల చిన్న వెంకటేశ్వరు

**వినుకొండ,మే8,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా



మండలంలోని నీలగంగవరం గ్రామం అధ్యక్షునిగా రావుల చిన్న వెంకటేశ్వర్లును ఎన్ను కున్నారు. గ్రామ తెలుగు యువత అధ్యక్షునిగా ముత్తినేని సూరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా వినుకొండ మండ లం డిసి ఛైర్మన్, తెదేపా సీనియర్ నాయకులు ముత్తినేని ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, నాయకు లు ముత్తినేని యశోద, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనవాణిలో పాల్గొన్న లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రమణారావు

**వినుకొండ,మే8,ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన రాష్ట్ర కార్యాలయం నందు చేపట్టిన జనవాణి కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం నుంచి జనసేన జిల్లా లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రమణారావు గురువారం పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. జనసేన ప్రజల పక్షాన పోరాడుతుందని సమస్యలన్నింటిని పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తుందని రమణారావు తెలియజేశారు.

# రైతు బజార్‌లో మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా వర్తకులకు, వినియోగదారులకు అవగాహన

చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త: పట్టణం లోని రైతు బజార్‌లో గురువారం ప్రపంచ మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా లీగల్ మెట్రాలజీ పల్నాడు శాఖ ఆధ్వర్యంలో



వర్తకులకు, వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శంకరరావు పాల్గొని మాట్లాడుతూ కూరగాయలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసినప్పుడు వారికి ఖచ్చితమైన తూకం ప్రకారం విక్రయించాలని వర్తకులకు సూచించారు. అదేవిధంగా వారు వినియోగిస్తున్న కాటాలను ప్రతి సంవత్సరం లీగల్ మెట్రాలజీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న స్టాంపింగ్‌కు పంపించి సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. జిల్లా విజిలెన్స్ కమిటి సభ్యులు పిల్లి యజ్ఞనారాయణ మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన తూకం అడిగే హక్కు వినియోగదారుడికి ఉందని, తూకాలలో తక్కువ గనుక ఉంటే సంబందిత అధికారులకు గానీ, రైతు బజార్ ఎస్టేట్ మేనేజర్, వినియోగదారుల సంఘం వారికి పిర్యాదు చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారులు హక్కుల పరిరక్షణ పోరం ఇన్‌చార్జి మురికిపూడి ప్రసాద్, సహాయ కార్యదర్శి బేబి విక్రం, రైతు బజార్ ఎస్టేట్ మేనేజర్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# గుంటి ఆంజనేయస్వామి దేవస్థానం నూతన ఛైర్మన్‌గా గజవల్లి నాగపవన్‌కుమాం

**వినుకొండ,మే8,ప్రభాతవార్త:** పట్టణంలోని వెల్లటూరు రోడ్డు నందు గల శ్రీ గుంటి ఆంజనేయస్వామి దేవస్థానం నూతన ఛైర్మన్‌గా ప్రముఖ సంఘసేవకులు గజవల్లి నాగపవన్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు నాగపవన్ కుమార్‌ను అభినందించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, వాసవిక్లబ్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. దేవస్థానం అభివృద్ధి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా పవన్‌కుమార్ పేర్కొన్నారు.



# తెదేపా సీనియర్ నాయకుడు రావిపాటి ధనుంజయ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,మే8,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రావిపాటి ధనుంజయ్ గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి ధనుంజయ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకుల నెల్లూరి సదాశివరావు, గంగా శ్రీనివాసరావు, వలేటి హిమవంతరావు, జవ్వాజి మదన్‌మోహన్, మురకొండ మల్లిబాబు, తూబాటి శ్రీహరిలు పాల్గొని ధనంజయ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.



# ఈదురు గాలులకు దెబ్బతిన్న గృహాలను పరిశీలించిన తహాశీల్దార్

**యడ్లపాడు, మే 8, ప్రభాతవార్త :** ఈదురు గాలులు, కురిసిన వర్షంకు సంబంధించి చెట్లు విరిగి గృహాలపై పడి అస్తి నష్టం జరిగిన విషయాన్ని స్దానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకు వెళ్లగా అయన వెంటనే స్పందించి నష్టానికి సంబంధించిన అంచనాలను తయారు చేయాలని తహాశీల్దార్



విజయశ్రీని అదేశించారు. ఇందులో భాగంగానే మండల పరిధిలోని సంగంగోపాల పురంన గ్రామంలో జరిగిన అస్తి నష్టాన్ని అమె గుర ువారం ఉదయం పరిశీలించారు. అమెతోపాటు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయి బాబు, ఎమ్ శ్రీనివాసరెడ్డి, పంచాయితీ సర్పంచ్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సంస్థాగత ఎన్నికలలో బాగంగా పలు వార్డులలో కార్యవర్గాలు ఎన్నిక

**చిలకలూరిపేట,మే8,ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ సంస్ధాగత ఎన్నికలలో బాగంగా మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ఆధ్వర్యంలో 11,22,29,36 వార్డులలో నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. 11వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులుగా బెజ్జం రవి, పఠాన్ సుభాని, 22వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులుగా గోపిదేశి శివ, మద్ది గురునాధం, 29వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులుగా పట్నం కరిముల్లా, షేక్ కాలేషా, 36వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులుగా ఈదర వెంకట్రావు, కాశియ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వము ప్రత్యేక కార్యాచరణ

**కర్లపాలెం,మే8,ప్రభాతవార్త:** స్వయం సహాయక సంఘాల మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వము ప్రత్యేక కార్యాచరణ చేపట్టినది అని ఎం.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు.




గురువారం కర్లపాలెం మండలం స్థానిక మండల సమాఖ్య కార్యాలయం వి.ఓ.ఎ లకు వార్షిక జీవనోపాదుల రుణప్రణాలికపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ ప్రతి కుటుంభము లో ఒక మహిళా వ్యాపారవేత్త లేదా పారిశ్రామిక వేత్త ను చేయటమే లక్ష్యంగా ప్రభుత్వము పనిచేస్తుందని వివరించారు ప్రభుత్వ మన్ననలు పొందిన మహిళాసంఘాలు పి.4 బంగారు కుటుంభాలను పేదరికమునుండి బయటికి తీసుకురావటం లో తమవంతు సహకారము అందించాలని కోరారు. ఎ.పి.ఎమ్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ పేదరిక నిర్మోలనా సంస్థ సూచనలమేరకు కూటమి ప్రభుత్వ కలను నిజముచేయటానికి ప్రత్యేక స్వయంసహాయక బృందాలద్వా వినూత్న పద్దతిలో 13500 కుటుంబాలకు జీవనోపాదుల వార్షిక ప్రణాళిక చేయటము జరిగినది అని ఏ నేలలో ఏ కార్యక్రమానికి ఎంత ఋణము అవసరమవుతుంది ఎలాంటి శిక్షణలు కావాలి వ్యవసాయ ,వ్యవసాయేతర ,వ్యాపార ,పారిశ్రామిక రంగాలలో మక్కువ ఉన్నవారిని గుర్తించటము జరిగినదని వీరికి 12 వతేదీనుండి మండలములో కమ్యునిటీ కో ఆర్డినేటర్ బృందము లు మైక్రోక్రెడిట్ ప్లాన్ చేయటము ద్వారా వారి అవసరాలుకు తగ్గట్లు అవసరమైనంత మొత్తము పొదుపులు ,స్త్రీనిది ,వున్నతి ,పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం.ఎఫ్.ఎం.ఈ , స్టాండ్ ఆఫ్ ఇండియా ,ఎం.ఎస్.ఎం.ఈ బ్యాంకు అనుసందాన రుణ ప్రణాలిక రూపొందించి జీవనోపాది అవసరాలుకు అవసరమైన మొత్తము అందించి సంఘాలు మైక్రో ఫైనాన్సు బారినపడకుండా చూడటము జరుగుతుందని అలాగే వారి కి వివిధ శిక్షలు ఇచ్చి ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక ,వ్యాపార వేత్తగా చేసి తలసరి ఆదాయము పెంచటము ద్వారా ప్రభుత్వ కల నిజము అవుతుందని వివరించారు .ఈ కార్యక్రమం లో మండలసమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మి ,అకౌంటేంట్ లక్ష్మీ ,వి.ఓ.ఎ లు పాల్గొన్నారు

# తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం

## -బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్

**బాపట్ల,మే8,ప్రభాతవార్త:** పిల్లలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీరుస్తూ వారు ఉన్నత శిఖరాలకి చేరుకోవడానికి అహర్నిశలు శ్రమించే తల్లిదండ్రులే పిల్లలకు ప్రత్యక్ష దైవం అని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ అన్నారు.బాపట్ల పురపాలక సంఘం సహకారంతో



స్టూడెంట్ ఇంటలెక్చువల్ ఫోరం (సిఫ్) ఆధ్వర్యంలో 10 రోజులపాటు మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో గురువారం ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్ని బోయిన శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఈ తరంలో మేము ప్రత్యేకం అను శీర్షికతో సమ్మర్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఏప్రిల్ 25 నుండి మే 8వ తేదీ వరకు జరిగిన స్టూడెంట్స్ సమ్మర్ క్యాంప్ లో పట్టణంలోని వివిధ పాఠశాలలవిద్యార్థులు పాల్గొని హానికరమైన జంక్ ఫుడ్ ను మానేయడం, సమయాన్ని సామర్థ్యాన్ని వృధా చేసే సెల్ ఫోన్ వీడియో గేమ్ ల వాడకాన్ని వదిలేయడం, తల్లిదండ్రులు ఆశించే ఫలితానికి అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకుంటూ కృషి చేయాలని నిర్ణయించుకోవడం వంటి అంశాలపై శిక్షణ పొందడం జరిగిందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఆహ్లాదకరాన్ని ఇచ్చే ఫోక్ ,వెస్ట్రన్, బాంగ్రా, వంటి ముత్యాలపై శిక్షణ, యోగా, ధ్యానం, పాఠశాలల్లో చదువును సులభంగా చదవడానికి అవలంబించవలసిన మెలకువలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల భక్తి భావనను కలిగి ఉండాలని వారికి మించిన దైవం మరొకటి లేదని వారి తర్వాత గురువులను దైవంగా భావించాలని తద్వారా వారి ఆశీస్సులతో ఉన్నత స్థితికి చేరుకుంటారని ప్రసంగించారు.ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేసిన అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణను మున్సిపల్ కమిషనర్ అభినందిస్తూ ఈ కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని ఈ తరం విద్యార్థుల్లో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి ఈ కార్యక్రమాలు ఒక ఆయుధం లాంటివని ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ప్రోత్సహించడానికి పురపాలక సంఘం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ కరాటే శిక్షకులు యర్రా నాగేశ్వరరావు,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ,వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ వార్షికోత్సవ వేడుకలు

**బాపట్ల,మే08,ప్రభాతవార్త:**దేశానికి అనేకమంది వ్యవసాయ నిపుణులను,శాస్త్రవేత్తలను అందించిన ఘనత బాపట్ల వ్యవసాయ కళాశాలకే దక్కుతుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గౌరవ ఉపకుల పతి డా.ఆర్‌శారద జయలక్ష్మీ దేవి అన్నారు.స్థానిక బాపట్ల వ్యవసాయ కళాశాలలో కళాశాల 80వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి శారద జయలక్ష్మీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను పెంపొందించాలని పేర్కొన్నారు. డా. తార సత్యవతి, డైరెక్టర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, హైదరాబాద్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఎఎన్‌జిఆం ్ఎయు ప్రసంగిస్తూ వ్యవసాయ విద్యారంగంలో నూతన అవకాశాలను వివరించారుఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా డా. ఏ.వి.రమణ, డీన్ ఆఫ్ పీ.జీ. స్టడీస్, ఎఎన్‌జిఆర్ ఎయు హాజరయ్యారుకళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రసూన రాణి బోధన, పరిశోధన మరియు విస్తరణలో గత సంవత్సరం కళాశాల సాధించిన పురోగతి వార్షిక నివేదికను ప్రజెంట్ చేశారు.తరువాత ఏప్రిల్ 17 నుండి ఏప్రిల్ 30, 2025 వరకు జరిగిన సాహిత్య, క్రీడా మరియు సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు అవార్డులు అందజేశారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మద్యం దుకాణందారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**ఈపూరు,మే8,ప్రభాతవార్త:** మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసకోవడం జరుగుతుందని ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలోని వీరాంజనేయ వైన్స్ షాపులో ఆకస్మిక తనిఖీలు గురువారం చేపట్టారు. మద్యం ధరలు నిర్ధారించుకొనుటకు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్‌పెక్టర్ కె. శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# విజన్ 2047 కల సాకారం అవుతుంది : ఎమ్మెల్యే జూలకంటి

## ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు భూమిపూజ





**మాచర్ల, మే 8 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు విజన్ 2047 కల సాకారం కాబోతుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల మండలం రాయవరం శివారులో ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన కార్పొరేషన్ భూముల్లో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.7 కోట్లతో మౌలిక వసతుల పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని వివరించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ విండో సిస్టం తీసుకొచ్చి అనుమతులు సరళీకృతం చేశారన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సాహకాలు శ్రద్ధ చూపాలన్నారు. 2018లో నియోజకవర్గంలో 200 ఎకరాలను పరిశ్రమల శాఖకు భూములు కేటాయిస్తే, నాటి పాలకుల దెబ్బకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రాలేదని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా మేముసైతం భాగస్వాములుగా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.

**5 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి:** రాయవరం ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమలు నెలకొల్పేందుకు సంబంధించిన అనుమతులు ఆన్‌లైన్ ద్వారా త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ఏపీఐఐసీ భూముల్లో పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతుల కోసం ముందస్తుగా రూ.7 కోట్లతో, తరువాత మరో 9 కోట్లతో ప్రభుత్వం కేటాయింపులు చేసిందన్నారు. రోడ్లు, నీరు, విద్యుత్తు వంటి మౌలిక వసతుల కల్పన పనులు శరవేగంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పేందుకు రిజిస్టర్ అయ్యారని, త్వరలో పరిశ్రమల స్థాపనకు అడుగులు పడనున్నాయని పేర్కొన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలు స్థాపించి, ప్రత్యక్షంగా అయిదు వేల మందికి, పరోక్షంగా మూడు వేల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజరు డాక్టర్ ఎంఎల్ నరసింహారావు, ఏపీఐఐసీ డిప్యూటీ మేనేజర్లు మధు, కృష్ణమోహన్, మాచర్ల తహశీల్దారు కిరణ్ కుమార్, మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, రాయవరం తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు కార్పొరేషన్,మే8,(ప్రభాతవార్త):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో లలిత సూపర్ స్పెషాలిటీ వారి సౌజన్యంతో డాక్టర్ విజయ ఆధ్వర్యంలో 30 మంది వైద్యులతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ



శిబిరంలో బీపీ, షుగర్ మొదలు కొని థైరాయిడ్, స్త్రీ సంబంధిత సమస్యలకు నిష్ణాతులైన డాక్టర్లతో సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ దైనందిన జీవితంలో పేదలు ఉరుకులు పరుగులు పెడుతూ, తమ ఆరోగ్యాన్ని నిరక్ష్యం చేస్తున్నారని, ఈ ఆరోగ్య సమస్యలు ఒకే సారి బయటపడిన సమయంలో తీవ్ర మానసిక, శారీరక, ఆర్థిక ఆందోళనకు గురవుతుంటారని, దీనిని ఆదిలోనే గుర్తించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు వైద్య సంస్థలతో కలిసి ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాను అని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు.ఆరోగ్యాంధ్రప్రదేశ్ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామని ఇందులో భాగంగా ఇటీవల గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. అదే విధంగా తమ సంస్థ అయిన "వికాస్ అనుపత్రి" లో ప్రతీ శుక్రవారం ఉచిత ఓ పి, అన్ని వైద్య పరీక్షలపై 50 రాయితీ కల్పించాం అని, దీనిని నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ మెగా వైద్య శిబిరంలో పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి సద్వినియోగం చేసుకున్నందుకు ఎమ్మెల్యే గల్లా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు యాదవ్, కనుకుర్తి హనుమంతురావు, బీజేపీ శివయ్య, మామిడి



రామారావు,నల్లూరి శ్రీను, నాగరాజు,ప్రసాద్,రాము,రాజారావు, మణికంత, చిరంజీవి, ఆంజనేయులు,బాషా,జమ్మిగుంపుల మాధవరావు, రఘు మాస్టర్, సాధు కేశవ,గుంజి శ్రీను, ఆళ్ల హరి, నేపాక పద్మ, డాక్టర్ కల్పన,ములక సత్య వాణి రెడ్డి, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి మండల తెదేపా కమిటీల ఎంపిక

**కారంపూడి, మే 8 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు సూచనల మేరకు పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరు కారంపూడి మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయంతో గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులను ఎన్నుకున్నారు. కారంపూడి పట్టణ అధ్యక్షులుగా బొమ్మిన శేషగిరి, పేటసన్నెగండ్ల అధ్యక్షులుగా కొనకంచి సాంబశివరావు, ఒప్పిచర్ల గ్రామ అధ్యక్షులుగా వట్టికొండ వెంకటేశ్వర్లు, నరమాలపాడు గ్రామ అధ్యక్షులుగా కొల్లిపాకుల వెంకటేశ్వర్లు, మిరియాల గ్రామ అధ్యక్షులఉగా బత్తుల శ్రీనివాసరావు, లక్ష్మీపురం గ్రామ అధ్యక్షులుగా ఉన్నం ముక్కంటి, కాచవరం గ్రామ అధ్యక్షులఉగా శ్రీపతి గురవయ్య, చింతపల్లి గ్రామ అధ్యక్షులుగా గమిడి పూర్ణచంద్రరావు, వేపకంపల్లి గ్రామ అధ్యక్షులుగా కొత్తపల్లి సుధాకర్, గాదెవారిపల్లి గ్రామ అధ్యక్షులుగా పాశం ఆంజనేయులు, ఇనుపరాజుపల్లె గ్రామ అధ్యక్షులుగా జినుగు నాగరాజు, భట్టువారిపల్లె గ్రామ అధ్యక్షులుగా సొంగ యోగయ్య, చినకొదమగుండ్ల గ్రామ అధ్యక్షులఉగా జక్కుల గురువులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు పంగులూరు అంజయ్య, పంగులూరు పుల్లయ్య, బొల్నేడి శ్రీనివాసరావు, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల సురేష్‌యాదవ్, చప్పిడి రాము, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, దోర్నాల బ్రహ్మారెడ్డి, కోదాటి ప్రభాకర్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ఘనంగా ప్రారంభమైన ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

## -మొదటి రోజు 540సీట్ల భర్తీ

**తాడేపల్లి,మే 8,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీ విజయవాడ,హైదరాబాద్ క్యాంపస్‌ల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కౌన్సిలింగ్‌కు హాజరై వివిధ బ్రాంచీల్లో ప్రవేశాలను తీసుకున్నారు.కెఎల్‌యు జాతీయస్థాయిలో నిర్వహించిన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో 3వ ర్యాంకు పొందిన ఆళ్ళ వెంకటసాయి అఖిల్ కు,క్రీడల విభాగంలో జిగ్నేష్‌కు సీఎస్ఈ విభాగంలో 50శాతం ఫీజు రాయితీతో యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్‌చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు,కౌన్సిలింగ్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ జగదీష్,కన్వీనర్ డాక్టర్ సుమన్,అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు,అధికారికరంగా ప్రవేశాలను విద్యార్థులకు అందించారు.ఉదయం నుంచి ప్రారంభమైన కౌన్సిలింగ్‌లో ఎసీ్స,ఎస్టీ,ఓబిసి కోటా కింద విద్యార్థులు అధికసంఖ్యలో హాజరయ్యారు.అలాగే మధ్యాహ్నం నుంచి జరిగిన కౌన్సిలింగ్ ప్రక్రియలో ఓపెన్ కేటగిరి కింద మెరిట్ విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకున్నారు.ఈ సందర్భంగా అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ 11వ తేది ఆదివారం వరకు కౌన్సిలింగ్ జరుగుతుందని,కెఎల్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు పొందిన విద్యార్థులతోపాటు ఓపెన్ కేటగిరి కింద మెరిట్ విద్యార్థులు కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చని పేర్కొన్నారు.జెఈఈ లో అత్యుత్తమ పర్సంటైల్ పొందిన విద్యార్థులకు కూడా మెరిట్ స్కాలర్‌షిప్స్ ద్వారా అడ్మిషన్స్ పొందవచ్చని చెప్పారు.

# మరుగుదొడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మే 8,ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ సిబ్బంది,ప్రజారోగ్య సిబ్బంది సమన్వయంతో మరుగుదొడ్ల ఎక్కడైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలని, మరుగుదొడ్ల నిర్వహణలో ఎటువంటి అలసత్వం



వహించిన కఠిన చర్యలు తీసుకుంటానని మున్సిపల్ కమీసనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. గురువారం ఆయన భవానీపురం,ఆర్టీసి వర్క్‌షాపు రోడ్,హెచ్‌బి కాలని,సివిఆర్ ఫ్లై ఓవర్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన ఆర్టీసి వర్క్‌షాప్ రోడ్‌ని స్మార్ట్ స్ట్రీట్‌ను పరిశీలించారు. 200 మీటర్ల విస్తీర్ణంలో 40 వీధి విక్రయదారులకు నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్‌లో భాగంగా అభివృద్ధి చేయబడుతున్న స్మార్ట్ స్ట్రీట్‌ను పరిశీలించి స్మార్ట్ స్ట్రీట్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హెచ్‌బి కాలనీలోని అన్నా క్యాంటీన్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలకు అన్న క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా,ఆహార నాణ్యత ఎలా ఉంది వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు మరుగుదొడ్లలో చేపట్టాల్సిన మరమ్మత్తులను గమనించి, అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్‌ను ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని మందలించారు. అన్న క్యాంటీన్‌లలో ఎటువంటి మరమ్మత్తులు ఉన్న తక్షణమే అధికారులు స్పందించి వెనువెంటనే చేయించాలని అధికారులందరికి ఆదేశించారు. తదుపరి సివిఆర్ ఫ్లైఓవర్ వద్ద జరుగుతున్న డీ సిల్టింగ్ పనులను పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా వర్షపునీరు రోడ్లపై నిలువ ఉండకుండా ఉండేందుకు డీసిల్టింగ్ ప్రక్రియను వేగవంతం చేసి వర్షాకాలంలో నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డ్రైన్‌లలో డీ సిల్టింగ్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,ఇన్‌ఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సత్యన్నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,జాయింట్ డైరెక్టర్ లత,ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి)పి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ ధార్మిక సేవలో ఎన్నారై బొప్పన ముందంజ



**ఎ కొండూరు, మే 8, ప్రభాతవార్త :** ప్రవాసాంధ్రుడు ఎన్నారై బొప్పన మహీనాథ్ చౌదరి (విజయవాడ) మాతృభూమిపై ఉన్న మమకారంతో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు సంఘసేవా ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ పలు పేదవర్గాలకు ఆర్థిక చేయూతనిస్తూ వారి కాళ్లపై వారు నిలబడే విధంగా స్వయం ఉపాధి కల్పనకు అలాగే రజకవృత్తి చేసుకుని జీవించే వారికి ఇస్త్రీబండ్లు అందించి వారికి నీడ కల్పించి వారి జీవన స్థితిగతులను, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చి కుటుంబాల్లో వెలుగు నింపారు. లండన్‌లో వుంటున్న విజయవాడ నివాసియైన ప్రవాసాంధ్రుడు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు సుమారు 15ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుత విజయవాడ ఎంపి కేశినేని చిన్ని తిరువూరు ఎమ్మెల్యే కె శ్రీనివాస్‌ల సాకారంతో ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకొని వెళుతూ పేద అట్టడుగు వర్గాల కోసం అలాగే క్రైస్తవ చర్చిలు హిందూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ, ఆయా మతాల ముస్లింల ప్రజలకు భక్తులకు ఆధ్యాత్మికం దైవచింతన కలిగే విధంగా కృషి చేయడం పట్ల పలువురు హిందూ క్రైస్తవ ముస్లిం సోదరులు ప్రశంసించారు.

# మాతృదినోత్సవాన్ని బాదంతో జరుపుకుందాం

**విజయవాడ, మే 8, ప్రభాతవార్త :** ఈ మాతృదినోత్సవాన్ని మాతృమూర్తులకు సంపూర్ణ ఆరోగ్యవనరు అయిన బాదంతో జరుపుకుందామని కాలిఫోర్నియా బాదం సంస్థ నిర్వహకులు తెలిపారు. పేర్కొన్నారు. గుండెకు సంపూర్ణమద్దతు నందించే బాదం 15 ముఖ్య పోషకాలతో మాతృమూర్తుల చక్కెర స్థాయి నియంత్రణ, మెరిసే చర్మం, బరువు నిర్వహణ, శక్తిని అందించడం చేస్తుందన్నారు.

# గంటన్నర వ్యవధిలోనే హత్య కేసును చేదించిన మంగళగిరి పోలీసులు

**మంగళగిరి, మే 8, ప్రభాతవార్త :** మంగళగిరి మండల పరిధి పెదవడ్లపూడి, చిలువూరు, గ్రామాల పరిధిలో బుధవారం రాత్రి జరిగిన కోటేశ్వరరావు (47) హత్య కేసులో ఓ ఆటో డ్రైవర్ ప్రధాన సూత్రధారిగా తేలినట్లు తెలుస్తుంది. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులు ఉన్నట్లుగా పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. సదరు నిందితులను తమ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మంగళగిరి కార్పొరేషన్ పరిధి నవులూరు టిడ్కో గృహ సముదాయంలో నివాసముండే కోటేశ్వరరావు కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో



కోటేశ్వరరావు బిక్షటన కు అలవాటు పడి హిజ్రా వేషాన్ని ధరించేవాడని తెలుస్తుంది. ఇంట్లో ఉన్న సమయంలో సాధారణంగానే జీవనం సాగిస్తూ ఉంటాడు. రేవేంద్రపాడు వద్ద ఓ గదిలో దుస్తులు మార్చుకొని హిజ్రా అవతారం ఎత్తుతూ ఉంటాడు. హిజ్రా వేషధారణలో ఉన్న కోటేశ్వరరావు మోరంపూడి. చిలువూరు, కొప్పురావూరు గ్రామాలలో యాచిస్తూ, ప్రతి శుక్రవారం తెనాలిలో తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. ప్రతి రోజు సుమారు రూ. 2 వేల వరకు సంపాదిస్తుంటాడు. రఫీ అలియాస్ నర్మదా అనే మహిళతో పరిచయం ఏర్పడుతుంది. కోటేశ్వరరావు నర్మద కలిసి తిరుగుతున్న క్రమంలో నర్మదకు ఓ ఆటో డ్రైవర్ తో పరిచయం ఏర్పడుతుంది. ఈ పరిచయం కాస్త శారీరక సంబంధంగా మారింది. ఈ వ్యవహారాన్ని కోటేశ్వరరావు ఆటో డ్రైవర్ భార్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. తమ సహజీవనానికి అడ్డు రావడంతోపాటు సంపాదనలోనూ పోటీ పడుతున్నాడు అన్న అక్కసుతో ఆటో డ్రైవర్ కోటేశ్వరరావును హతమార్చాలని పథకం పన్నాడు. ఈ పథకంలో భాగంగా బుధవారం రాత్రి కాపు కాసి చిలువూరు వద్ద మరో ముగ్గురితో కలిసి అటుగా వస్తున్న కోటేశ్వరరావును అడ్డగించి, నరికి హత్య చేశారు. ఆటో డ్రైవర్ సైతం హిజ్రా వేషంలో ఉన్న వ్యక్తి కావడం గమనార్హం.

నవులూరు టిడ్కో గృహ సముదాయంలో నివాసం కోటేశ్వరరావు అనే వ్యక్తి బుధవారం రాత్రి పెద్ద వడ్లపూడి చిలువూరు గ్రామాల మధ్య హత్యకు గురైన విషయం విధితమే ఈ కేసులో ప్రాథమికంగా ఆధారాలు ఏవి లభ్యం కానప్పటికీ కేవలం రూరల్ పోలీసులు గంట న్నర వ్యవధిలోనే కేసును చేదించినట్లుగా తెలుస్తోంది. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ నేతృత్వంలో రూరల్ సీఐ వై శ్రీనివాసరావు , ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ దర్యాప్తు చేపట్టి కేసులో ప్రతిభను కనబరిచారు .మొత్తం నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.నిందితులు నలుగురు తెనాలికి చెందిన వారుగా నిర్ధారించారు. కాగా హత్య కేసును కేవలం గంటన్నర వ్యవధిలోనే చేదించటం పట్ల ప్రజలు మంగళగిరి గ్రామీణ పోలీసులను ప్రశంసిస్తున్నారు.

# రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయం : సబ్ కలెక్టర్



**తెనాలి, మే 8 (ప్రభాతవార్త :** ప్రకృతి విపత్తుల సమయంలో రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సబ్ కలెక్టర్ సంజనాసింహ అన్నారు. పాత గవర్నమెంట్ ఆసుపత్రి ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవ కార్యక్రమంలో సర్‌జీన్ హెన్రీ డ్యూనంట్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజనాసింహ మాట్లాడుతూ సర్‌జీన్ హెన్రీ డ్యూనంట్ జన్మదిన సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ వేడుకలు నిర్వహిస్తారన్నారు. సర్‌జీన్ హిందీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె తెలిపారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రకృతి వైఫరీత్యాలలో యుద్ధ సమయాలలో రెడ్‌క్రాస్ వాలంటీర్స్ చేసే సేవలు వెలకట్టలేనివని, రెడ్‌క్రాస్ సేవలను అందరూ ఆదర్శంగా తీసుకొని రెడ్‌క్రాస్ సభ్యులుగా చేరి సామాజిక సేవలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ ముమ్మనేని భానుమతి, కోశాధికారి శ్రీమన్నారాయణ, అందెబాల చంద్రమౌళి, రెడ్‌క్రాస్ కార్యనిర్వాహక సభ్యులు కుర్ర శ్రీనివాస్, కొత్త కృష్ణకుమార్, మురళి, డాక్టర్ పావని ప్రియాంక, రెడ్‌క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్కేజానీ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపరలో భారీ వర్షం







కొల్లిపర,మే 8 ప్రభాతవార్త: ఆకాశం గురువారం మధ్యాహ్నం ఒక్కసారే మార్పు చోటు చేసుకుంది..దీంతో మారిన వాతావరణం చూసిన అన్నదాతలు పొలాల వెంట పరుగులు పెట్టారు.ఇంతలో నిమిషాల వ్యవధిలోనే దాదాపు గంటకు పైగా భారీ వర్షం కురిసింది.పంటలు..పొలాలు దగ్గరలో ఉన్న రైతాంగం మాత్రం పరుగు పరుగున పంట పొలాల్లో ఆరబెట్టిన పసుపు..మొక్కజొన్న..జొన్న పంటలకు పట్టాలు కప్పగలిగారు.ఇంకొందరు రైతులు పొలాలలోకి పరుగు పెట్టే సమయానికే పంటలు వర్షంలో చిక్కుకుంది.ఆరుగాలం పంటలు పండించి ఆ వర్షానికి తడుస్తున్న పంటలను చూసి రైతులు నీరుగారి పోయారు.కొందరు రైతాంగం మాత్రం పంటలకు పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షం కారణంగా పట్టాలలోకి నీరు చేరింది.దాదాపు 50 శాతం మంది రైతులు పసుపు,మొక్కజొన్న,జొన్న పంటలను ఇప్పటికే ఇంటికి చేర్చుకోగలిగారు.అయితే వాతావరణంలో కూడా అనూహ్య మార్పులు చోటు చేసుకోవటం వలన ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ...సాయంత్రానికి వర్షం జల్లులు..ఆ తరువాత మరలా ఎండ రావటంతో రైతులు పంటలను ఏమి చేయాలో..పంటలను ఎలా ఇళ్ళకు చేర్చుకోవాలో దిక్కు తోచక అయోమయంతో అల్లాడుతున్నారు.కొందరు రైతులు మొక్కజొన్న కండెలను విరిపించుకుని ఆ కండెలను ట్రాక్టర్ల సాయంతో గ్రామాల్లోకి తరలించుకుని పంటలను ఆరబెట్టున్నారు,ఇటుక పరిశ్రమ రైతులు గత మూడు రోజులుగా జల్లులు..గురువారం భారీ వర్షం కురటంతో ఇటుకలు తడిచిపోయి వారికి అపారమైన నష్టం వాటిల్లిందని ఇటుక పరిశ్రమదారులు చెబుతున్నారు.ఇదిలా ఉంటే భారీ వర్షం కారణంగా మండలంలోని మున్నంగి,వల్లభాపురం,తూములూరు,చి వలూరు,శిరిపురం, దావులూరు,దావులూరిపాలెం తదితర గ్రామాల్లో రోడ్లు అన్ని జలమయమైపోయాయి.సరిలేని మురుగుకాలవలతో ఎక్కడవి నీరు అక్కడే నిలిచింది.దావులూరు అడ్డరోడ్డు వద్ద ప్రధాన రహదారిపై భారీ వృక్షం నేలవాలింది.విద్యుత్ స్థంభం నేల కూలింది.దీంతో కొంతసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.కొల్లిపర శివాలయం నుండి గ్రామ పంచాయతీ వరకు వర్షపు నీరు నిలవటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.పంటలు ఇంటికి వచ్చే మే నెలలో వర్షం రావటం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఏది ఏమైనా ఇప్పటికైనా వాతావరణం అన్నదాతలకు అనుకూలంగా ఉండి రైతుకు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఇంటికి చేరాలని మనమందరం కోరుకుందాం...

# ఆహుతులను అలరిస్తున్న నాటిక పోటీలు

**పొన్నూరు, మే 8,ప్రభాతవార్త:** పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న నాటికలు ఆహుతులను విశేషంగా అలరిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి సయితం కళాభిమానులు తరలివచ్చి వీక్షిస్తున్నారు. గురువారం రాత్రి జరిగిన చిగురు మేఘం నాటిక గుండెలను తాకింది. ఆధునిక వైద్యం సామాన్యుడికి అందని ద్రాక్షగా మారిన నేటి రోజుల్లో ఈ నాటిక ద్వారా గొప్ప సందేశాన్ని అందించారు. దర్శకుడు యేపూరి హరిబాబు చక్కటి సన్నివేశాలను ప్రజలముందు ఆవిష్కరించారు. కార్పొరేట్ వైద్యశాలలు ధనార్జనే ప్రధానంగా నడుస్తున్న సందర్భంలో ఒక వైద్యుడు ఆ కోవలోనే సంపాదన ముఖ్యాంశంగా అడుగులు వేస్తున్న సందర్భంగా తల్లిదండ్రులకు కూడా సరైన వైద్యం అందించలేని పరిస్థితుల్లో తల్లి తన చేతుల్లోనే మరణిస్తుంది. అప్పుడు అతనిలో వచ్చే అనూహ్య మార్పు ఎందరి తల్లులు ఈ విధంగా వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారో, అనేక రోగాలు చుట్టిముట్టి ఎన్ని బాధలు అనుభవిస్తున్నారో అనే ప్రశ్న తన హృదయాన్ని తొలిచివేస్తుంది. అతను తన శేష జీవితాన్ని రోగులకే అంకితమిచ్చి వైద్యాన్ని అందించడానికి తీసుకునే నిర్ణయమే ఈ చిగురు మేఘం. ఇక రెండవ నాటిక బ్రహ్మ స్వరూపం అందరినీ ఆకట్టుకుంది. మైత్రి కళానిలయం, విజయవాడ వారు ప్రదర్శించిన ఈ నాటిక మంచి తనం వికసిస్తున్నప్పుడు అందరూ మంచివాళ్ళే. ఒక్కోసారి ఆహ్లాదకరమైన జీవితాల్లోకి ఊహించని కష్టం వచ్చి, ప్రతినాయకత్వం వహిస్తుంది. కఠినమైన సందర్భాలలో విధి విరోధిగా మారిన వేళల్లో సాక్షాత్తు ఆ బ్రహ్మ రూపమే ఆవహించి ధర్మాన్ని చెప్తుంది. ఈ విధమైన సందేశంతో నాటిక ముగుస్తుంది. తొలుత పొన్నూరుకు చెందిన ఘంటసాల చతుర్వి,గుంటూరుకు చెందిన తమ్మా అన్వితారెడ్డి ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం ఆహుతులను ఎంతగానో ఆకర్షించింది.



# కార్మికుల అభ్యున్నతే బిజెఎంసి ధ్యేయం

**విజయవాడ, మే 8, ప్రభాతవార్త :** కార్మికుల అభ్యున్నతే భారతీయ జనతా మజ్దూర్ సెల్ ధ్యేయం అని (బిజెఎంసి) రాష్ట్ర అధ్యక్షులుషేక్ ఖలీఫాతుల్లా భాషా అన్నారు. గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు, వీధి



వ్యాపారులకు ఈఎస్ఐ, పిఎఫ్, రిజిస్ట్రేషన్ లు లేనందున కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈశ్రమ్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైల్వేస్టేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఈ శ్రమ్ కార్డులు అందించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుత్తా బాలకృష్ణ, ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యార్వీ షరీఫ్ ఖాదర్‌వలీ బాబా చాంద్ కె దస్ లంగర్ షరీఫ్

**ఎ కొండూరు, మే 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ బాబా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు పీర్ జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ హుజూర్ హజరత్ సర్కార్ గౌసె ఆజం పీరానె పీర్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని (ర.అ) బడేపీర్ బొగ్దాద్ షరీఫ్ మహాత్ముల గ్యార్వీషరీఫ విజయనగరం బాబా మెట్టలో వేంచిసి వున్న బాబా హజరత్ సర్కార్ బాబా ఖాదర్ ఔలియా చాంద్‌కె దస్ లంగర్ షరీఫ్ మహాదివ్య అన్నసమారాధన కార్యక్రమాన్ని కులమతాల కతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ మాట్లాడుతూ భారతదేశ భిన్న సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ప్రతి ఒక్కరు భారతదేశ సమైక్యత సమగ్రతను కాపాడటం కోసం కృషి చేయాలని కోరారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కులమతాల కతీతంగా అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గాకు వచ్చిన భక్తులు బాబా వారి దర్గాను సందర్శించి, బాబా వారి ప్రార్థన దువా జరిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో దర్బార్ అండ్ దర్గా బాధ్యులు ఎండి జాఫర్ సాదిక్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలను డిప్యూటి సిఎం అవమానించటం అన్యాయం : ఎం.ఐ.ఎం



**నరసరావుపేట, మే 8 ప్రభాతవార్త :** దేశంలోని మైనార్టీ సోదరులను అవమానపరిచే విధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌మాట్లాడటం అన్యాయంగా ఉందని ఎం.ఐ.ఎం పట్టణ అధ్యక్షులు మౌలాలి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. కమ్యూనిస్టు భావజాలం అంటూ అధికారంలోకి వచ్చి ఇప్పుడు ముస్లిం సోదరులను తీవ్ర వాదులుగా అభివర్ణించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. వంద శాతం ముస్లింలు ఉగ్రవాదులేనని ద్వేషపూరిత ప్రకటన చేయటం దారుణమన్నారు. ముస్లింలు ధరించే టోపీలు, వారికి ఉండే గడ్డాలు, కుర్తాలు ఉగ్రవాదానికి చిహ్నం అని డిప్యూటి సియం మాట్లాడటం జరిగిందన్నారు. దేశం కోసం ప్రాణాలుఅర్పించిన మహనీయులు, విశేష సేవలందించిన నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్, అబ్దుల్ కలాం, అబ్దుల్ ఖాన్ గాఫార్ ఖాన్, ఆష్ఫాతుల్లా ఖాన్ వంటి వారిని అవమానిస్తున్నారని ఎంఐఎం నాయకులు మౌలాలి విమర్శించారు.

# విజన్ ఏఐ ఆవిష్కరించిన సామ్‌సంగ్

**విజయవాడ, మే 8, ప్రభాతవార్త :** తమ అల్ట్రా ప్రీమియం 2025 మోడళ్ళ నియో క్యూఎల్ఈడి 8కె, నియో క్యూ ఎలీ ఈడి 4కె, ఓఎల్ఈడి, క్యూఎల్ఈడి టివిలు, ది ఫ్రేమ్ లైనప్‌ను భారతమార్కెట్లో ఆవిష్కరించినట్లు శాంసంగ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. విప్లవాత్మక సామ్‌సంగ్ విజన్ ఏఐ టెక్నాలజీని భారతీయ వినియోగదారులకు గరిష్ట పనితీరు, మెరుగైన చిత్రం, ధ్వనిని అందిస్తుందన్నారు.

09-5Pg5exJ.qxd:09-5Pg5exJ.qxd 09/05/25 11:19 PM Page 1



# ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాం



## క్షిపణి వ్యవస్థలను ధ్వంసంచేసాం

### అఖిలపక్ష సమావేశంలో నాయకులకు వివరించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 8:** పాకిస్తాన్‌లో ఉగ్ర స్థావరాలను ధ్వంసంచేసిన తర్వాత లాహోర్‌లోని క్షిపణి డిఫెన్స్ వ్యవస్థను సైతం ధ్వంసం చేసిన భారత రక్షణరంగ కార్యాచరణను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష సమావేశంలో విపక్షాలకు వివరించారు. గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అధ్యతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీల నాయకులకు ఆపరేషన్ సింధూర్ వివరాలను వెల్లడించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై జరిగిన దాడులు, పివోకేలో జరిగిన దాడుల వివరాలను వివరించారు. సమావేశంలోనే 100 మందికిపైగా ఉగ్రవాదులను హతమార్చినట్లు రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందని, పాకిస్థాన్ మళ్లీ దాడులకు పూనుకుంటూ భారత్ పరంగా ఈసారి మరింత తీవ్రంగా ఉంటుందని వెల్లడించారు. పాకిస్థాన్ ముందురోజు సరిహద్దులవెంబడి చేసినకాల్పుల్లో అమాయకులైన 16 మంది చనిపోయారని కూడా రాజ్‌నాథ్ వివరించారు. దీనితో లాహోర్‌లో ఉన్న క్షిపణి వ్యవస్థల నిల్వకేంద్రాన్ని ధ్వంసంచేసామని వివరించారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌పై జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయ సాధనకోసమే ఈసమావేశం నిర్వహించామని, పార్టీల నాయకులందరూ కూడా ఒకే మాటపై ఉన్నారని వివరించారు. అంతేకాకుండా దేశపౌరుల రక్షణ, భద్రతపైనా కొందరునేతలు ఆందోళన వ్యక్తంచేసారని, ప్రత్యేకించి సరిహద్దుల్లో ఉన్న ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెపుతూనే జాతిమొత్తం ప్రభుత్వానికి అండగా నిలుస్తుందని, ఉగ్రవాదంపై పోరులో దేశం మొత్తం సమైక్యంగా నిలుస్తుందని చెప్పారని కేంద్ర మంత్రి వివరించారు. కేవలం ప్రభుత్వాల ఏర్పాటుకోసం మేం రాజకీయాలు చేయబోమని జాతినిర్మాణంకోసం కృషిచేస్తామని చెప్పారు. ఇదొక కొనసాగుతున్న కార్యాచరణ అని అందువల్ల సాంకేతిక వివరాలను అందించలేమని ఆపరేషన్ సింధూర్ ఇకపైనా కొనసాగుతుందని అన్నారు. సైనిక కార్యాచరణలో ఉన్నందువల్లనే సాయుధ దళాల అధికారులు ఈసమావేశంలో పాల్గొనలేకపోయారని మంత్రి వివరణ ఇచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లిఖార్జున్ ఖర్గేలు సమావేశం తర్వాత మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉగ్రవాద నిర్మూలన కార్యాచరణలో సంపూర్ణ మద్దతునిస్తామని చెప్పారు. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు నిస్తున్నామని కొన్ని అంశాలను లేవనెత్తాలని భావించినా ఇది సందర్భం కాదని వాటిజోలికి వెళ్లలేదన్నారు. మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేయడంలో సాయుధదళాలు విశేష కృషిచేసాయని ప్రశంసించారు. టిఆర్‌ఎఫ్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోకూడా టిఆర్‌ఎఫ్‌ను నిషేధిత సంస్థగా ప్రకటించాలని డిమాండ్‌చేయాలని సూచించారు. అఖిలపక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్, జెపినడ్డా, నిర్మలా సీతారామన్‌లు ప్రభుత్వం తరపున హాజరయ్యారు. కాంగ్రెస్‌నుంచి రాహుల్‌గాంధీ, ఖర్గే, టిఎంసి నుంచి సందీప్ బందోపాధ్యాయ్, డిఎంకెనుంచి టిఆర్‌బాలు వంటిప్రముఖులు పాల్గొన్నారు. ఇతరత్రా సమాజ్‌వాదిపార్టీనుంచి రామ్‌గోపాల్ యాదవ్, ఆప్‌నుంచి సంజయ్‌సింగ్; శివసేన థాకరేనుంచి సంజయ్‌రౌత్, ఎన్సీపీ పవార్ విభాగంనుంచి సుప్రియా సూలే, బిజెడినుంచి సస్మిత్‌పాత్రా, సిపిఎంనుంచి జాన్ బ్రిట్టాస్‌లు పాల్గొన్నారు. అలాగే జెడియు నుంచి సంజయ్ ఝా, కేంద్ర మంత్రి ఎల్జేపీ అధినేత చిరాగ్ పాశ్వాన్‌లు కూడా వచ్చారు.



## లాహోర్ పరిసరాల్లో భారత్ క్షిపణి దాడి

### భీతిల్లి పరుగులు తీసిన పాక్ ప్రజలు

**న్యూఢిల్లీ, మే 8:** సరిహద్దుల్లో ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ కాల్పులకు తెగబడుతున్న పాకిస్తాన్‌కు భారత్ రక్షణ దళాలు గట్టిగానే బుద్ధిచెప్పాయి. లాహోర్‌లోని క్షిపణి వ్యవస్థల కేంద్రాన్ని ధ్వంసంచేసి సత్తాచూపించాయి. జమ్ముకాశ్మీర్, పంజాబ్, గుజరాత్‌లలో దాడులకు ఉపక్రమించేందుకు పాకిస్తాన్ కుట్రలుచేస్తున్నట్లు సమాచారం పసిగట్టిన కేంద్రం ఉత్తర భారత్‌లోని 15 నగరాలు, దేశంలోని పశ్చిమ ప్రాంత నగరాల్లోను దాడులకు పన్నాగం చేస్తున్నట్లు తెలియడంతో వెంటనే అప్రమత్తం అయింది. పాకిస్తానీ ఎయిర్ డిఫెన్స్ రాడార్లు, క్షిపణి వ్యవస్థలే లక్ష్యంగా దాడులుచేసింది. లాహోర్‌తోపాటు మరికొన్ని ప్రాంతాల్లోని పాక్ రక్షణ వ్యవస్థలు టార్గెట్‌గా ధ్వంసంచేసింది. భారత్‌లో కీలకంగా ఉన్న శ్రీనగర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూథియానా, చండీఘర్ ఇతర ప్రాంతాల్లో పాకిస్థాన్ దాడులుచేయడంతో భారత్ ప్రతిగా లాహోర్ పరిసరాల్లో దాడులుచేసింది. అదే స్థాయిలో, అదే తీవ్రతతో భారత రక్షణ దళాలు దాడులుచేసినట్లు భారత ఆర్మీ ప్రకటించింది. భారత్ ఇజ్రాయిల్ సహకారంతో తయారయిన హార్పీడ్రోన్లను పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు వినియోగించింది.

భారత్‌లోని రావల్పిండి క్రికెట్ స్టేడియంపైనా దాడిచేయడంతో మ్యాచ్‌ను కరాచికి మార్చివేసారు. అలాగే భారత నగరా లను టార్గెట్ చేసిన పాక్ ఎయిర్‌డిఫెన్స్‌లను ధ్వంసంచేసేందుకు రష్యా తయారీ ఎస్ 400 క్షిపణి వ్యవస్థలను వినియోగించింది. భారత క్షిపణి వ్యవస్థలను పాకిస్థాన్ రాడార్లు గుర్తించలేకపోయాయి. పెషావర్ జల్మి, కరాచికింగ్స్ మధ్య జరిగే మ్యాచ్‌ను అత్యవసరంగా మారిన దీనితో ఇపుడు పాకిస్థాన్‌లోని కీలక నగరాల్లో ప్రజలు భయపడిపోతున్నారు. రావల్పిండి క్రికెట్ స్టేడియంలో క్షిపణి దాడి జరగడంతో పిసిబి నిర్వహిస్తున్న మ్యాచ్‌ను కరాచి స్టేడియంకు మార్చివేసారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌లో వణుకు బయలుదేరింది.

## నిఘా వ్యవస్థ పటిష్టతకు ఇస్రో 52 ఉపగ్రహాలు

**న్యూఢిల్లీ, మే 8:** నిఘా సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా భారత్ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే వచ్చే ఐదేళ్లలో ఇస్రో 52 నిఘా ఉపగ్రహాలను భూకక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్, ఆథరైజేషన్ సెంటర్ (ఇన్‌స్పేస్) ఛైర్మన్ పవన్ కుమార్ గోయెంకా పేర్కొన్నారు. ఢిల్లీలో బుధవారం జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్ 2025 కార్యక్రమంలో ఈ మేరకు వెల్లడించారు. అంతరిక్ష ఆధారిత నిఘా వ్యవస్థ విషయంలో భారత్ ఇప్పటికే బలమైన సామర్థ్యాలు కలిగి ఉంది. అయితే దానిని నిరంతరం మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలోనే రక్షణ రంగం నిఘా సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు రానున్న ఐదేళ్లలో 52 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రైవేటు రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తాం. భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టే 52 ఉపగ్రహాల్లో సగం ప్రైవేటు రంగం ద్వారా సమకూర్చుతుంది అని పవన్ కుమార్ తెలిపారు.

మిగిలిన ఉపగ్రహాలను ఇస్రో నిర్మిస్తుంది. ఈ ఉపగ్రహాలు శత్రువుల కదలికలను పసిగట్టేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు, సైనిక కార్యకలాపాల సమయంలో సమన్వయాన్ని మెరుగుపర్చేందుకు త్రివిధ దళాలకు సాయపడతాయి. అయితే ఈ నిఘా సామర్థ్యాల పెంపు నిర్ణయాలు కేంద్ర హోంశాఖ, రక్షణశాఖ చేతుల్లోనే ఉంటాయి అని పవన్ కుమార్ గోయెంకా పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ఈ సామర్థ్యాలు అవసరం మరోవైపు, ఇస్రో తన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్‌ఎస్‌ఎల్‌వీ) సాంకేతికతను ప్రైవేటు రంగానికి బదిలీ చేసే ప్రక్రియలో ఉందని పవన్ కుమార్ గోయెంకా ఉన్నారు. అదే తక్కువ సమయంలో భూ దిగువ కక్ష్యలోకి చిన్న ఉపగ్రహాలను ప్రవేశపెట్టేందుకు ఎస్‌ఎస్‌ఎల్‌విని అభివృద్ధి చేశారు.

ఇవి 10 కిలోల నుంచి 500 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కి.మీ వరకు కక్ష్యకి ప్రవేశపెట్టగలవు. అత్యవసర సమయాల్లో రక్షణ బలగాలకు ఈ సామర్థం అవసరం అవుతుంది. ఎస్‌ఎస్‌ఎల్‌వీ సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి సమయం ఆసన్నమైందని, మరికొద్ది రోజుల్లోనే దీనిపై కూడా ప్రకటన వెలువడే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌కు గంగా హారతి



**రిషికేశ్, మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌పై భారత ఆర్మీ మెరుపు దాడులు జరపడంపై యావత్ దేశం గర్వంతో ఉప్పొంగిపోతోంది. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సేవలను కొనియాడుతోంది. అయితే రిషికేశ్‌లోని అధ్యాత్మిక కేంద్రం పరమార్థ నికేతన్ బుధవారం సాయంత్రం గంగా హారతిని 'ఆపరేషన్ సిందూర్'కు అంకితం చేసింది. రిషికేశ్‌లోని పరమార్థ నికేతన్‌లో జరిగిన గంగా హారతిని భారత దేశ దృఢ సంకల్పం, అసాధారణ సైనిక పరాక్రమం, వ్యూహాత్మక ధైర్యానికి అంకితం చేశారు. అలాగే భారత త్రివర్ణ పతాకాల ముందు దీపం వెలిగించి ఆపరేషన్ సిందూర్‌కు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో పరమార్థ నికేతన్ అధినేత స్వామి చిదానంద సరస్వతి, దేశవిదేశాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ గంగా హారతి భారత సైన్యం తీసుకున్న చారిత్రాక అడుగుకు అంకితమని పరమార్థ నికేతన్ అధినేత స్వామి చిదానంద సరస్వతి తెలిపారు. దేశ సంకల్పం, బలం, తేజస్సుకు ఈ హారతి ఒక శ్లోకం లాంటిదని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదు, దేశ గుర్తింపు, సార్వభౌమాధికారం, ఆత్మగౌరవానికి చిహ్నంగా అభివర్ణించారు. భారతదేశ శాంతిని దాని బలహీనతగా భావించే శక్తులకు ఇదొక సందేశం. శత్రువు మన సహనాన్ని పరీక్షించకూడదు. భారత్ శాంతిని కోరుకుంటోంది. మాకు చర్చలు కావాలి. ఉగ్రవాదం కాదు. మన సహనాన్ని పరీక్షించినప్పుడల్లా, భారతదేశం అదే ఉత్సాహంతో స్పందిస్తుంది. ఆపరేషన్ సిందూర్ అనేది భారతసైన్యం తాలుక సాహసోపేతమైన ప్రతీకారం. పహల్గాంలో భారతీయులపై జరిగిన దాడి భారతదేశ ఆత్మపై జరిగిన దాడి. అది భారతమాత గుండెపై జరిగిన పాశవిక దాడి. పాక్ చేసిన దుశ్చర్యకు మన సైనికులు ప్రతీకారం తీర్చుకున్నారు. అందుకు గర్విస్తున్నాం. ఈ దాడి కేవలం ఆరంభం మాత్రమే. భారత్ ఎప్పుడూ ఎవరీ జోలికి పోదు. కానీ తమ జోలికొస్తే వదిలిపెట్టదు.

ఈ ఆపరేషన్ మన ధైర్య సైనికుల పరాక్రమం, వ్యూహం, దృఢ సంకల్పానికి నిదర్శనం అని స్వామి చిదానంద తెలిపారు. గంగా హారతి దృశ్యాలు దేశ రక్షణ కోసం యుద్ధం చేయాల్సి వస్తే అది కూడా ఒక తపస్సు లాంటిదేనని మన రుషులు చెప్పారని స్వామి చిదానంద సరస్వతి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ అటువంటి యుద్ధ సాధనలలో ఒకటన్నారు. దీనిలో సమతుల్యత, శాంతి రెండూ ఉన్నాయని కొనియాడారు. భారతదేశం ఏ నేలపైనా యుద్ధాన్ని లేదా హక్కులను కోరుకోదని, కానీ తమ సార్వభౌమాధికారంపై దాడి జరిగితే కచ్చితంగా ప్రతిస్పందిస్తుందని పేర్కొన్నారు. భారత్ ఆత్మరక్షణకే ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. దేశ సంస్కృతి వసుధైక కుటుంబం లాంటిదని, కానీ భారత్ తన కుటుంబం కాపాడుకోవడానికి ఎంతవరకైనా వెళ్లగలదన్నారు

## పంజాబ్ సరిహద్దు గ్రామాల్లో క్షిపణి శబ్దాలు

### పొలాల్లోను,ఇళ్లల్లోను పడినట్లు గ్రామస్తుల వెల్లడి



**చండీఘర్, మే 8:** సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణులు అర్థరాత్రి 1.30 గంటలకు పంజాబ్‌ప్రాంతంలో పడటంతో ప్రజలు కొంత ఆందోళనకు గురయ్యారు. అమృత్‌సర్ బటాలా ప్రాంతంలోని జేతువాల్‌గ్రామంలో క్షిపణి ఆకారంలో ఉన్న డొల్ల సిలిండర్‌లను గుర్తించారు. పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకుంటుండటంతో పంజాబ్‌ను కేంద్రం హై అలర్ట్ రాష్ట్రంగా కేంద్రం ప్రకటించింది. పాకిస్థాన్, పీవోకేల్లోని ఉగ్రస్థావరాలను ధ్వంసంచేసిన తర్వాత తాజాగా లాహోర్‌లోని క్షిపణి వ్యవస్థ కేంద్రాన్ని కూడా ధ్వంసం చేయడంతో ఇపుడు పాక్ ఫోకస్ మొత్తం సరిహద్దు వెంబడి ఉన్న పంజాబ్, రాజస్థాన్, జమ్ముకాశ్మీర్‌లపైనే ఉన్నట్లు తెలుస్తోంది. క్షిపణితరహాలో ఉన్న ఈ సిలిండర్లు జేతువాల్‌గ్రామంలో కొన్ని చోట్ల పడి ఉన్నాయని గ్రామస్తులు ఫిర్యాదులుచేసారు. రాత్రి 1.30 గంటలు దాటిన తర్వాత ఈ పరికరాలు కనిపించాయని, అయితే ఎలాంటి ఆస్తినష్టం జరగలేదని వారు తెలిపారు. బల్‌దేవ్‌సింగ్, మఖాన్‌సింగ్ వ్యవసాయ పొలాల్లో పడి ఉన్నాయని, అయితే ఇప్పటివరకూ ఎలాంటి పేలుళ్లు సంభవించలేదని అధికారులు తెలిపారు. అయితే పోలీసులు, ఫోరెన్సిక్ విభాగం నిపుణులు ఈ క్షిపణి తరహా సిలిండర్లను పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్మీ అధికారులకు కూడా వీటిపై సమాచారం ఇచ్చినట్లు సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. రాత్రి 1.30 గంటల ప్రాంతంలో అమృత్‌సర్ వాసులకు వరుసవెంబడి కాల్పులశబ్దాలు వినిపించాయని చెప్పారు. రాత్రి.1.30 గంటల తర్వాత మూడు పేలుళ్లజరిగాయని, పవిత్రనగరంలో ఈశబ్దాలతో ప్రజలు భయపడిపోయినట్లు అధికారులుతెలిపారు. అయితే జిల్లా యంత్రాంగం ఎలాంటి ఆందోళన వద్దని, భయం వలదని వెంటనే అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించింది. ఘగ్‌వాల్ గ్రామంనుంచి తెల్లటి సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణిని స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అశోక్‌కుమార్ అనే ఇంటియజమాని ఆవరణలో పడి ఉన్నట్లు గుర్తించారు.

పేలుడు శబ్దంకూడా భారీగా వినిపించిందని, గ్రామస్తులంతా లేచి సోదాలు చేసారన్నారు. సమాచారం రావడంతో వెంటనే ఈ సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పుకార్లు, విషప్రచారాలను నమ్మవద్దంటూ ఎన్డీఆర్‌ఎఫ్ అధికారులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. బిఎస్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ అధికారులు మొత్తం సరిహద్దురక్షణలో ఉన్నారని, ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురయినా తక్షణ చర్యలు తీసుకుంటామని పోలీసులు ప్రజలకు భరోసా ఇచ్చారు. నేషనల్ హెల్‌మిషన్ డైరెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్రంలోని అందరు వైద్య అధికారులకు శెలవులు రద్దుచేసారు. అత్యవసరవిధులకు సైతం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీచేసారు. పంజాబ్‌లోని ఆరు సరిహద్దుజిల్లాలు ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్; ఫాజిల్కా, అమృత్‌షర్, గురుదాస్‌పూర్, తరన్‌తరన్‌జిల్లాల్లోని అన్ని స్కూళ్లను మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



## భారత్‌పై ప్రతీకార దాడులకు పాక్ సైన్యానికి పూర్తి స్వేచ్ఛ -ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్, మే 8:** భారత సైనిక దాడులకు స్పందనగా తమ దేశ సాయుధదళాలు ప్రతీకార దాడులుచేసే అధికారం ఉందని పాకిస్థాన్ జాతీయ భద్రతా మండలి ప్రకటించింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా మండలి సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో పాక్ మంత్రులు, వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని సర్వీసుల అధిపతులు సీనియర్ అధికారులు హాజరయ్యారు. భారత్‌నుంచి వస్తున్న దాడులను ప్రతిఘటించేందుకు త్రివిధ దళాలకు రక్షణ వ్యవస్థలకు పూర్తిస్వేచ్ఛఇస్తూ ప్రతిఘటించే అధికారం వారికి ఉందని ఎన్ఎస్ఎ వెల్లడించింది. భారత్ దాడులకు ధీటుగా ప్రతిఘటించేందుకు మూడు దళాలకు పూర్తి అధికారాలను కల్పిస్తున్నట్లు ఎన్ఎస్ఎ వెల్లడించింది.

## పాక్ మిలిటరీ వాహనంపై బలూచ్ లిబరేషన్ బాంబు దాడి

### 14 మంది సైనికుల మృతి

**ఇస్లామాబాద్, మే 8:** బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) వరుస దాడులతో పాకిస్థాన్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ సైనిక వాహనంపై బిఎల్ఎ దాడి చేసింది. ఐఇడి బాంబులతో పాకిస్థాన్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బిఎల్ఎ దళాలు ఐఇడి పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బిఎల్ఎ రిమోట్ కంట్రోల్ ఐఇడి దాడి చేసింది.

ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదార్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బిఎల్ఎ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఇడి పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బిఎల్ఎ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతేకాకుండా పాక్ ఆర్మీపై బిఎల్ఎ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీనికి కిరాయి ముఠాగా ఆ ప్రకటనలో తెలిపింది.

కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థాన్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్చి జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఇడితో పేల్చేశారు. ఈ పేలుళ్లలో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది.

మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాక్ అధికారులు ధ్రువీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లలతో మందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడంతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.



## జస్టిస్ ఎన్వీ రమణ ప్రజల న్యాయమూర్తి

### జస్టిస్ గవాయి ప్రశంసలు

**న్యూఢిల్లీ, మే 8:** భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను కాబోయే సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ 'ప్రజల ప్రధాన న్యాయమూర్తి'గా అభివర్ణించారు. సామాన్యులకు న్యాయాన్ని చేరువ చేయడంలో జస్టిస్ రమణ దార్శనికతను, ఆయన చేసిన విశేష కృషిని జస్టిస్ గవాయ్ కొనియాడారు. జస్టిస్ ఎన్వీ రమణ వివిధ సందర్భాల్లో చేసిన ప్రసంగాల సంకలనమైన నెరేటివ్స్ ఆఫ్ ద బెంచ్ ఏ జడ్జ్ స్పీక్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం న్యూఢిల్లీలోని ఢిల్లీ హైకోర్టు ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయమూర్తులు సాధారణంగా ప్రజలతో మమేకం కారని, ఒంటరిగా ఉంటారనే అపోహను జస్టిస్ రమణ ఛేదించారని జస్టిస్ గవాయ్ అన్నారు. 'ప్రజల వద్దకు వెళ్లాలని, వారితో మమేకం కావాలని విశ్వసించిన వ్యక్తి జస్టిస్ రమణ. ఆయన నిజంగా ప్రజల భారత ప్రధాన న్యాయమూర్తి అని నేను భావిస్తున్నాను. బహుశా న్యాయమూర్తులు ప్రజల నుంచి వేరుగా ఉంటారన్న అడ్డుగోడను తొలగించిన తొలి సిజెఐలలో ఆయన ఒకరు' అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

మే 13న ప్రస్తుత సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ అనంతరం, మే 14న సిజెఐగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ గవాయ్, తనకు, జస్టిస్ రమణకు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు మధ్య మూడు ఉమ్మడి అంశాలు ఉన్నాయని తెలిపారు. మేముగ్గురం గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చాం. ముగ్గురం వ్యవసాయ కుటుంబాలకు చెందిన వాళ్లం. అలాగే, మేమంతా తొలితరం న్యాయవాదులం అని ఆయనవివరించారు. 2021లో జస్టిస్ రమణ సిజెఐగా ఉన్న సమయంలో ఒకేసారి తొమ్మిది మంది న్యాయమూర్తులు సుప్రీంకోర్టులో ప్రమాణ స్వీకారం చేయడం చరిత్రాత్మక ఘట్టమని గుర్తుచేశారు. ఆ రోజు ప్రమాణం చేసిన వారిలో ఒకరైన జస్టిస్ బివి నాగరత్న, భవిష్యత్తులో భారత తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

ఈ లక్షణాలన్నీ ఆయన తీర్పుల్లోనూ, ఈ పుస్తక రూపంలో మనముందున్న ప్రసంగాల్లోనూ ప్రతిఫలిస్తాయి అని జస్టిస్ గవాయ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్ కూడా మాట్లాడుతూ జస్టిస్ రమణ నిత్యం సమాజ శ్రేయస్సు గురించే ఆలోచించేవారని కొనియాడారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ రమణను ప్రజా స్నేహితుడుగా అభివర్ణించారు. అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ కేవలం వివాదాలను పరిష్కరించే సంస్థ మాత్రమేకాదని, అది రాజ్యాంగ నైతికతకు ప్రతీక అని, సామాన్యుడికి మిగిలిన చివరి ఆశా కిరణాల్లో ఒకటని అన్నారు. తాను సిజెఐగా ఉన్న సమయంలో న్యాయవ్యవస్థలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం, కోర్టు విచారణ ప్రక్రియలో భారతీయ భాషలను భాగం చేయడం, ప్రజలకు నాణ్యమైన న్యాయ సహాయం అందేలా చూడటం వంటి అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ పుస్తకం న్యాయ సిద్ధాంతాలపై వ్యాఖ్యానం కాదని, విద్యార్థి నాయకుడిగా, కార్మిక సంఘ కార్యకర్తగా, పాత్రికేయుడిగా, న్యాయవాదిగా, న్యాయమూర్తిగా తాను పొందిన అనుభవాల నుంచి రూపుదిద్దుకున్న ఆలోచనల సమాహారమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఏడు లక్షల క్రిమినల్ అప్పీళ్లు

**న్యూఢిల్లీ, మే 8:** దేశంలో హైకోర్టు జడ్జీల నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్‌లోని హై కోర్టుల్లో 7 లక్షల క్రిమినల్ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. ఈ క్రమంలో హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన పేర్లను త్వరగా సిఫారసు చేయాలని కేంద్రాన్ని కోరింది. దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అలహాబాద్ హైకోర్టులో గరిష్ఠంగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అలహాబాద్ హై కోర్టులో 79 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 11 మందే పనిచేస్తున్నారని స్పష్టం చేసింది. అలాగే 94 మంది ఉండాల్సిన బాంబే హైకోర్టు 66 మంది న్యాయమూర్తులతో పనిచేస్తోందని వెల్లడించింది. కలకత్తా హై కోర్టులో మొత్తం 72 మంది న్యాయమూర్తులు ఉండాలి. అక్కడ 44 మంది న్యాయమూర్తులతో హైకోర్టు పనిచేస్తోంది. దిల్లీ హైకోర్టులో ప్రస్తుతం 41 మంది జడ్జీలు ఉన్నారు. అక్కడ సాధారణంగా 60 మంది న్యాయమూర్తులు ఉండాలి. హై కోర్టు న్యాయమూర్తుల కొరత వల్ల క్రిమినల్ అప్పీళ్లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను అరికట్టాల్సి ఉందని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొలీజియం సిఫార్సులను త్వరగా క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం కోరింది. హైకోర్టు జడ్జీల నియామకానికి సంబంధించిన పెండింగ్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం త్వరగా క్లియర్ చేస్తుందని ఆశిస్తున్నామని పేర్కొంది. కాగా, కేంద్ర ప్రభుత్వం వద్ద 2023 నాటి నాలుగు సిఫార్సులు, 2024లో చేసిన 13 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే చర్యల్లో భాగంగా న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీంకోర్టు ఇటీవలే ప్రకటించింది. న్యాయమూర్తులు స్వయంగా అందజేసిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్ సైట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. వెబ్ సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.

9-5P6fHMNWJQEfffff.qxd:9-5P6fHMNWJQE.qxd 09/05/25 12:27 AM Page 1



# మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రుణ సదుపాయం

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** మహిళా సంఘాలకు గత యేడాది లక్ష్యానికి మించి రుణ సదుపాయం కల్పించామని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ప్రజాభవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సెర్ప్ వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా ఆర్థిక సాధికారతకు ఆలంబనగా నిలుస్తున్న నిలుస్తున్న సెర్ప్ బ్యాంక్ లింకేజీ వార్షిక కార్యాచరణను ఆవిష్కరిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత యేడాడితో పోలిస్తే అదనంగా గత ఏడాది రూ.5 వేల కోట్ల రుణాలు ఇప్పించామని ఇది మహిళా సంఘాల చరిత్రలో ఒక రికార్డు సృష్టించామన్నారు. గత ఏడాది యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేసుకున్నట్లు గానే ఈ సంవత్సరం కూడా ఈ యాక్షన్ ప్లాన్ విజయవతం చేయాలన్నారు. అంతే కాకుండా యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా మహిళా సంఘాలకు రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలన్నారు. రుణాలను తిరిగి చెల్లించడంలో మహిళా స్వయం సహాయక బృందాలు తమ నిబద్దతను చాటుకున్నాయన్నారు. పెద్ద, పెద్ద పారిశ్రామిక వేత్తలు, సూటు, బూటు వేసుకున్న వ్యక్తులు బ్యాంకులుకు కన్నాలు వేస్తుంటే స్వయం సహాయక సంఘాలు మాత్రం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లిస్తున్నాయన్నారు. అయినా మహిళా స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు భయపడుతున్నారన్నారు. మహిళా సంఘాల తరవును మేము బ్యాంకులకు గ్యారెంటీ ఇస్తున్నట్లు ప్రకటించారు. మహిళా సంఘాలు తీసుకునే ప్రతిపై చెల్లిస్తామని ఆమె బ్యాంకర్లకు భరోసా ఇచ్చారు. మహిళా స్వయం సహాయక బృందాలు స్వయం ఉపాధి స్థాయి నుంచి సంపద సృష్టించే స్థాయికి ఎదిగాయన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్చే లక్ష్యంగా ,అందరిని కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయకరణ చేయక ముందు బ్యాంకలన్నీ పట్టణాలకే పరిమితమైట్లు ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. బ్యాంకులను జాతీయకరణ చేయడంతో బ్యాంకులన్నీ పల్లెలకు తరలి వెళ్ళాయని అక్కడి పేదలకు లోన్లు కూడా ఇస్తున్నాయన్నారు. అందుకే మహిళా శక్తి పథకానికి ఇందిరమ్మ పేరుపెట్టుకున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకర్లు ఇచ్చే లోన్లు దేశ ప్రగతికి ఉపకరిస్తాయని, అందుకే బ్యాంకర్లు తమ సహకారాన్ని మరింత విస్తరించాలన్నారు.

బ్యాంకు లోన్లకు దూరంగా ఉన్న వర్గాలను గుర్తించి లోన్లు ఇప్పించే విధంగా అధికారులు కృషి చేయలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలు తీసుకుబోయే మొత్తం రుణాలను తిరిగి చెల్లిస్తామని బ్యాంకర్లకు ఆమె హామీ ఇచ్చారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడంలో టార్గెట్ రీచ్ అయిన బ్యాంకర్లను మంత్రి సీతక్క ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌డి కార్యదర్శి లోకేష్‌కుమార్, సెర్ప్ సీఈవో దివ్యాదేవరాజన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూసీ పరీవాహక ప్రాంతాలను పరిశీలించిన ఎంఆర్‌డిసిఎల్ ఎండి ఇవి నర్సింహారెడ్డి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి పనుల్లో భాగంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లను ఎంఆర్‌డిసిఎల్ ఎండి ఇవి నరసింహారెడ్డి పర్యటించారు. గురువారం ఈ రెండు రిజర్వా యర్ల పరిసర ప్రాంతాలను ఉన్నతాధికారుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ల స్టోరేజ్ సామర్థం, అందులోకి వచ్చే ఇన్, ఔట్ ఫ్లోకు సంబంధించిన వివరాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ ఎండికి వివరించారు. అనంతరం మూసిలోకి మంచినీటిని విడుదల చేయ డం, దానికి సంబంధించి ఇతర సాంకేతిక అంశాలపై అధికారులతో ఎండి అధికారులతో సమగ్రంగా చర్చించారు. మూసి, ఈసా నదుల పొడవునా బాపూఘాట్ వరకు విస్తరించి ఉన్న ప్రాంతానికి సంబంధించిన వివరాలను ఆరా తీసారు. ఈ పర్యటనలో ఎంఆర్‌డిసిఎల్ జాయింట్ ఎండి గౌతమి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ, చీఫ్ ఇంజినీర్ దత్తుపంత్, మెయిన్ హార్ట్, జలమండలి సూపరింటెండెంట్ ఇంజినీర్ బ్రిజేశ్ పాల్గొన్నారు.

# విద్యను సమాజ ఉన్నతికి వినియోగించాలి

## ఐఐఎం కాశీపూర్ స్నాతకోత్సవంలో రిలయన్స్ సలహాదారు అలోక్‌అగర్వాల్




**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** విద్యను కేవలం వ్యక్తిగత కెరియర్ కోసం మాత్రమే కాకుండా ప్రజల జీవనవిధానం మెరుగు పరచడంతోపాటు సమాజ ఉన్నతికి వినియోగించాలని రిలయన్స్ సీనియర్ సలహాదారు అలోక్ అగర్వాల్ పిలుపు నిచ్చారు. ఐఐఎం కాశీపూర్ 12వ స్నాత కోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లింగవివక్ష, ఆర్థిక అంతరాలు లేని సమాజం నిర్మాణంకు ప్రస్తుతం రోజు రోజుకు కొత్తను సంతరించుకొంటున్న సాంకేతిక అంశాలను ఉపయోగిం చుకోవాలని ఆయన సూచించారు. కృత్రిమ మేథా, ఉపగ్రహాలు అద్భుతమైన వేగంతో ఆవిష్క రణలు జరుపు కొంటున్నామని అన్నారు. తొలి రోజుల్లో టెలెక్స్ మిషన్, కంప్యూ టర్ బ్యాంకు ఆఫ్ అమెరికా వద్ద చూసినప్పుడు ఎంతోగొప్పగా ఉండేదని ఇప్పుడు ప్రతి వ్యక్తి చేతిలో ఒక ఐస్‌క్రీమ్‌లా మారి పోయిందని ఆయన అన్నారు. మహిళలు అత్యధికంగా ప్రతిభ చూపుతున్నారని ఎంబిబిఎ ఇఎంబిఎలో ఐదు బంగారు, నాలుగు వెండి, ఒక కాంస్య పతకాలు లభించాయని ఆయన తెలిపారు. 24 మంది విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించారని ప్రతిష్టాత్మక డైరెక్టర్ మెరిట్ జాబితా కింద వారికి సర్టిఫికెట్ ఇచ్చిసత్కరిస్తున్నామని తెలిపారు. 12వ స్నాతకోత్సవంలో 598 మందికి పట్టాలు అందించామని తెలిపారు. 33శాతంకుపైగా మహిళలు ఉన్నారంటే లింగవివక్ష లేని సమాజ నిర్మాణం భారతదేశంలో నానాటికి నిర్మితమవుతుందని అన్నారు. కాశీపూర్ ఐఐఎం డైరెక్టర్ సోమనాథ్ చక్రవర్తి తదితరులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.

# తల్లిదండ్రుల్లా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

## 132 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు నియామక పత్రాలు

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ (హెచ్‌డబ్ల్యూఒ)లంటే తల్లిదండ్రుల్లా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని.. విద్యార్థుల్లో కాన్ఫి డెన్స్‌ను అభివృద్ధి చేస్తూ వారికి భవిష్యత్ మార్గదర్శకులుగా ఉండాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. బిసి సంక్షేమ శాఖలో నూతనంగా నియామకైన 132 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌కి సచివాలయంలో గురువారం నియామక పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాలమాయాదేవి, బిసి గురుకుల సొసైటీ సెక్రటరీ సైదులు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు నూతి శ్రీకాంత్ గౌడ్, మెట్టు సాయికుమార్, జైపాల్, జ్ఞానేశ్వర్, కాల్వ సుజాత, వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌గా నూతనంగా నియామక పత్రాలు పొందుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా బిసి సంక్షేమ శాఖ కుటుంబంలో చేరుతున్నారని.. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఇది ఆశ్రమమని అన్నారు. ఉపాధ్యాయ, డాక్టర్, జర్నలిజం, రాజకీయాలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వృత్తిలో ఒక గౌరవాన్ని సాధించుకుంటామన్నారు. రాష్ట్రంలో 703 హాస్టల్స్ ఉంటే వాటిలోని ఖాళీల భర్తీ పూర్తి చేశామన్నారు. డిసెంబర్ 7, 2023న ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. విద్యార్థులకి మెస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని.. బలహీన వర్గాల శాఖ కుటుంబ గౌరవాన్ని పెంపొందించాలన్నారు. పెద్దలకే పరిమితం అయిన సన్న బియ్యం సామాన్యుడి వరకు ప్రభుత్వం అందిస్తుందని.. బలహీన వర్గాల శాఖ మంత్రిగా తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా కుల సర్వే చేశామన్నారు. వెల్ఫేర్ హాస్టల్ అన్నిటి కంటే మార్గదర్శకత్వంగా ఉండాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో చాలా ఏళ్ల తరువాత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నియామకాలు జరిగాయని బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్ అన్నారు. హాస్టల్‌లో చదువుకునే పిల్లలు బాగా చదవాలన్నా.. మంచి క్రమశిక్షణ రావాలన్నా హాస్టల్ వార్డెన్‌లే చూసుకుంటారని అన్నారు. మీ దగ్గర చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నత శిఖరాలకు వెళతారో అదే మీ సక్సెస్ అని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కన్నుమూత

**హైదరాబాద్ (ఉప్పల్), మే 8, ప్రభాతవార్త:** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి(80) గురువారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం మృతి చెందినట్లు మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి సోదరుడు ప్రస్తుత ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి హబ్సిగూడలోని ఆయన నివాసానికి తరలించారు.



బండారి రాజిరెడ్డి (ఫైల్)

బండారి రాజిరెడ్డి మృతి పట్ల సిఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి కెటిఆర్ తీవ్ర సంతాపం తెలిపారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పలువురు పార్టీల నేతలు, కాలనీ సంఘాల అధ్యక్షులు నివాళులు అర్పించారు. గత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నుంచి పోటీ చేసి తొలిసారిగా ఉప్పల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. టిటిడి బోర్డు మెంబర్‌గా, కైలాసగిరి భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయం ఛైర్మన్‌గా ఆయన పనిచేశారు. బండారి రాజిరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం కీసరలోని ఆయన వ్యవసాయం క్షేత్రంలో జరుగుతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# మూడు కేసుల్లో 14 కిలోల గంజాయి పట్టివేత

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** భువనేశ్వర్ నుంచి ముంబాయి వయా సికింద్రాబాద్ మీదుగా వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి రవాణ అవుతుందనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్, సిడి, సిఐలు, వెంకటేశ్వర్లు, నాగరాజు సిబ్బంది కలిసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఖాజి పేట్ నుంచి సికింద్రాబాద్ వరకు తనిఖీలు నిర్వహిస్తు వచ్చారు. అనుమానం వచ్చిన బ్యాగ్‌లో తనిఖీలు నిర్వహించగా మూడు గంజాయి ప్యాకెట్లు లభించాయి. కాని గంజాయిని తీసుకు వెళ్తున్న వ్యక్తి మాత్రం తప్పించుకున్నట్లు సీఐలు తెలిపారు. పట్టుకున్న గంజాయిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించి కేసు నమోదు చేశారు. వైఎంసీఏ నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆటోల్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్ బీ టీమ్ ఎస్సై బాలరాజు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు ఆటోల్లో 2.5 కేజీల గంజాయి పట్టుబడింది. విక్కి పటేల్ అనే వ్యక్తి ధూల్‌పేట్‌లో ఒక వ్యక్తి వద్ద 2.5 కేజీల గంజాయిని కొనుగోలు చేసి తీసుకొని వచ్చి నారాయణగూడ వైఎంసీ ప్రాంతంలో తీసుకవచ్చిన గంజాయిలో సమంత్ అనే మరో ఆటో డ్రైవర్‌కు ఇస్తున్న ఎస్‌టిఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది దాడిచేసి పట్టుకున్నారు. ఈ కేసుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని, రెండు ఆటోలను మూడు సెల్ ఫోన్‌లను సీజ్ చేసి నారాయణ గూడ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. దూల్‌పేట రహీంపుర ప్రాంతంలో ప్రాంతంలోని ఒక గృహంలో గంజాయి అమ్మకాలు జరుపుతుండగా హెచ్ టిఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది నిందితులను పట్టుకున్నారు. గంజాయి అమ్మకాలుతున్న వారి వద్ద 1.518 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, ధర్మసింగ్, మహేష్‌సింగ్, మనోజ్‌సింగ్‌లను అరెస్టు చేసి దూల్‌పేట్ స్టేషన్‌లో అప్పగించారు. ధూల్‌పేట్‌లో కమలాబాయి అనే మహిళకు స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జ్యోతి మూడు నెలల జైలు శిక్ష విధించారు.

# తెలంగాణ మిర్చి రైతులకు మోడీ ప్రభుత్వం అండ

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవ.. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం వర్తింపచేస్తామన్న కేంద్రం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం(ఎంఐఎస్)లోని ప్రైస్ డెఫిషియెన్సీ పేమెంట్‌ను అమలు చేయడం ద్వారా తెలంగాణ మిర్చి రైతులకు లబ్ధిచేకూరనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. పంట పండించేందుకయ్యే ఖర్చుకన్నా తక్కువ మొత్తానికి మార్కెట్లో విక్రయించాల్సిన పరిస్థితి వచ్చినపుడు కనీసం పండించేందుకు అయిన ఖర్చును అయినా అందిస్తూ మిర్చి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండటానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. ఎంఐఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పథకాన్ని తెలంగాణలో అమలు చేయడానికి సుముఖంగా ఉన్నామని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ శాఖకు కేంద్ర వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలోని మిర్చి రైతులకు ఎలాంటి నష్టం చేకూరకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏప్రిల్ 4న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ రాశారు. ఖమ్మం, మహబూబాబాద్, జోగుళాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో రైతులు ఎక్కువగా మిర్చి పంట పండిస్తారని, వారికి బహిరంగ మార్కెట్‌లో సాగుధర కన్నా తక్కువ ధర వస్తుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకోవాలని ఆ లేఖలో కోరారు. దీనిపై కేంద్ర వ్యవసాయ శాఖ స్పందిస్తూ 2024-25 లో ఈ పథకం కింద తెలంగాణలో ఉత్పత్తి అయిన మిర్చి పంటలో 1,72,135 మెట్రిక్ టన్నుల పంటకు (తెలంగాణలో ఉత్పత్తి అయ్యే మొత్తం 6,88,540 మెట్రిక్ టన్నుల మిర్చి పంటలో 25 శాతం) ఈ పథకాన్ని వర్తింపజేస్తామని వెల్లడించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద మార్కెట్ ధరకు, సాగు ఖర్చుకు మధ్య వ్యత్యాసాన్ని రైతులకు చెల్లిస్తామని వెల్లడించింది. మిర్చి పంటకు ఎంఐఎస్ ధరను క్వింటాల్‌కు రూ.10,374గా నిర్ధారించింది. ఎంఐఎస్‌కు, మార్కెట్ ధరకు మధ్య వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలుత రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మిర్చి రైతులకు జరుగుతున్న నష్టంపై దృష్టి సారించాలన్నారు. ఈ ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాల్సి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుందని కేంద్ర వ్యవసాయశాఖ వివరించింది. పంటల ధరల హెచ్చుతగ్గులు వచ్చినప్పుడు రైతులకు కనీస ధర రావాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆయ సురక్షన్ అభియాన్ (పిఎం ఆశ) పథకాన్ని తీసుకొచ్చింది. అందులో భాగంగా మిర్చి సహా హార్టికల్చర్ ఉత్పత్తుల కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీంను తీసుకొచ్చిందన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం

## జెఎన్‌టియు - టిసిఎస్ ఐయాన్ ఒప్పందం

### మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గురువారం సచివాల యంలో మంత్రి సమక్షంలో హైదరాబాద్ జెఎన్ టియు - టిసిఎస్ ఐయాన్ సంస్థల మధ్య అవగా హన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీధర్ బాబు తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం అన్నారు. దీనిని అర్థం చేసుకున్నందునే శిక్షణ పైన దృష్టి సారించామన్నారు చదువు పూర్తి చేసే సమయానికి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశంలో నైపుణ్యం పెంచగలిగితే ఉద్యోగాలు ఇవ్వడం కోసం కంపెనీలు వాటికవే పరుగెత్తుకుంటూ వస్తాయి. టిసిఎస్ ఐయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల 20 వారాలకు వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. ఆ సంస్థతో ఎంప్యానెల్ అయిన మూడు వేలకు పైగా కంపెనీలు వీరిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు కల్పిస్తాయి. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్‌టియు కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం అన్నారు.

గత ఏడాది దేశంలో యువత ఉపాధి కల్పన 2023లో 44.3శాతం, 42.6శాతానికి పడిపోయిందన్నారు. తెలం గాణలో ఈ పరిస్థితి లేకుండా చూసేందుకే నైపుణ్య శిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో టిసిఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, స్కిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ స్మృతి ముల్యే, జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ప్రొ. టి కిషన్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఐటి సలహాదారు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రవాదరహిత తెలంగాణగా మార్చాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌దే

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** తీవ్రవాదరహిత తెలంగాణగా మార్చాల్సిన బాధ్యత సిఎం రేవంత్‌రెడ్డిపై ఉందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి, భారత సైన్యానికి సహ కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా అక్రమ వలసదారులను యుద్ధ ప్రాతి పదికన గుర్తించి తిప్పిపంపే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మరోవైపు దేశ సమగ్రతపై దాడి జరిగిన నేపథ్యంలో భారత సైన్యం మహిళా సైనికులు అత్యంత సాహసోపేతంగా మాతృమూర్తులను సింధూరాన్ని తుడిచివేసిన ఉగ్రవాదులపై దాడి చేసి బుదులు తీర్చుకుంటే ఇక్కడున్న కొంతమంది కుహనా మేధావులు ఆపరేషన్ సిందూర్‌ను హేళన చేసేలా సామాజిక మాధ్య మాల్లో పోస్టులు చేయడం దురదృష్టకరం అన్నారు. ఒక యూని వర్సిటీలో బాధ్యతగల స్థానంలో ఉన్న సూరెపల్లి సుజాత సామాజిక మాధ్య మాల్లో దేశం పట్ల, ఆపరేషన్ సింధూర్ పట్ల హేళనగా పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సుజాతపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వలసదారులపై కఠిన చర్యలు ఏవి?

## ఒవైసి సోదరుల పార్టీని నొప్పించకూడదనే భయమా?

## ఏదైనా రాజకీయ లెక్కలా?: బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్



**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** దేశంలో గత యూపిఏ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారుల విషయంలో కనికరంతో, దయ చూపింది. దీంతో ఉగ్రవాద ఘటనల ద్వారా మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో మీడియాతో మాట్లాడారు. దేశంలో విదేశీ వలసదారులు అక్రమంగా నివసించడంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టమైన గైడ్‌లైన్లు ఇచ్చింది. అక్రమ వలసదారులను, వీసా గడువు ముగిసినా ఇక్కడే నివసిస్తున్న విదేశీ యులను, పాకిస్థాన్ జాతీయులను తక్షణమే గుర్తించి, వారిని స్వదేశాలకు పంపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. కానీ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదు. తెలంగాణలో అక్రమ వలసదారులు ఎంతమంది ఉన్నారో అనే విషయంపై నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద చర్యలకు సహకరిస్తున్న లోకల్ స్లీపర్ సెల్స్ రహస్యంగా రాష్ట్రంలో పనిచేస్తున్నాయని ఐబి, ఎన్‌ఐఏ హెచ్చరిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు సీరియస్‌గా స్పందించడం లేదు? కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ వలసదారుల విషయంలో ఇంతవరకు నివేదిక ఇవ్వలేదన్నారు. తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో పాతబస్తీ ప్రాంతంలో వేలాది మంది అక్రమ వలస దారులు నివసిస్తున్నారు. వీరంతా నకిలీ ఆధార్ కార్డులు, ఇతర పత్రాలు సృష్టించుని, వివిధ సంస్థల సహకారంతో రాష్ట్రంలో, దేశంలో సమస్యలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నట్లుగా అనేకసార్లు హెచ్చరించింది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోలేదు. ఇప్పటికే దేశంలో జరిగిన కొన్ని ఉగ్ర దాడుల ఘటనల్లో హైదరాబాద్‌తో సంబంధం ఉన్నట్లు బయట పడిందన్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ వలసదారులను గుర్తించడం, అరెస్ట్ చేయడం వంటి చర్యలు చేపట్టడంలో ఎందుకు విఫలమవుతుందని ప్రశ్నించారు. ఓవైసీ సోదరుల పార్టీని నొప్పించకూడదనే భయమా? ఏదైనా రాజకీయ లెక్కలా? అంటూ ప్రశ్నించారు.

**అక్రమ వలసదారులను పంపించేందుకు సిఎంకు భయమెందుకు? ఆకుల విజయ**

తెలంగాణలో అక్రమంగా నివాసముంటున్న వలసదారులను పంపించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు భయపడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ ప్రశ్నించారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో సమావేశంలో మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అక్రమ వలస దారులను గుర్తించి, వారిని తిరిగి వెనక్కి పంపి వేయాలని అన్ని రాష్ట్రాలకు సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సూచిం చారు. తెలంగాణ రాష్ట్రంలో అక్రమ వలసదారులు ఎంతమంది ఉన్నారు? ఎంతమందిని బయటకు పంపారు? అనే వివరాల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారత పౌరుడు దేశభక్తిని చాటుకోవాలని, దేశగడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరు దేశం పేరును కాపాడాలి. దేశం గురించి గర్వంగా చెప్పుకోవాలన్నారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల బీమా..చెక్కు అందజేత

**మంగళగి, మే 8, ప్రభాతవార్త:** గత మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానికి చెందిన టీడీపీ కార్యకర్త కోటేశ్వరరావు కుటుంబానికి రూ.5లక్షల బీమా చెక్కును గురువారం గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి లు పార్టీ నేతలతో కలిసి అందజేశారు.



కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు హామీ హామీ ఇచ్చారు. బీమా చెక్కును మంజూరు చేయించిన నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు, సీఎం చంద్రబాబు నాయుడు కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవోపేతంగా ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాలు

**పొన్నూరు, మే 8, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ దశావతారముల దేవాలయంలో గురువారం ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ధ్వజ స్థంభం శిథిలావస్థకు చేరడంతో దాతలు తాడేపల్లి సత్యమూర్తి దంపతులు ముందుకు వచ్చి ధ్వజస్థంభం ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన పూజాధికార్యక్రమాలు మూడు రోజుల నుంచి జరిగాయి.



చివరి రోజు అయిన గురువారం ధ్వజస్థంభాన్ని నిర్ణయించిన సుమూహూర్తానికి అర్చకస్వాములు ప్రతిష్ఠించారు. అనంతరం స్వామివారికి శాంతి కళ్యాణం నిర్వహించారు. ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాన్ని తిలకించేందుకు పొన్నూరు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాయామశాల ప్రారంభం

**నరసరావుపేట, మే 8 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్దుల కొరకు ప్రత్యేకంగా నూతన వ్యాయామశాలను ప్రారంభించారు. కళాశాల కార్యదర్శి షేక్ కరీం మోహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్ షరీఫ్‌లతో పాటు కార్యక్రమానికి విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాంబాబు హాజరై జిమ్‌ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ



విద్యార్దులకు చదువుతో పాటు శారీరక ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. అధునిక వ్యాయామ పరికారాలు ఏర్పాటు చేయటం పట్ల కళాశాల యాజమాన్యంకు అభినందనలు తెలిపారు. విద్యార్దులు తమకు కేటాయించిన సమయాలలో జిమ్‌ను వినియెగించుకోవాలని వారు సూచించారు. కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్దులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

9-5P g7exHMNWJQE.qxd:9-5P g7exHMNWJQE.qxd 09/05/25 12:36 AM Page 1



# అన్నవరం సత్యదేవునికి పట్టువస్త్రాలు



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 8, ప్రభాతవార్త** అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామివార్ల దేవస్థానంలో జరుగుతున్న కళ్యాణోత్సవాలకు శ్రీ స్వామివారి తోబుట్టువు బెజవాడ దుర్గమ్మ తరపున గురువారం పట్టువస్త్రాలను అందించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయ ప్రధానార్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వేదపండితుల బృందం, అర్చకస్వాములు, శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి చేరుకుని అక్కడ శ్రీ స్వామివారికి అందించే పట్టువస్త్రాలను ఆలయాధికారులకు అందించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, సన్నాయి నాదాల నడుమ పట్టువస్త్రాలను పూర్ణకుంభంతోస్వాగతం పలికి శ్రీ సత్యనారాయణ స్వామివార్ల దేవస్థానం బృందం పట్టువస్త్రాలను అందుకుని శ్రీ స్వామివారి వద్ద వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలను తీసుకుని వచ్చిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం బృందంకు శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివార్ల దర్శనంతో పాటు ప్రసాదాలు, మెమొంటో, శేషవస్త్రం సమర్పించి వేదాశీర్వచనాలందించారు. దుర్గమ్మ ఆలయానికి భక్తుల విరాళాలు: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష 11 వేలను విరాళంగా గురువారం విజయవాడకు చెందిన టి హనుమంతరావు వారి కుటుంబసభ్యులతో కలిసి ఆలయాధికారులకు అందించారు. అలాగే దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు గుంటూరుకు చెందిన బి కోట్య నాయక్ రు.1లక్ష 116ల విరాళాన్ని గురువారం ఆలయాధికారులకు అందించారు. ఈ సందర్భంగా దాతలకు దుర్గమ్మవారి దర్శనం కలిగించిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# టమోటా సాగు భారమై యువరైతు బలవన్మరణం

**చౌడేపల్లి, మే 8 ప్రభాతవార్త** టమోటా సాగు యువరైతు ఉసురు తీసింది...గతంలో చేసిన అప్పుకు ప్రస్తుతం సాగుచేసిన రుణం తోడు కావడం వెరసి మోపుడు అప్పులు పెనుభారం కావడంతో యువరైతు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన గురువారం చిత్తూరు జిల్లా చౌడేపల్లిలో చోటు చేసుకొంది. ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు... మండలంలోని ఎ.కొత్తకోట పంచాయతీ శివపురం అగ్రహారంకు చెందిన లోకేష్(26) వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నాడు. తండ్రి కమలాకర్ మహారాష్ట్ర పూణేవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఒక్కగానొక్క కుమారుడైన లోకేష్ చిన్నతనం నుంచి కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. ఈక్రమంలో తనకున్న ఎకరా పొలంలో ఇటీవల టమోటా సాగు చేసాడు. గత 10రోజులుగా టమోటాకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చేదెలా అంటూ ప్రతిరోజు ఇంట్లో తెలిపేవాడు. టమోటా పంట దిగుబడి ఆశాజనికంగా వున్నప్పటికీ ఇటీవల మరింత ధర తగ్గిపోవడంతో యువరైతు మనస్తాపానికి గురై తన సెల్‌ఫోన్‌లో బుధవారం రాత్రి " ఐయామ్ వెరీ సారీ "అని స్టేటస్‌లో పెట్టి కనిపించకుండా పోయాడు. ఉదయాన్నే కీలేరుకింద తన పొలానికి పక్కనే వున్న చింతచెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. గుర్తించిన స్థానికులు తల్లి హేమావతికి తెలియజేసారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వివరించారు. భర్త చనిపోయిన తర్వాత ఉన్న ఒక్క బిడ్డను చూసుకొని జీవిస్తున్న తల్లికి లోకేష్ మరణం జీర్ణించుకోలేక పోతోంది.

# కోనకు పల్లకీలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుడు



**రాపూరు (నెల్లూరు), మే 8, ప్రభాతవార్త** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు బ్రహ్మోత్సవాలకు పెళ్ళి కొడుకుగా ముస్తాబై ఉభయ నాంచారులతో కలిసి గురువారం గోనుపల్లి గ్రామం నుండి పెంచలకోనకు పల్లకీలో బయలుదేరి వెల్లారు. ఈ సందర్భంగా గోనుపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బ్రహ్మోత్సవాలకు ఉభయ దేవేరులతో పల్లకిలో కోనకు బయలుదేరిన స్వామి వారికి గోనుపల్లి గ్రామస్తులు వారి నివాసాల ముందు బాగాన పందిళ్ళు ఏర్పాటు చేసి స్వాగతం పలికి మొక్కులు చెల్లించారు. స్వామి వారు గ్రామ గిరిజన కాలనీ వద్దకు చేరుకోగానే గిరిజనులు వారి సాంప్రదాయం ప్రకారం ఇంటి అల్లుడైన పెంచల స్వామికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పుట్టతేనే, ఇంజేటి గడ్డలు, ఇతర దుంపలు, అరినార మొలతాడు వంటి వాటిని నైవేద్యంగా సమర్పించారు.

అక్కడి నుండి బయలు దేరిన స్వామి వారు గోల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు చేరుకోగానే గోల్లబోయిన స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తోలి దర్శనం గోల్లబోయిన స్వామి వారికి ఇచ్చారు. అక్కడి నుండి సుమారు 6 కిలోమీటర్ల మేర స్వామి వారిని బోయిలు గోవింద నామస్మరణలతో పల్లకీలో మోసుకుంటూ కోనకు చేరుకున్నారు. కోనలోని స్వామి వారి ముఖద్వారం వద్దకు స్వామి వారు చెరుకున్నంతనే అర్చక స్వాములు అక్కడికి చేరుకోని స్వామి వారికి పూజలు నిర్వహించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, గోనుపల్లి సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, సేవా కమిటీ సభ్యులు రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హజరత్ నాయుడు, తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహ రావు, పెమ్మసాని సుగుణమ్మ, మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు, దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు తదితరులు వున్నారు. స్వామి వెంట కాలినడకన వేలాదిమంది భక్తులు కోనకు బ్రహ్మోత్సవాలకు కాలినడకన పల్లకీలో కోనకు బయలుదేరిన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఎంట ఈ పర్యయం గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాధి మంది భక్తులు గోవింద నామస్మరణలు చేసుకుంటూ కాలినడకన కోనకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం, చెక్క భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.




## పెనుశిల నృసింహుని సేవలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి సుధ

రాపూరు (నెల్లూరు), మే 8, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని గురువారం తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జెపి సుధ తన కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కోనకు వచ్చిన న్యాయమూర్తికి ఆలయ అధికారులు ఆధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహస్వామి వారికి, శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆస్థాన మండపంలో వేదపండితులు ఆమెకు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండ్లూరు శశి స్వామి, పలువురు దేవస్థానం సిబ్బంది వున్నారు.

# ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ పునరుద్ధరణ చేయండి

## - సిఎంను కలిసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో** కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ కింద వివిధ దేశాలనుంచి అందే సహాయానికి సంబంధించి రెన్యూవల్ పునరుద్దరణ చేసేందుకు తగుచర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబునాయుడును గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ కలిసిన సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా సీఎంకు వివరిస్తూ.. 1969లో విన్సెంట్ ఫెర్రర్ దంపతులచే రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఆంధ్రప్రదేశ్లఓని అనంతపురం జిల్లాలో స్థాపించబడింది. గ్రామీణ ప్రాంతాల్లోనే పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి, సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించడానికి ఈ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత కరువు పీడిత ప్రాంతాల్లో ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. తద్వారా వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్టు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిందన్నారు. తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభించి కూలీలను రైతులుగా మార్చడంలో సహాయ పడిందన్నారు. గ్రామీణ సమాజాల్లో పేదరికం, బాధలు, అన్యాయాలను తొలగించి, స్థిరమైన అభివృద్ధి ద్వారా సమాజాన్ని సాధఙకారపర్చడం, మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్న వ్యక్తులు, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్‌డిటి సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది.

విద్య, వైద్య, గృహ నిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కృతిక-క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను మెరుగు పర్చడానికి మొబైల్ లైబ్రెరీలు, ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా స్కాలర్‌షిప్లను అందిస్తోందన్నారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్‌లలో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్ స్థాపించిందన్నారు. రోజువారీ 3వేల మంది పేదవారు ఈ ఆసుపత్రుల సేవలను వినియోగిస్తున్నారన్నారు.

# జిఆర్ఎంబి సొంత నిర్ణయాలు మినట్స్‌గా రికార్డులు చేయడం తగదు

## ఇఎన్‌సి అనీల్‌కుమార్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** గోదావరి యాజమాన్య బోర్డు సమావేశాల సమయ నిర్ధారణ నుంచి మొదలు కొని సమా వేశంలో జరిగి చర్చ సందర్భంగా వెలు వడిన అభిప్రాయలు పరిగణలోకి తీసు కోకుండా సొంతనిర్ణయాలతో రికార్డు చేస్తున్నారని తెలంగాణ నీటిపారుదలశాఖ ఇఎన్‌సి జి అనీల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జిఆర్ఎంబి సమావేశాలు ఏర్పాటు చేసే ముందు సభ్యరాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకితీసుకొని మీటింగ్ షెడ్యూల్ నిర్ణయించాలని సూచించారు. జిఆర్ఎంబి, విఐపిల ముఖ్యమైన సమాచారాలు సభ్య దేశాలకు పంపిణీ చేయాలని గోప్యంగా పెట్టడం తగదని అంటూ గోదావరి యాజమాన్య బోర్డు చైర్మన్‌కు తన నిరసన వ్యక్తంచేసూ ఘాటుగా లేఖను రాశారు. జిఆర్ఎంబి కార్యదర్శి వ్యవహారంలో ఇరు రాష్ట్రాలు చేసిన ఫిర్యాదులను కూడా మినెట్స్‌ల్ వారికి అనుకూలంగా రాసు కున్నారని ఆయన చేసిన ఆర్థిక అవకతవకలకు కూడా చోటు లేకుండా చేశారని దుయ్యబడుతూ లేఖను రాశారు. స్టాఫ్ నియామకాలపై తెలంగాణప్రభుత్వం కోరుతున్న సవరణల విషయంలో కూడా బోర్డు ఉదాసీనతపై కూడా ఆయన తప్పుపట్టారు. జిఆర్ఎంబి సీడ్ మనీ ఇవ్వడంతోపాటు ప్రాజెక్టులు అప్పగిస్తామని ఎక్కడ అనేలేనలేదని దానిని తప్పుగా రికార్డులుచేశారన్నారు.

# మహిళా సంఘాలకు లక్ష్యానికి మంచి రుణ సదుపాయం

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** మహిళా సంఘాలకు గత యేడాది లక్ష్యానికి మించి రుణ సదుపాయం కల్పించామని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ప్రజాభవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సెర్ప్ వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా ఆర్థిక సాధికారతకు ఆలంబనగా నిలుస్తున్న నిలుస్తున్న సెర్ప్ బ్యాంక్ లింకేజీ వార్షిక కార్యాచరణను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత యేడాడితో పోలిస్తే అదనంగా గత ఏడాది రూ.5 వేల కోట్ల రుణాలు ఇప్పించామని ఇది మహిళా సంఘాల చరిత్రలో ఒక రికార్డు సృష్టించామన్నారు. గత ఏడాది యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేసుకున్నట్లు గానే ఈ సంవత్సరం కూడా ఈ యాక్షన్ ప్లాన్ విజయవతం చేయాలన్నారు. అంతే కాకుండా యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా మహిళా సంఘాలకు రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకర్లు సిద్దంగా ఉండాలన్నారు. రుణాలను తిరిగి చెల్లించడంలో మహిళా స్వయం సహాయక బృందాలు తమ నిబద్ధతను చాటుకున్నాయన్నారు. పెద్ద, పెద్ద పారిశ్రామిక వేత్తలు, సూటు, బూటు వేసుకున్న వ్యక్తులు బ్యాంకులుకు కన్నాలు వేస్తుంటే స్వయం సహాయక సంఘాలు మాత్రం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లిస్తున్నాయన్నారు. అయినా మహిళా స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు భయపడుతున్నారన్నారు. మహిళా సంఘాల తరపున మేము బ్యాంకులకు గ్యారెంటీ ఇస్తున్నట్లు ప్రకటించారు. మహిళా సంఘాలు తీసుకునే ప్రతిపై చెల్లిస్తామని ఆమె బ్యాంకర్లకు భరోసా ఇచ్చారు. మహిళా స్వయం సహాయక బృందాలు స్వయం ఉపాధి స్థాయి నుంచి సంపద సృష్టించే స్థాయికి ఎదిగాయన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్చే లక్ష్యంగా ,అందరిని కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయకరణ చేయక ముందు బ్యాంకలన్నీ పట్టణాలకే పరిమితమైట్లు ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. బ్యాంకులను జాతీయకరణ చేయడంతో బ్యాంకులన్నీ పల్లెలకు తరలి వెళ్ళాయని అక్కడి పేదలకు లోన్లు కూడా ఇస్తున్నాయన్నారు. అందుకే మహిళా శక్తి పథకానికి ఇందిరమ్మ పేరుపెట్టుకున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకర్లు ఇచ్చే లోన్లు దేశ ప్రగతికి ఉపకరిస్తాయని, అందుకే బ్యాంకర్లు తమ సహాకారాన్ని మరింత విస్తరించాలన్నారు. బ్యాంకు లోన్లకు దూరంగా ఉన్న వర్గాలను గుర్తించి లోన్లు ఇప్పించే విధంగా అధికారులు కృషి చేయలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలు తీసుకుబోయే మొత్తం రుణాలను తిరిగి చెల్లిస్తామని బ్యాంకర్లకు ఆమె హామీ ఇచ్చారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడంలో టార్గెట్ రీచ్ అయిన బ్యాంకర్లను మంత్రి సీతక్క ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌డి కార్యదర్శి లోకేష్‌కుమార్, సెర్ప్ సీఈవో దివ్యాదేవరాజన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూసీ పరీవాహక ప్రాంతాలను పరిశీలించిన ఎంఆర్‌డిసిఎల్ ఎండి ఇవి నర్సింహారెడ్డి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి పనుల్లో భాగంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లను ఎంఆర్‌డిసిఎల్ ఎండి ఇవి నరసింహారెడ్డి పర్యటించారు. గురువారం ఈ రెండు రిజర్వాయర్ల పరిసర ప్రాంతాలను ఉన్నతాధికారుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ల స్టోరేజ్ సామర్థం, అందులోకి వచ్చే ఇన్, ఔట్ ఫ్లోకు సంబంధించిన వివరాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ ఎండికి వివరించారు. అనంతరం మూసిలోకి మంచినీటిని విడుదల చేయడం, దానికి సంబంధించి ఇతర సాంకేతిక అంశాలపై అధికారులతో ఎండి అధికారులతో సమగ్రంగా చర్చించారు. మూసి, ఈసా నదుల పొడవునా బాపూఘాట్ వరకు విస్తరించి ఉన్న ప్రాంతానికి సంబంధించిన వివరాలను ఆరా తీసారు. ఈ పర్యటనలో ఎంఆర్‌డిసిఎల్ జాయింట్ ఎండి గౌతమి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ, చీఫ్ ఇంజినీర్ దత్తుపంత్, మెయిన్ హార్ట్, జలమండలి సూపరింటెండెంట్ ఇంజినీర్ బ్రిజేశ్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కన్నుమూత



**హైదరాబాద్ (ఉప్పల్), మే 8, ప్రభాతవార్త:** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి(80) గురువారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం మృతి చెందినట్లు మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి సోదరుడు ప్రస్తుత ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి హబ్సిగూడలోని ఆయన నివాసానికి తరలించారు. బండారి రాజిరెడ్డి మృతి పట్ల సిఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి కెటిఆర్ తీవ్ర సంతాపం తెలిపారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పలువురు పార్టీల నేతలు, కాలనీ సంఘాల అధ్యక్షులు నివాళులు అర్పించారు. గత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నుంచి పోటీ చేసి తొలిసారిగా ఉప్పల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. టిటిడి బోర్డు మెంబర్‌గా, కైలాసగిరి భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయం చైర్మన్‌గా ఆయన పనిచేశారు. బండారి రాజిరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం కీసరలోని ఆయన వ్యవసాయం క్షేత్రంలో జరుగుతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# తెలంగాణ మిర్చి రైతులకు మోడీ ప్రభుత్వం అండ

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవ.. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం వర్తింపచేస్తామన్న కేంద్రం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం(ఎంఐఎస్)లోని ప్రైస్ డెఫిషియెన్సీ పేమెంట్‌ను అమలు చేయడం ద్వారా తెలంగాణ మిర్చి రైతులకు లబ్ధిచేకూరనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. పంట పండించేందుకయ్యే ఖర్చుకన్నా తక్కువ మొత్తానికి మార్కెట్లో విక్రయించాల్సిన పరిస్థితి వచ్చినపుడు కనీసం పండించేందుకు అయిన ఖర్చును అయినా అందిస్తూ మిర్చి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండటానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. ఎంఐఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పథకాన్ని తెలంగాణలో అమలు చేయడానికి సుముఖంగా ఉన్నామని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ శాఖకు కేంద్ర వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలోని మిర్చి రైతులకు ఎలాంటి నష్టం చేకూరకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏప్రిల్ 4న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ రాశారు. ఖమ్మం, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో రైతులు ఎక్కువగా మిర్చి పంట పండిస్తారని, వారికి బహిరంగ మార్కెట్‌లో సాగుధర కన్నా తక్కువ ధర వస్తుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకోవాలని ఆ లేఖలో కోరారు. దీనిపై కేంద్ర వ్యవసాయ శాఖ స్పందిస్తూ 2024-25 లో ఈ పథకం కింద తెలంగాణలో ఉత్పత్తి అయిన మిర్చి పంటలో 1,72,135 మెట్రిక్ టన్నుల పంటకు (తెలంగాణలో ఉత్పత్తి అయ్యే మొత్తం 6,88,540 మెట్రిక్ టన్నుల మిర్చి పంటలో 25 శాతం) ఈ పథకాన్ని వర్తింపజేస్తామని వెల్లడించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద మార్కెట్ ధరకు, సాగు ఖర్చుకు మధ్య వ్యత్యాసాన్ని రైతులకు చెల్లిస్తామని వెల్లడించింది. మిర్చి పంటకు ఎంఐఎస్ ధరను క్వింటాల్‌కు రూ.10,374గా నిర్ధారించింది. ఎంఐఎస్‌కు, మార్కెట్ ధరకు మధ్య వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలుత రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మిర్చి రైతులకు జరుగుతున్న నష్టంపై దృష్టి సారించాలన్నారు. ఈ ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాల్సి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుందని కేంద్ర వ్యవసాయశాఖ వివరించింది. పంటల ధరల హెచ్చుతగ్గులు వచ్చినప్పుడు రైతులకు కనీస ధర రావాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆయ సురక్షన్ అభియాన్ (పిఎం ఆశ) పథకాన్ని తీసుకొచ్చింది. అందులో భాగంగా మిర్చి సహ హార్టికల్చర్ ఉత్పత్తుల కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీంను తీసుకొచ్చిందన్నారు.

# తల్లిదండ్రుల్లా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

## 132 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు నియామక పత్రాలు

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ (హెచ్‌డబ్ల్యూఒ)లంటే తల్లిదండ్రుల్లా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని.. విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్‌ను అభివృద్ధి చేస్తూ వారికి భవిష్యత్ మార్గదర్శకులుగా ఉండాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. బిసి సంక్షేమ శాఖలో నూతనంగా నియామకైన 132 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌కి సచివాలయంలో గురువారం నియామక పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాలమాయాదేవి, బిసి గురుకుల సొసైటీ సెక్రటరీ సైదులు, కార్పొరేషన్ చైర్మన్‌లు నూతి శ్రీకాంత్ గౌడ్, మెట్టు సాయికుమార్, జైపాల్, జ్ఞానేశ్వర్, కాల్వ సుజాత, వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌గా నూతనంగా నియామక పత్రాలు పొందుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా బిసి సంక్షేమ శాఖ కుటుంబంలో చేరుతున్నారని.. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఇది ఆశ్రమమని అన్నారు. ఉపాధ్యాయ, డాక్టర్, జర్నలిజం, రాజకీయాలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వృత్తిలో ఒక గౌరవాన్ని సాధించుకుంటామన్నారు. రాష్ట్రంలో 703 హాస్టల్స్ ఉంటే వాటిలోని ఖాళీల భర్తీ పూర్తి చేశామన్నారు. డిసెంబర్ 7, 2023న ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. విద్యార్థులకి మెస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని.. బలహీన వర్గాల శాఖ కుటుంబ గౌరవాన్ని పెంపొందించాలన్నారు. పెద్దలకే పరిమితం అయిన సన్న బియ్యం సామాన్యుడి వరకు ప్రభుత్వం అందిస్తుందని.. బలహీన వర్గాల శాఖ మంత్రిగా తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా కుల సర్వే చేశామన్నారు.

# తీవ్రవాదరహిత తెలంగాణగా మార్చాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌దే

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** తీవ్రవాదరహిత తెలంగాణగా మార్చాల్సిన బాధ్యత సిఎం రేవంత్‌రెడ్డిపై ఉందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి, భారత సైన్యానికి సహ కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా అక్రమ వలసదారులను యుద్ధ ప్రాతి పదికన గుర్తించి తిప్పిపంపే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మరోవైపు దేశ సమగ్రతపై దాడి జరిగిన నేపథ్యంలో భారత సైన్యం మహిళా సైనికులు అత్యంత సాహసోపేతంగా మాతృమూర్తులను సింధూరాన్ని తుడిచివేసిన ఉగ్రవాదులపై దాడి చేసి బుదులు తీర్చుకుంటే ఇక్కడున్న కొంతమంది కుహనా మేధావులు ఆపరేషన్ సిందూర్‌ను హేళన చేసేలా సామాజిక మాధ్య మాల్లో పోస్టులు చేయడం దురదృష్టకరం అన్నారు. ఒక యూని వర్సిటీలో బాధ్యతగల స్థానంలో ఉన్న సూరెపల్లి సుజాత సామాజిక మాధ్య మాల్లో దేశం పట్ల, ఆపరేషన్ సింధూర్ పట్ల హేళనగా పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సుజాతపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇంజినీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం

## జెఎన్‌టియు - టిసిఎస్ ఐయాన్ ఒప్పందం

## మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గురువారం సచివాల యంలో మంత్రి సమక్షంలో హైదరాబాద్ జెఎన్ టియు - టిసిఎస్ ఐయాన్ సంస్థల మధ్య అవగా హన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీధర్ బాబు తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం అన్నారు. దీనిని అర్థం చేసుకు న్నందునే శిక్షణ పైన దృష్టి సారించామన్నారు చదువు పూర్తి చేసే సమయానికి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశంలో నైపుణ్యం పెంచగలిగితే ఉద్యో గాలు ఇవ్వడం కోసం కంపెనీలు వాటికవే పరు గెత్తుకుంటూ వస్తాయి. టిసిఎస్ ఐయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల 20 వారాలకు

వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. ఆ సంస్థతో ఎంప్యానెల్ అయిన మూడు వేలకు పైగా కంపెనీలు వీరిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు కల్పిస్తాయి. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్‌టియు కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం అన్నారు.



# టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్‌లో జడేజా

## సెకండ్ ప్లేస్‌లో బంగ్లా క్రికెటర్ మిరాజ్



**న్యూఢిల్లీ:** ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్ రౌండర్స్ జాబితాలో భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏకంగా 400 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే బంగ్లాదేశ్ క్రికెటర్ మెహిదీ హసన్ మిరాజ్ ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో తాజా ర్యాంకింగ్స్‌ను పొందుపర్చారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో మిరాజ్ 116 పరుగులు రాబట్టడమేగాక, 15 వికెట్లు తీశాడు. దాంతో ఆల్ రౌండర్స్ జాబితాలో అతను ఒక స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. అంతేగాక రెండో టెస్టులో సెంచరీ ద్వారా మిరాజ్ ఐసీసీ బ్యాటర్స్ జాబితాలో కూడా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 55వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జోయ్ రూట్ ఈసారి కూడా టాప్ 20లో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే జింబాబ్వే లెఫ్ట్ హ్యాండర్ సీన్ విలియమ్స్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 19వ స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన షద్మాన్ ఇస్లామ్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 60వ స్థానానికి దూసుకెళ్లాడు. మిరాజ్ టెస్టు బౌలర్స్ విభాగంలో కూడా రెండు స్థానాలు మెరుపర్చుకుని 24వ స్థానానికి వెళ్లాడు.

# మహిళల ఫుట్‌బాల్ వరల్డ్ కప్

## జూన్ 24 నుండి జూలై 25 వరకు




**న్యూఢిల్లీ:** లాటిన్ అమెరికాలో జరిగే మొదటి ఎడిషన్ అయిన 2027 మహిళల ప్రపంచ కప్‌లో మ్యాచ్‌లను నిర్వహించడానికి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బ్రెజిల్‌లోని ఎనిమిది వేదికలలో మరకానా స్టేడియం ఒకటి అని సాకర్ అంతర్జాతీయ పాలక సంస్థ ఫిఫా గురువారం తేదీలను ప్రకటించింది. దక్షిణ అమెరికాలో తొలిసారిగా జరుగుతున్న మహిళల ప్రపంచ కప్‌లో వివిధ దేశాల జట్లు పాల్గొంటాయి. జూన్ 24 నుండి జూలై 25, 2027 మధ్య జరిగే ఈ టోర్నమెంట్‌లో 32 జట్లు పాల్గొంటాయి. రియో డి జెనీరోలోని ఐకానిక్ వేదికతో పాటు, పోటీలోని 64 మ్యాచ్‌లు బెలో హారిజాంటే (మినీరావ్ స్టేడియం), బ్రెసిలియా (నేషనల్ స్టేడియం), ఫోర్టలేజా (కాస్టెలావో అరేనా), పోర్టో అలెగ్రే (బైరారియో స్టేడియం), రెసిఫ్ (పెర్నాంబుకో అరేనా), సాల్వాబుకో అరేనాలో జరుగుతాయి. (ఇటాక్వెరా అరేనా)లో జరగనున్నాయి.ఫిఫా మహిళల ప్రపంచ కప్ 2027 ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది, ఈ టోర్నమెంట్ మొదటిసారి దక్షిణ అమెరికాకు వెళుతుంది" అని ఫిఫా ప్రధాన కార్యదర్శి మాటియాస్ గ్రాఫ్‌స్ట్రోమ్ అన్నారు. "మహిళల క్రీడ అసాధారణ వేగంతో అభివృద్ధి చెందుతూనే ఉంది మరియు టోర్నమెంట్‌ను బ్రెజిల్‌కు తీసుకురావడం ఖండం అంతటా మరియు అంతకు మించి కొత్త తరానికి స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. కాగా ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్ సంయుక్తంగా నిర్వహించిన 2023 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న స్పెయిన్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉంది.

# వరల్డ్ కప్ ఆర్చరీలో భారత్‌కు రెండు పతకాలు ఖరారు

## 9, 12 స్థానాల్లో ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నమెంట్‌లో భారత్‌కు రెండు పతకాలు ఖరారయ్యాయి. షాంఘైలో జరిగిన కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ పురుషుల, మహిళల జట్లు ఫైనల్లోకి దూసుకెళ్లాయి. ఫలితంగా భారత్ ఖాతాలో కనీసం రెండు స్వర్ణాలు లేదా రెండు రజతాలు చేరనున్నాయి. తెలంగాణకు చెందిన తనిపర్తి చికిత, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ, మహారాష్ట్రకు చెందిన మధురలతో కూడిన భారత్ మహిళల కాంపౌండ్ జట్టు, ప్రవీణ్ దేవ్‌తలే, రిషబ్ యాదవ్, అభిషేక్ వర్మలతో కూడిన భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు టైటిల్



పోరుకు అర్హత సాధించాయి. శనివారం భారత్, మెక్సికో జట్లు రెండు స్వర్ణాల కోసం హోరాహోరీగా పోటీ పడనున్నాయి. క్వార్టర్ ఫైనల్లో భారత్ మహిళల జట్టు 232-229 పాయింట్ల తేడాతో అడెల్ జెక్సెన్‌బినోవా, విక్టోరియా లియాన్, రొక్సానా యునోసోవాలతో కూడిన కజకిస్తాన్ జట్టును ఓడిం చింది. సెమీ ఫైనల్లో భారత్ జట్టు 232-230 పాయింట్లతో ఎల్లా గిబ్సన్, ఇసబెల్లా కార్పెంటర్, లేలా అనిసన్‌లతో కూడిన బ్రిటన్ జట్టుపై గెలుపుసాధించింది. క్వార్టర్ ఫైనల్లో భారత్ పురుషుల జట్టు 239-232 పాయింట్ల తేడాతో అజయ్ స్కాట్, ఆడమ్ కార్పెంటర్,ల్యూక్ డేవిస్‌లతో కూడిన బ్రిటన్ జట్టుపై నెగ్గింది. సెమీ ఫైనల్లో భారతబృందం 232-231 పాయింట్ల తేడాతో మథియాస్ ఫులర్టన్, మారీటన్ డామ్స్‌బో, నిక్లాస్ బ్రెడాల్‌తో కూడి డెన్మార్క్ జట్టును ఓడించింది. ఇక రికర్వ్ విభాగం పురుషుల క్వాలిఫయింగ్‌లో భారత్ ఆర్చర్లు అంతగా ఆకట్టుకోలేకపోయారు. ఓవరాల్‌గా 1995 పాయింట్లు స్కోరు చేసి 7వ స్థానంలో నిలిచిన భారత్‌కు తొలి రౌండ్‌లో బై లభించింది. కాగా మహిళల క్వాలిఫయింగ్‌లో భారత్ స్టార్ దీపిక కుమారి 655 పాయింట్లు సాధించి 12వ స్థానాన్ని దక్కించుకుంది. అలాగే 652 పాయింట్లలో అంకిత 17వ, 642 పాయింట్లతో అన్షిక 29వ, 637 పాయింట్లతో సిమ్రన్‌జీత్ కౌర్ 39వ స్థానంలో నిలిచారు. మొత్తంగా 1949 పాయింట్లతో భారత్ మూడో స్థానంలో నిలిచి తొలి రౌండ్‌లో బై దక్కింది.




# టెర్రర్ అటాక్ ఎఫెక్ట్: ఆసియా కప్ క్యాన్సిల్?

## భారత్‌పాక్ మ్యాచ్‌లు రద్దు!

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్ పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ఆసియా కప్ సెప్టెంబర్‌లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్ పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువని భారత్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. కాగా గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి ఈ టోర్నమెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించాలని నిర్ణయించారు.

టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్‌లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్‌కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది. ఇక బంగ్లా టూర్ కూడా క్యాన్సిల్ అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్ దీనికి కారణం అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్ పాక్ ద్వైపాక్షి క సిరీస్‌లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్‌గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్‌తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలనే డిమాండ్ తెరముందుకొచ్చింది.

# టీమిండియా కెప్టెన్సీకి గట్టి పోటీ

## రేసులో బుమ్రా, గిల్, కోహ్లీ

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 మధ్యలో రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత టెస్ట్ జట్టు కెప్టెన్సీ ఖాళీ అయింది. ఆ పోస్టు ఎవరికి దక్కుతుందో అని అందరిలో ఆసక్తి నెలకొంది. మరోపక్క టీమిండియా కెప్టెన్సీకి గట్టి పోటీ ఎదురైంది. కెప్టెన్సీ రేసులో పలువురు పోటీ పడుతున్నారు. ప్రధానంగా జస్ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీకి మధ్య పోటీ ఎదురైంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల్లో ఓడిపోవడంతో రోహిత్ కెప్టెన్సీకి ప్రమాదం వచ్చింది. ఐపీఎల్ తర్వాత భారత జట్టు








ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. సో ఈ సిరీస్ కంటే ముందు జట్టును ఎంపిక చేసే క్రమంలో రోహిత్ కెప్టెన్సీపై సెలెక్టర్లు అతని మాట్లాడినట్లు తెలుస్తోంది. కెప్టెన్సీ వదిలేయాలని సెలెక్టర్లు కోరడంతో, కెప్టెన్సీతో పాటు ఇక టీమ్‌లో ఉండటం కూడా కష్టమే అని భావించిన రోహిత్ ఏకంగా టెస్ట్ ఫార్మాట్‌కే రిటైర్మెంట్ ప్రకటించాడు. మరి రోహిత్ తర్వాత రాబోయే ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టును నడిపించే అవకాశం జస్ప్రీత్ బుమ్రా లేదా శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలలో ఒకరిని ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ ముగ్గురిలో ఒకరు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. ఎక్కువగా అయితే బుమ్రాకే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతని కెప్టెన్సీలో టీమిండియా ఒక మ్యాచ్ కూడా గెలిచిన విషయం తెలిసిందే. గాయాల పాలు కాకుండా ఉంటే టెస్ట్ ఫార్మాట్‌లో బుమ్రా టీమిండియా కెప్టెన్ అయ్యే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోంది. మరి టెస్ట్ క్రికెట్‌లో కెప్టెన్‌గా అదిరిపోయే రికార్డ్ ఉన్న విరాట్ కోహ్లీని కూడా సెలెక్టర్లు మరోసారి సంప్రదించనున్నట్లు వెల్లడవుదోంది.

# వాణిజ్యం

# గూగుల్‌లో మరోసారి ఉద్యోగాల కోత..

**ముంబై, మే 8:** కృత్రిమ మేధ అభివృద్ధిపై దృష్టిపెట్టిన టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి కంపెనీలో పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే మళ్లీ లేఆఫ్‌లు ప్రకటించింది. సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్య వేక్షించే తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్‌లో 200 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. కస్టమర్లకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ఈ చిన్న చిన్న సర్దుబాట్లు తప్పడం లేదని లేఆఫ్‌ల గురించి గూగుల్ వెల్లడించినట్లు తెలిపింది. నెల రోజుల వ్యవధిలో ఈ సంస్థ ఉద్యోగు లను తొలగించడం ఇది రెండోసారి కావడం గమ నార్హం. ఏప్రిల్‌లోనే తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను కంపెనీ తొలగించింది.ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడింది.కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా గత రెండేళ్లలో గూగుల్ అనేకమందిని విధుల నుంచి తప్పించింది. గతేడాది డిసెంబరులో మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఇక, ఈ ఏడాది ఫిబ్రవరిలో




హెచ్‌ఆర్ విభాగం, క్లౌడ్ ఆర్గనైజేషన్‌లో కొంత మందిని తొలగించింది. ఖర్చు తగ్గింపులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. గూగుల్‌లో 20 శాతం మంది మరింత సమర్థంగా పని చేయాలని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ 2022లో వెల్లడించారు. ఆ మరుసటి ఏడాదే 12వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఓపెన్‌ఏఐ వంటి సంస్థలు సెర్చింజిన్‌ను తీసుకొస్తుండడంతో గూగుల్‌కు గట్టి పోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్న వేళ ఈ తొలగింపులు చేపట్టడం గమనార్హం. ఇక, అమెరికాలో విదేశీ నిపుణులపై ట్రంప్ కఠిన నిబంధనలు అమలుచేస్తున్న సమయంలో ఈ లేఆఫ్ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# దలాల్ స్ట్రీట్‌కు ఉద్రిక్తతల ఎఫెక్ట్..

**ముంబై, మే 8:** భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రి క్తతలు దలాల్ స్ట్రీట్‌ను తాకాయి. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన భారత సైనిక చర్యను జీర్ణించుకోలేని పాక్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణిదాడులకు యత్నిం చింది. దీంతో ఆ దేశంలో మోహ రించిన గగనతల రక్షణ వ్యవస్థల ను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడిం చాయి. ఈ వార్తల నేపథ్యంలో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో అమ్మ కాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 400 పాయింట్ల కు పైగా నష్టపోగా, నిఫ్టీ 24,300 దిగువకు చేరింది. అంతర్జాతీయంగా మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఉదయం 80,912.34 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత స్వల్ప శ్రేణిలో లాభనష్టాల మధ్య చలించింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని సెన్సెక్స్ 411.97 పాయింట్ల నష్టంతో 80,334.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్ల నష్టంతో 24,273.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.72గా ఉంది. నిఫ్టీ



మిడ్‌క్యాప్ సూచీ 1.95 శాతం పతనం అవ్వగా.. నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 1.43 శాతం మేర క్షీణించింది. ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, టాటాస్టీల్ షేర్లు ప్రధానంగానష్టపోయాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ షేర్లు లాభ పడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 61.95 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### అరగంట పాటు నిలిచిన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్

భారత్ దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్ కుదేలవుతోంది. ఆపరేషన్‌సిందూర్‌తో బుధవారం భారీగా పతనమైన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్.. అరగంట పాటు నిలిచి పోయింది. కరాచీ సమీపంలో భారత సైనిక బలగా లు విరుచుకుపడ్డాయన్న సమాచారంతో వ్యాపించ డంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్రేడింగ్ నిలిపివేతకు ముందు కేఎస్ఈ 100 సూచీ దాదాపు 6,948 పాయింట్ల నష్టంతో 103,060 వద్ద నిలిచింది.

# మెటా నుంచి కొత్త ఎఐ యాప్

**ముంబై, మే 8:** రోజు రోజుకూ అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరుగుతోంది. వ్యాపారం, వైద్యం, విద్య, వినోదం సహా అనేక రంగాల్లో ఎఐ పరిష్కారాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ప్రస్తుతం ఎవరి నోటా విన్న ఎఐ మాటే వినిపిస్తోంది. ఇక వినియోగ దారుల మన్నన పొందేందుకు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్ వంటి టెక్ దిగ్గజాలు ఎప్పటికప్పుడు కొత్త ఎఐ టూల్స్‌ను పరిచయం చేస్తున్నాయి. రంగాల గురించి అద్భుతంగా సమాచారం అందిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, ఫేస్‌బుక్‌లో ప్రతిరోజూ చాలా మంది మెటా ఎఐని వినియోగిస్తున్నారు. ఈ యూజర్లకు మెరుగైన ఫీచర్లను

తాజాగా మెటా కూడా ఎక్కడా తగ్గకుండా, తన సేవలన్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఎఐ యాప్‌ను లాంచ్ చేసింది. చాట్‌బాట్ రంగంలో చాట్ జిపిటికి గట్టి పోటీ ఇవ్వడానికి మెటా ఎఐ యాప్‌ను తీసుకొచ్చింది. యూజర్ల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారులకు ఉచితంగా అందు బాటులో ఉంది. ఇక లామా 4 లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించిన ఈ యాప్, కేవలం ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా, చాట్, రచనలు, హ్యూమర్, సహాయక సమాచారం ఇలా నేక అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్లికేషన్‌ను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అలాగే ఈ యాప్‌లో డిస్కవర్ ఫీడ్ అనే ప్రత్యేక ఫీచర్ ఉంది. ఇక్కడ యూజర్లు తమ ఎఐ ప్రాంప్ట్‌లు, చిత్రాలు, చాట్‌బాట్ రిప్లైలను షేర్ చేయొచ్చు. ఇతరులు వాటిని లైక్ చేయొచ్చు, కామెంట్ లేదా రీమిక్స్ చేయొచ్చు. అయితే ఈ యాప్ ప్రస్తుతం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే మిగతా యూజర్లకు కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ తెలిపింది.




# 116.37 కోట్లకు పెరిగిన వైర్‌లెస్ కస్టమర్లు

**ముంబై, మే 8:** టెలికం సేవల వినియోగదారుల్లో వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య మార్చిలో పెరిగి మొత్తం 116.37 కోట్లకు చేరుకుంది. ఇది ఫిబ్రవరిలో 116.33 కోట్లుగా ఉంది. ఈ మేరకు టెలికం రెగ్యులేటర్ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వివరాలు వెల్లడిం చారు. ముఖ్యంగా గ్రామీణ సబ్‌స్క్రిప్షన్లు పెరగ్గా, పట్టణ సబ్‌స్క్రి ప్షన్లు స్వల్పంగా తగ్గాయని తెలిపింది.రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌లు భారత టెలికం పరిశ్రమలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ చందాదారుల చేరికల్లో అగ్రగామిగా నిలిచాయి. భౌగోళికంగా ఢిల్లీ సర్వీస్ సెంటర్ అత్యధిక టెలి-సాంద్రతను కలిగి ఉంది. అంటే యూనిట్ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో మొబైల్ చందాదా రులను కలిగి ఉండడం. బీహార్ అతి తక్కువ టెలి-సాంద్రతను నమోదు చేసింది. పెరుగుతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్య దేశంలో కొనసాగుతున్న డిజిటల్ పరివర్తనను హైలైట్ చేస్తుంది.

యూజర్ డెమోగ్రాఫిక్స్, నెట్‌వర్క్ డిమాండ్లకు సంబంధించి టెలికం ఆపరేటర్లు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది చూడాల్సి ఉంది. వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెరగడం చాలా అంశాలను ప్రభావితం చేస్తుంది. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో మెరుగైన కనెక్టివిటీకి అవకాశం అందిస్తుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్, విద్య, ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ సేవలు ఎక్కువ మంది పొందేందుకు వీలవుతుంది.

ఇ-కామర్స్, ఫిన్ టెక్, డిజిటల్ ఎంటర్‌టైన్ మెంట్ రంగాలు వృద్ధి చెందుతాయి.

మొబైల్ వినియోగదారూలకు సేవలందించే వ్యాపారాలు, ముఖ్యంగా మొబైల్ అప్లికేషన్లు, స్ట్రీమింగ్ సేవలు, డిజిటల్ సర్వీసులు పెరుగుతాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14